నవతెలంగాణ
మహిళా దినోత్సవం
ప్రత్యేక సంచిక
హైదరాబాద్ | బుధవారం | 08 మార్చి, 2023

మహిళల సంరక్షణకే మా ప్రథమ ప్రాధాన్యత

మహిళల సంరక్షణకే మా ప్రథమ ప్రాధాన్యమని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.



మహిళల రక్షణ, భద్రత విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగా మిగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. దేశంలోని మరే రాష్ట్రంలో లేనివిధంగా పోలీసు నియామకాల్లో 33శాతం మహిళలకు కేటాయించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ నివారణతోపాటు మహిళల భద్రతకు అన్ని చర్యలు చేపట్టాం. షి బందాలు ఇరవై నాలుగు గంటలూ అందుబాటులో ఉంటూ మహిళా రక్షణ కోసం పనిచేస్తున్నాయి.

మహిళలు అన్ని రంగాలల్లో రాణిస్తున్నారు. మహిళా దినోత్సవాన్ని ప్రతి ఒక్కరు ఘనంగా జరుపుకోవాలి, వారికి తగిన గౌరవం ఇవ్వాలి. మహిళల భద్రత మనందరి బాధ్యత. ఆన్‌లైన్ వేధింపులు, బ్లాక్ మెయిల్ చేయడంవంటి ఘటనలపై ప్రత్యేక దష్టి సారించాం. ఎవరైనా లైంగిక వేధింపులకు, ర్యాగింగ్‌కు, బెదిరింపులకు పాల్పడినా అవమానపూరితంగా నిందించినా కఠిన చర్యలు తీసుకుంటాం. ముఖ్యంగా సోషల్ మీడియాలో గుర్తుతెలియని వారితో చాటింగ్ చేయడం మంచిది కాదు. ఇతరులు పెట్టే మెస్సేజ్‌లకు స్పందించకపోవడం మంచిది. వేధిపులు ఏవైనా ఫిర్యాదు చేసేందుకు అనేక మార్గాలు ఉన్నాయి. వాటిని సక్రమంగా వినియోగించుకోవాలి. కళాశాలల్లో ర్యాగింగ్‌పై యాజమాన్యాలు సరిగా స్పందించకపోతే వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు. మహిళా పిటిషనర్లకు సాయమందించేందుకు అన్ని పోలీస్ స్టేషన్లలో ప్రత్యేకంగా ఉమెన్ హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశాం. పోలీస్ శాఖలో సైతం మహిళపట్ల అసభ్యకంగా మాట్లాడినా, వ్యవహరించినా శాఖా పరమైన చర్యలు తీసుకుంటున్నాం. హెూదాతో సంబంధం లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.



- హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్



మహిళా భద్రతకు ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. ఇందులో భాగంగానే రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళా భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ర్యాగింగ్‌లు, లైంగిక వేధింపులకు పాల్పడుతూ ఆడపిల్లల మాన, ప్రాణాలతో ఆడుకుంటున్న కీచకుల తాట తీస్తాం. మహిళా భద్రతపై పోలీసు శాఖ చేపట్టిన పలు వినూత్న కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి.

మహిళల తల్లిగా, సోదరిగా, భార్యగా, స్నేహితురాలిగా గొప్ప పాత్ర పోషిస్తూ మహిళలు సమాజాన్ని నడిపిస్తున్నారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతూ గొప్ప విజయాలు సాధిస్తున్నారు. స్త్రీల పట్ల ప్రతీ ఒక్కరూ గౌరవ మర్యాదలు కలిగి ఉండాలి. రాచకొండ పరిధిలో మహిళా సంరక్షణ కోసం ఎన్నో చర్యలు తీసుకుంటున్నాం. మహిళలను ఇబ్బందులు పెట్టే వారిని, మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తాం. మహిళా భద్రతపై అమలవుతున్న పలు కార్యక్రమాల ద్వారా రాచకొండ కమిషనరేట్ పరిధిలో మహిళల్లో ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. మహిళలపై ఏవిధమైన అభద్రతా చర్యలు జరిగినా సహించేది లేదు. పోకిరీలు, ఆకతాయి ఆటకట్టించేందుకు షీ-టీం, భరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయి. బాల్యవివాహాలను అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం. మానవ అక్రమ రవాణా నిరోధం, గహహింస నిరోధం తదితర చర్యలతో యువతులు, మహిళల్లో ఆత్మస్థైర్యం పెరిగింది. మహిళలు, యువతుల భద్రతకు పోలీసు శాఖ చేపట్టిన పలు కార్యక్రమాల వల్ల రాచకొండ కమిషనరేట్ సురక్షిత నగరంగా పేరుప్రతిష్టలు సొంతం చేసుకున్నాయి. ముఖ్యంగా అమ్మాయిలు, మహిళలు సామా జిక మాధ్యమాల్లో అపరిచితుల పట్ల జాగ్రత్త గా ఉండాలి. ఎటువంటి వేధింపులు ఎదురై నా తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేయాలి. సమాజంలో ఎదురయ్యే వివిధ రకాల సమస్య లను మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలి. మహిళలకు రాచకొండ కమిషనరేట్ ఎప్పటికీ అండగా ఉంటుంది. ఇప్పటికే అన్ని పోలీసు స్టేషన్లలో మహిళా బాధితులు ధైర్యంగా ఫిర్యాదులు అందించేలా ఏర్పాట్లు చేశాం.



- రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

మానవ సమాజానికి మూలం మహిళ

- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి
- మహిళ అబల కాదు సబల
- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మానవ సమాజానికి మూలం మహిళ అని.. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని, మహిళ అబల కాదు సబలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహిళా దినోత్సవంగా సందర్భంగా నవతెలంగాణతో మేయర్ ఇంటర్వ్యూ చేసింది.

నవతెలంగాణ : మీ రాజకీయ ప్రస్థానం ఎలా ఎప్పుడు ప్రారంభించారు?

మేయర్ : మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ గ్రామ సర్పంచ్‌కు మొదటి సారి మహిళా రిజర్వేషన రావటంతో గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యుల సహాకారంతో 2006లో గ్రామ సర్పంచ్ గా ఎన్నికయ్యాను. ఆ కాలంలో గ్రామ పంచాయతీని అందిరి సహకరంతో అన్ని రంగాల్లో అభివద్ధి సాధించటం జరిగింది. ఆ కాలంలోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చి దిద్దటం జరిగింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామ పంచాయతీని శ్రీలంక దేశం నుంచి రెండు బందాలు సందర్శించాయి. ఆనాడే గ్రామంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ,వత్తి విద్యా కోర్సులు,ఉపాధి కోసం బ్యూటీషన్,క్యాండిల్ తయ్యారు చేయటం వంటి అనేక కోర్సుల్లో మహిళలను ప్రోతహించి ఆర్థికాభివద్ధి సాధించటానికి ఎంతో కషి చేయటం జరిగింది.

న.తె : మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు మీరిచ్చే సందేశం ఏమిటి?

మేయర్ : నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో అభివద్ధి సాధించటం జరుగుతోంది. మహిళలు లేనిది సమాజమే లేదు. అయితే మహిళలపై దాడులు, అఘాయిత్యాలు రోజురోజుకి పెరిగి పోతున్నాయి. కావున మహిళల రక్షణ కోసం అమలు చేస్తున్న నిర్భయ, దిశ, పొక్సో, షీ టైమ్స్ లాంటి చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమర్ధవంతంగా అమలు చేయాలి. గాంధీ చెప్పిన విధంగా అర్ధరాత్రి ఒంటరి మహిళ స్వేచ్ఛగా బయటికి వచ్చి తిరిగినపుడే మహిళాభివృద్ధి సాధించినట్టు. అలా జరుగటం లేదు.

న.తె : మహిళ్ళపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలపై ఏమీ సందేశం ఇస్తారు?

మేయర్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా రక్షణ కోసం అమలు చేస్తున్న చట్టాలను కఠినంగా అమలు చేయాలి. మహిళలకు కుటుంబం పట్ల పురుషుల కంటే ఎక్కువ బాధ్యత ఎక్కువ ఉంటుంది. తల్లిగా, భార్యగా, అధికారిగా, రాజకీయ నాయకురాలిగా ఎంతో భాధ్యతగా పనిచేయటం జరుగుతుంది. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి.

న.తె : రాజకీయ భవిషత్ కార్యాచరణ ఏమిటి?

మేయర్ : నిరంతరం ప్రజా సేవకు నా జీవితం అంకితం చేయాలన్నదే నా లక్ష్యం. గడిచిన 16సంత్సరాల కాలంలో పేదలకు బాలాపూర్ మేజర్ గ్రామ సర్పంచ్ గా, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా సేవ చేయడం జరుగుతోంది. కుటుంబ సభ్యుల సహాకారం, పార్టీ పెద్దల సహకారంతో ప్రజా సేవ చేయటనికి తాను సిద్దంగా ఉన్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మహిళలకు ఢిల్లీలో మహిళా దినోత్సవం సందర్భంగా మూడు రోజుల పాటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మహిళా ప్రజా ప్రతినిదులకు,వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారికి అధికారాలు, నిధుల పట్ల అవగాహన కల్పించి ప్రోత్సహించేవారు. ఇప్పటికి మహిళల పై దాడులు జరుగుతున్నాయి. వారి రక్షణ కోసం అమలు చేస్తున్న చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమర్ధవంతంగా అమలు చేయాలి.

మహిళలు చైతన్యవంతులు కావాలి



మహిళలు చదువుతోపాటు అన్ని రంగాలలో చైతన్యవంతులు కావాలి. సామాజిక ఆర్థిక రాజకీయాలలో మరింతగా రాణించాలి. స్త్రీల పట్ల వివక్షత లేకుండా ఉండే రోజులు రావాలి. మహిళలు ఆర్థిక సమస్యలు లేకుండా ఉండేందుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలి. పట్టణ ప్రాంతాలలోని మహిళలు అభివద్ధిలో ముందుకు సాగుతున్నారు. పల్లె ప్రాంతాలలో కొంత వెనుకబడితనం ఉంది. గ్రామీణ ప్రాంతాలలోని మహిళలు బాగా చదువుకొని ఆర్థికంగా ఉంచాల్సిన అవసరం ఉంది . నేను 1994లో వీడివో అధికారిగా విధులు నిర్వహించాను. 2016లో ఈఓపిఆర్డిగా 2019లో ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహిస్తున్నాను. మహిళలు వంటింటికే పరిమితము కాకుండా అన్ని రంగాలలో రాణించాలి. రెండుసార్లు ఉత్తమ అధికారిగా అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది. ప్రతీ సంవత్సరం పేద విద్యార్థికి తమ వంతు సహకారంగా విద్యను అందిస్తాను అందిస్తాను. మహిళలు తమ ఎంచుకున్న రంగాలలో రాణించి సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలి.

-కీసర ఎంపీడీఓ రమాదేవి
(నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్)

సమాజభివృద్ధిలో మహిళల పాత్ర అనిర్వచనీయం

- కీసర ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ గౌడ్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అనిర్వచనీయమని కీసర ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ గౌడ్ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె ప్రత్యేకంగా నవతెలంగాణతో మాట్లాడారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా చదువుతోపాటు రాజకీయ, సామాజిక ఆర్థిక రంగాలలో రాణించాలన్నారు. పురుషులకు ధీటుగా మహిళలు రాణించినప్పుడే సమాజంలో మంచి పేరు సాధిస్తామని.. ప్రతీ మహిళ అవకాశాల్ని అందిపుచ్చుకున్నప్పుడే మరింతగా రాణిస్తారని తెలిపారు. ప్రభుత్వం మహిళా సాధికారికత కోసం నిరంతరం కషి చేస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని.. మంత్రి మల్లారెడ్డి సహకారం తో కీసర మండలం అభివృద్ధి కోసం నిరంతరంగా కృషి చేస్తున్నానని ఎంపీపీ చెప్పారు.

అవరోధాలను అధిగమిస్తూ ముందుకు సాగాలి..



మహిళలందరు బాగా చదువుకుని అవరోధాలను అధిగమిస్తూ ముందుకు సాగాలి. మా ఇంట్లో మా నాన్న , నా భర్త ప్రోత్సహం ఇవ్వడంతో 2013 లో ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది. కుటుంబం, జాబ్ బ్యాలెన్స్ గా చూసుకుంటూ ముందుకు సాగుతున్నా. 2020,2022 సంవత్సరంలో ఉత్తమ మున్సిపల్ కమిషనర్‌గా అవార్డు వచ్చింది. 2023లో మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా నాగారం మున్సిపాల్టీకి ఉత్తమ అవార్డు రావడం జరిగింది. అవార్డులు రావడంతో నాపై మరింత బాధ్యత పెరిగింది. ప్రతీ మహిళకు ఆర్థిక స్వాతంత్రం చాలా ముఖ్యం. మహిళలు ఎవరి మీద ఆధార పడకుండా ఉండాలి. మన కుటుంబంలోని పిల్లలకు సెక్యూరిటీ ఇస్తూ కాపాడుకోవాలి .మహిళ లకు ప్రోత్సహం ఇస్తే అనుకున్నది సాధిస్తారు. విద్య, వైద్యం, వ్యాపారం, రాజకీయం, క్రీడలు, అంతరిక్షం, టెక్నాలజీ రంగం ఏదైనా మహిళలు పురుషులకు సమానంగా ప్రతిభను చాటుకుంటున్నారు. మహిళలు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ అవరోధాలను అధిగమిస్తూ ముందుకు సాగాలి. 11 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తునందుకు చాలా సంతోషంగా ఉంది. నాగారం మున్సిపల్ పాలకవర్గం ,ప్రజలు ,అధికారుల సహకారం తో మున్సిపాల్టీని అన్ని రంగలల్లో అభివద్ధి చేస్తా

- నాగారం మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి
(నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్)

మహిళా సాయం ఎంతో అవసరం



అప్పుడే పుట్టిన శిశువు నుంచి చనిపేయే వరకు ప్రతీ పురుషుడికి మహిళా సహాయం ఎంత అవసరం. మహిళల పట్ల చిన్నచూపు సరికాదు. యువతులకు పెండ్లి వయసు 21 ఏండ్ల వరకు పెంచడం సమ్మతమే. విద్యను అభ్యసించడానికి మంచి సమయం లభిస్తుంది.

-డాక్టర్ అనిత కున్నయ్య , సీనియర్ గైకాలజిస్ట్, యశోద ఆస్పత్రి, హైటెక్ సిటీ

ఇంటికి దీపం ఇల్లాలు

- సాయి సుధీర్ కళాశాల వ్యవస్థాపకురాలు.ఆర్ ఉషా రాణి



నవతెలంగాణ-కాప్రా

ఇంటికి దీపం ఇల్లాలు అని ఇల్లాలు చదువు సామాజనికి వెలుగని సాయి సుధీర్ కళాశాల యాజమానురాలు ఆర్ ఉషారాణి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీ తన శక్తిని చాటగలిగితే చరిత్రనే సష్టించగలదని తన కుటుంబమునేగాక, సంఘానికి, దేశానికి కూడా వన్నెతెచ్చిపెట్టగలదన్నారు. ఇప్పటి పరిస్థితులలో మహిళలు పురుషులతో సమాన స్థాయిని దాటి ముందుండాలని, ఎన్నో ఒడిదుడుకులకు ఎదురేగి ఇంటిని, పిల్లలను, కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూ దేశ పురోగతికి అన్ని రంగాలలో పొడుపడుతున్నారని చెప్పారు. భారత దేశంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని, వ్యక్తిత్వాన్ని ఏర్పరచుకుంటూ 20 శాతం సంస్థలు మహిళలే నడుపుతున్నారన్నారు. దేశంలోనే కాక అంతర్జాతీయంగా కూడా గుర్తింపు తెస్తున్నారని, తమ సత్తాను చాటుతూ" శభాష్" అనిపించుకుంటున్నారని పేర్కొన్నారు.

"పువ్వు పుట్టగనే పరిమళిస్తుంది" అన్నటుగా ఆర్ ఉషారాణి ముందుంటారు. ఉషారాణీ బాల్యంలోనే తెలివి, ధైర్యం, తెగువ కలవారు. ఎం.పిల్ పూర్తిచేసిన ఉషా రాణి. ఈ సి ఐ ఎల్ లో 1989లో సాయిసుధీర్ జూనియర్ కళాశాలను, 1992లో డిగ్రీ కళాశాలను,1995లో పి.జి కళాశాలను స్థాపించి అనేక కోర్సులతో ముందుకు నడిపిస్తున్నారు.

రాజకీయాల్లో ప్రాధాన్యం ఇవ్వాలి



మహిళలు విద్య పరంగా ఎంతో రాణిస్తున్నారు అయినా సరైన ఉద్యోగ అవకాశాలు లేవు. ఉద్యోగ అవకాశాల్లో నిబంధనలు సవరించి అయినా అవకాశాలు కల్పించాలి. రాజకీయాల్లో కూడా మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

-మాజీ కార్పొరేటర్ వసంత యాదవ్

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



ఈ మధ్యకాలంలో మహిళలపై లైంగికదాడులు జరుగుతున్న సంఘటనలు ఉన్నాయి. ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత పురుషులపై ఉంటుంది. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలి. ఇప్పటికీ మహిళలు వంటింటికే పరిమితం అవుతున్నారు.. మహిళలు చైతన్యంగా ఉన్నప్పుడే మహిళలకు గౌరవం ఉంటుంది

-సెంట్ లూయిస్ ప్రిన్సిపల్ వనిత

పురుషులకు, మహిళలకు సమాన హక్కు ఉండాలి



ఓటు హక్కు సమానంగా ఉన్నప్పుడు మహిళలను కూడా సమానంగా చూడాలి. వారికి కూడా రిజర్వేషన్ కల్పించాలి. పురుషులు మహిళలు ఒకే కాలేజీలో చదివినప్పుడు పురుషులు మాత్రం ఉద్యోగం చేస్తున్నారు.. కొందరు మహిళలు మాత్రం వంటింటికి పరిమితమవుతూ పిల్లల సర్వసం భావిస్తున్న సందర్భాలు అనేకంగా కనిపిస్తూ ఉంటాయి. సొంతంగా వారి కాళ్లపై వాళ్ల నిలబడాలి. మహిళలను గౌరవించి వారిని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత పురుషులపై ఉంటుంది.

- డాక్టర్ ఎంబిబిఎస్ డీజీఓ, ఎస్ఎంఏఎస్, ఎస్ఆర్ఎమ్, ఎం మాధవి

కుషాయిగూడ డిపోలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడ డిపోలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా సోషల్ వర్కర్ సఖి కౌన్సిలర్ పద్మావతి , గైనకాలజిస్ట్ డాక్టర్ చరణి , డివిజనల్ మేనేజర్ అపర్ణ కల్యాణి , డిపో మేనేజర్ చంద్రకాంత్, ఉద్యోగులు పాల్గొన్నారు.

మహిళలు ధైర్యంగా ముందుకు వెళ్లాలి



ఈ రంగం ఆ రంగం అని కాకుండా మహిళలు ఏ రంగంలోనైనా ధైర్యంగా ముందుకు వెళ్లాలి. ముందుగా సేఫ్ ఉండాలి. సురక్షితంగా ఉండాలంటే తమ ఫోన్లలో హాక్ ఐ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలి. అత్యవసర పరిస్థితుల్లో యాప్ లోని ఎస్.ఓ.ఎస్ ను క్లిక్ చేస్తే దగ్గరలోని పోలీస్ స్టేషన్‌కు, తమ సన్నిహితులకు సమాచారం వెళుతుంది. అలాగే షీ టీమ్స్‌ను కూడా సంప్రదించవచ్చు. వారు మఫ్టీలో ఉంటారు కాబట్టి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. మహిళలు ఎలాంటి సంకోచం లేకుండా సంప్రదించ వచ్చు.

- మహంకాళి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుమప్రియ

ఉద్యోగ అవకాశాలు పెంపొందించాలి



వివిధ రంగాల్లో మహిళలకు ఉద్యోగ అవకాశాలు పెంపొందించాలి. ఇప్పటికే ఆయా రంగాల్లో పనిచేస్తున్న వారికి ప్రోత్సాహాన్ని అందించి చేయూతనివ్వాలి. మహి ళలు దేనికి తక్కువ కాదనే భావన ప్రతీ ఒక్కరిలో కలగాలి

- గృహిణి సంగీత

శిరస్సున జడ కుచ్చులు పూ సొగస్సులు కనిపించవెప్పుడు
సింహ తలాట చిహ్నా వైభవంలో అవి తేలిపోయేనెమో...
- గాజుల చప్పుడులు ఎరుగువు మా కరములెన్నడు
ఆయుధ వీణల రాగాలు రవళించుటలో అవి
నిమగ్నమై ఉన్నావేమో...
- ఖాకీ బెల్టును ధరించుటలో గర్వపడుతున్నాము ఇప్పుడు
కానీ తళతళ మెరిసే వడ్డాణాల ఆలంకరణ నా దేహం
మర్చిపోయానేమో....
- సవ్వడిని ఎరగవు మా కాళ్ళ పట్టీలు
ఎన్నడు జీవితంలోని అడ్డంకులను తొలగించుటలో అవి
తలమునకలైపోయెనేమో...
- భుజమున తడమధు మా పవిట ఎన్నడు ఆ నక్షత్రాల
కాంతిలో కనుమరుగవుధునని తలిచేనేమో...
- కనిపించవు నా దేహమున
కనకాభరణములెన్నడు ఖాకి కౌగిలింతలో నా
దేహము కాంతిని చూసి చిన్నబోయెనేమో...
- పురుషులతో సమానంగా పనిచేయుటకు కృషి
చేస్తున్నాము ఇప్పుడు
కానీ మహిళా హక్కుల సంరక్షణకై వెనుకంజ
వేయటకు సాహసించమేమో...
- దేవుని పూజకు సమయం దొరకలేదు మాకెప్పుడు
కానీ ప్రజాశాంతిని పిల్లలను మహిళలను రక్షించుటలో
నిమగ్నమైపోయామేమో...
- తల్లిగా నా బిడ్డ ప్రేమకు తక్కువ చేశామేమో
ఇప్పుడు కానీ సమాజంలో ప్రతి బిడ్డ చల్లగా ఉండాలనే
తపన ముందు అది చిన్నబోయెనేమో...
- ఖాకి బూట్లు నక్షత్రాలు ఇచ్చిన శక్తిని మరువము ఎప్పుడు
చట్టాన్ని న్యాయాన్ని ధర్మాన్ని కాపాడటంలో అవి అంతర్లీనం
అయిపోయావేమో...

ముత్యాల శ్రీ వాణి,
సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసులు,
హైదరాబాద్



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చ్ 8న ఆడవాళ్లకు అన్నిటిలో సమాన హక్కులు ఉండాలనే ఉద్దేశంతో జరుపుకుంటాము. లింగ సమానత్వం, ప్రసవ హక్కులు కల్పించడం, హింస, దాడులు నిర్మూలించడం అనేది ముఖ్యోద్దేశం. అక్కడక్కడ సంఘటనలు జరుగుతున్నా ఈ విషయంలో సమాజంలో మెల్లిగా మార్పు రావడం హర్షణీయం. మహిళా దినోత్సవం సందర్భంగా తోటి మహిళలకు నేను విన్నవిం చేదేందంటే కుటుంబంలో కానీ, ఆఫీసులో కానీ మీరు అందరి గురించి ఆలోచిస్తారు. ఆలాగే వాళ్లను జాగ్రత్తగా చూసుకుంటారు. కానీ మిమ్మల్ని మీరు మర్చిపోతారు. అందరితోపాటు మీ గురించి కూడా మీరు ఆలోచించండి. రోజులో కనీసం 15 నుంచి 20లపాటు మీ కోసం గడపండి. అలా చేస్తే మీ శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడి చేసే పనిలో రెట్టింపు ఫలితం కనిపిస్తోంది. అందరికి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు.

జీ.ఎస్.చంద్రజ్యోతి,
జీఎం(ఎఫ్ అండ్ ఏ),
ప్రధాన కార్యదర్శి టీజీవోస్ అసోసియేషన్,
హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి యూనిట్

లింగ సమానత్వం ఉన్న ప్రపంచాన్ని ఊహించండి

● డాక్టర్ సుస్మిత

నవతెలంగాణ-సిటీ బ్యూరో



మహిళా దినోత్సవం సందర్భంగా ఆరెంజ్ హాస్పిటల్ డాక్టరు సుస్మిత (డీ. జి .యు . డీ.న్.బీ) (గైనకాలజిస్ట్.) ముందుగా మహిళలందరికీ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ.. వివక్ష లేని ప్రపంచాన్ని భిన్నమైన సమాన మైన అందరిని కలుపుకపోయే ప్రపంచాన్ని ఊహించండని అన్నారు. మహిళలు సామాజికంగానూ రాజకీయాల్లోనూ ఆర్థిక రంగంలోనూ ఎంతో మేరకు ఎదిగారనీ.. ఇంక కొంత మంది మహిళలు ఆర్థికంగా, చదువులో వెనుకబడి ఉన్నారని తెలిపారు. నేటి ప్రపంచంలో స్రీ లది ప్రధాన పాత్ర అన్నారు. మహిళలు సరైన అవకాశాలు కల్పిస్తే కుటుంబాన్ని చక్కగా నిద్దరగలరని చెప్పారు. స్త్రీలను చిన్నచూపు చూడవద్దు. మహిళలు కూడా సమస్యలను కుటుంబ సభ్యులతో షేర్ చేసుకోవడం ద్వార కొంత వరకూ ఒత్తిడి తగించుకోవచ్చు. మహిళలు ఆరోగ్యాన్ని ప్రతినిత్యం శ్రద్ధ వహించాలి. మహిళలూ బలంగా ఉంటే కుటుంబాలు బలంగా ఉంటాయి. అందుకనే స్రీ పురుష బేధం లేకుండా సమాన అవకాశాలు కల్పించాలన్నారు.

ఉద్యోగంలో..



పాచిపని చేసే రుక్మిణి నుంచి ఉన్నత స్థానంలో ఉన్న రజిని వరకు ప్రతి మహిళ తమ వృత్తి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించటానికి సతమతమవుతూ ఉంటారు. ఈ రోజుల్లో వృత్తి జీవితానికి, కుటుంబ జీవితానికి అంతరం లేకుండా పోయింది. ఫలితంగా కుటుంబాలో తగాదాలు, పిల్లలతో ఒంటరితనం ఎక్కువవుతూ ప్రేమలు సన్నగిలి పోతున్నాయి.

ఈ రోజు మహిళాదినోత్సవం జరుపుకుంటున్న ప్రతి మహిళ వేసుకోవలసిన ప్రశ్న ఏమిటంటే ఎవరికోసము ఈ వృత్తిని శ్రద్ధతో చేస్తున్నామొ వారి కొరకు ఎంత సమయము కేటాయిస్తున్నాము? ఒకవైపు మహిళలు అంతరిక్షంలో అడుగుపెడుతూ, అత్యున్నత స్థానానికి ఎదుగుతూవుంటే, మరోవైపు ఆడపిల్లలు లైంగికదాడులకు, అత్తింటి ఆగడాలకు బలవుతున్నారు. సమాజంలో వివిధ పరిస్థితులను ఎదుర్కొలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మనలో ఎన్నో మహిళా దినోత్సవాలు జరుపుకోవలసిన ఆడపిల్ల జీవితం మొగ్గలోనే అంతవుతుంది. ఇలాంటి పరిస్థితులను ఏ విధంగా మార్చాలి అనే ప్రశ్న ప్రతి మహిళది.

ముందుగా ప్రతీ తల్లి తమ పిల్లలకు ప్రతీరోజు నిర్ణిత సమయాన్ని కేటాయించాలి. వారి దినచర్య, తీసుకునే ఆహారం, ధరించే దుస్తులు మొదలైన అంశాలపై శ్రద్ధచూపాలి. వారు చేసే ప్రతి పని మనతో చర్చించే చనువును ఏర్పర్చుకోవాలి. కష్టసమయంలో వారికి, మనము ఉన్నామన్న ధైర్యాన్ని కల్పించాలి. మనము ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కొని విజయవంతంగా ఈ స్థానంలో ఉన్నామని వివరించాలి. వారు సన్నిహితంగా ఉండే స్నేహితులను తరచూ ఇంటికి (మగవారిని, ఆడవారిని)పిలవాలి. మగపిల్లలకు వారి జీవితంలో ఆడవారికి ప్రాధాన్యతను, గౌరవాన్ని పెంపొందించే విషయాలు తెలియచేయాలి.

ప్రభుత్వంలో ఉన్నత స్థానంలో ఉండే మహిళలు ఆడపిల్లలపై జరిగే అరాచకాలను ఎదుర్కొవటానికి నిర్ధిష్టమైన ప్రణాళికలు రూపొందించాలి. ఏ దేశంలో, రాష్ట్రంలో నేరాలు సంఖ్య(క్రైమ్ రేట్) తక్కువగా ఉందో, ఆడపిల్లలు సురక్షితంగా ఉన్నారో వారి పద్దతులను మనమూ అవలంభించాలి. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో, కళాశాలలో వాటిని అమలు పరిచే విధంగా చూడాలి. నేటి సినిమాలు మానవాళిని ఎంతో ప్రభావితం చేస్తున్నాయి. కాబట్టి, క్రైమ్, కక్ష, ఆడవారిని వేధించే కొత్త కొత్త పద్దతులను చూపించే సినిమాలను బ్యాన్ చేయాలి. పోర్న్ సైట్స్(నీలి చిత్రాల వెబ్‌సైట్లు) అందరికి అందుబాటులో లేకుండా చేయాలి. ప్రతీ ఆడపిల్ల హాయిగా, ఆనందంగా అన్ని దశలూ ఆస్వాదిస్తూ ఎదిగి ఈ సమాజంలో గొప్ప మహిళగా రాణించటానికి ప్రతి మహిళా దోహదపడాలి.

-ఐ.శాతిశ్రీ డైరెక్టర్, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్.

స్వరాష్ట్రంలోనే మహిళలకు పెద్దపీట

● మేయర్ మేకల కావ్య

నవతెలంగాణ-జవహర్ నగర్



తెలంగాణ ప్రభుత్వం మహిళలకు పెద్దపీఠ వేస్తోంది. మహిళలకు రాజకీయంగా 50శాతం రిజర్వేషన్ కల్పించడంతోనే నాకు మేయర్ పదవీ దక్కింది. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం లో ఆడవారికే సీఎస్ పదవీ ఇవ్వడం తెలంగాణ మహిళలకు దక్కిన గౌరవం. ఆడవారు ఇంటికే పరిమితం కాదని అన్నింట్లో సత్తాచాటుతున్నామని.. తెలంగాణే దేశానికి దిక్సూచిగా మారింది. తెలంగాణ ప్రభుత్వంలోనే మహిళలు మహారాణులయ్యారు.

మహిళలు వాకింగ్, మెడిటేషన్, యోగా చేయాలి

● ఓజోన్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ సౌభాగ్య భజత్రీ

నవతెలంగాణ-సిటీబ్యూరో



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఓజోన్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ సౌభాగ్య భజత్రీ అన్నారు. మహిళా దినోత్సవం గురించి వారు మాట్లాడుతూ '1908 లో తక్కువ పనిగంటలు మెరుగైన వేతనం, ఓటు వేసే హక్కు కోసం న్యూయార్క్ సిటీలో 15,000 మంది మహిళలు ప్రదర్శన చేశారు. ఈ మహిళల డిమాండ్లను దష్టిలో పెట్టుకొని అమెరికాలోని సోషలిస్ట్ పార్టీ 1909వ సంవత్సరంలో మార్చి 8న జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. మహిళాలు ప్రస్తుత ప్రపంచం లో చాలా కీలక పాత్ర అన్నీ. ఒక మహిళ భార్యగా, తల్లి గా ఇంటి లో అన్నీ రకాల పనులు చేస్తూ ఆఫీస్, బిజినెస్ రాజకీయలలో కూడా రాణిస్తున్నారు. అయితే మహిళలు తమ పనిలో లీనమై తమ ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేస్తున్నారు. మానసిక ఒత్తిడి గురికాకుండా ఉండేందుకు నిరంతరం పనులను కుటుంబ సభ్యులతో కలిసి పంచుకోవాలి. ప్రతీ రోజు వాకింగ్ మెడిటేషన్ యోగ లాంటివి చేస్తూ మానసిక ఒత్తిడిని తగ్గించే అవకాశం ఉంది. మహిళలు తమ ఆరోగ్యాన్ని హాస్పటల్ లో చెకప్ చేయించుకోవాలి. మహిళలు ఆరోగ్య విషయంలో అశ్రద్ధ చేయకూడదు' అని తెలిపారు.

2023 సైనిక్ స్కూల్స్ ఫలితాలలో రేయాన్ అత్యదిక సీట్లతో విజయ దుందుబి

నవతెలంగాణ-ఎల్.బి.నగర్. దేశవ్యాప్తంగా విడుదలైన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్ 2023 పలితాలలో 281 టాప్ మార్క్స్‌తో పాటు 225 ఆపైన మార్కులు 63 విద్యార్థులు సాధించారు. అబ్దుల్ రెహ్మాన్ హా.టి.నె.4201070303 ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి 1వ ర్యాంక్ (మొదటి ర్యాంకు) కె. రోహన్ హా.టి. నె. 4201070303 తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లలో 4వ ర్యాంక్ మరియు నక్షత్ర రెడ్డి హా.టి.నె.4201080496 ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి 6వ ర్యాంక్ భవన తేజ సాయి హా.టి.నె.4201100171 ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి 8వ ర్యాంక్ అదేవిధంగా ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర నుండి జ్యోశిత రెడ్డి హా.టి.నె. 120110584 (1వ ర్యా ంక్), పుదుచ్చేరి నుండి అశ్వాధామ హా.టి.నె. 420111204 1వ ర్యాంక్ (మొదటి ర్యాంకు) సాధించారు మరియు 9వ ఎంట్రన్స్ లో లక్షిత్ రెడ్డి హా.టి.నె.4201027093 ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి 3వ ర్యాంక్ సాధించారు. ఎంపికైన విద్యార్థులను ఛైర్మన్ జి. జనార్ధన్ రెడ్డి గారు అభినందించి సన్మానించారు. తాను మాట్లాడుతూ గత 23 సం॥ ల నుండి కొన్ని వేల మంది విద్యార్థులను R.I.M.C., R.M.S. మరియు సైనిక్ స్కూల్స్‌కు ఎంపిక చేశామని వారందరు ఉన్నత స్థాయిలో ఉన్నారని వారి ఉన్నతిలో మా పాత్ర ఉన్నందుకు గర్వంగా ఉందని అన్నారు. డైరెక్టర్ ఉమారెడ్డి మాట్లాడుతూ 2023 R.M.S.కు 4 విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన R.I.M.C.,కి ఎకైక సీటు తెలంగాణ నుండి సాధించామని ఎంపికైన విద్యార్థి సాయితేజస్‌ను అభినందించి మిగితా విద్యార్థులకు ఆదర్శమని కొనియాడారు. హాజరైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వారి సంతోషాన్ని హర్షా తిరేకలతో తెలిపారు.





చర్లపల్లి డివిజన్‌లోని చెరువు దగ్గర నిర్వహించిన కాముని దహన కార్యక్రమంలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు. హెూలీ ఆడారు. కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి , మాజీ కార్పొరేటర్ గంధం నాగేశ్వర్ రావు, డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా





కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చిందే అంతర్జాతీయ మహిళా దినోత్సవం

సెంట్రల్ ఫిల్మ్ బోర్డ్ సెన్సార్ సభ్యురాలు చెన్నమనేని స్రవంతి ప్రత్యేక ఇంటర్వ్యూ



కూకట్‌పల్లి - నవతెలంగాణ

కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చిందే అంతర్జాతీయ మహిళా దినోత్సవం. తక్కువ పనిగంటలు, మెరుగైన జీతం, ఓటు వేసే హక్కు కోసం, 15వేల మంది మహిళలు నిరసన చేపడితే, ఆ మహిళల సమస్యలను దృష్టిలో పెట్టుకొని, అమెరికాలోని సోషలిస్ట్ పార్టీ 1909వ సంవత్సరంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది. దీనిని ఐక్యరాజ్య సమితి గుర్తించి అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా మార్చి 8వ తేదిని ప్రతి ఏటా నిర్వహిస్తుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మేడ్చల్ మల్కాజి గిరి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు, సెంట్రల్ బోర్డ్ ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ సభ్యురాలు చెన్నమనేని స్రవంతి నవతెలంగాణ ప్రతినిధితో పలు విషయాలపై మాట్లాడారు.

ప్రశ్న : ఈ రోజుల్లో మహిళలకు వివిధ రంగాల్లో అవకాశాలు ఎలా ఉన్నాయి ?

నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ, ఆర్మీ, డిఫెన్స్, నేవీ, విద్యారంగం ఇలా ఎక్కడైనా ప్రతి రంగంలో తమదైన ముద్ర వేసుకుని విజయం సాధించడంలో మహిళలు ముందుంటున్నారు. అయితే ప్రభుత్వాల ప్రోత్సాహం, ఇళ్లలో ప్రోత్సాహం మాత్రం అంతంత మాత్రంగా ఉండటం వల్లనే పూర్తి స్థాయిలో మహిళలు ముందుకు రాలేకపోతున్నారు అని తెలిపారు,

ప్రశ్న: రాజకీయ రంగాలలో మహిళకు ఎలాంటి ప్రోత్సాహం అందుతుంది ?

దేశంలో భారతీయ జనతా పార్టీ మాత్రం మహిళకు పెద్ద పీట వేశారు. దానికి నిదర్శనం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం. ఉదాహరణకు గతంలో రక్షణ రంగంలో నిర్మలా సీతారామన్ చేశారు. ప్రస్తుతం ఆర్థిక శాఖ మంత్రిగా చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. అలాగే స్మతి ఇరానీ, ఇలా చెప్పుకుంటూ పోతే చాలా మంది మహిళలకు సముచిత స్థానం దక్కింది. అదే రాష్ట్ర ప్రభుత్వంలో చూస్తే మొదటి విడత రాష్ట్ర ప్రభుత్వంలో ఏ ఒక్క మహిళకు మంత్రి పదవి ఇవ్వలేదు. ఇప్పుడున్న ప్రభుత్వంలో పేరుకు ఓ మంత్రి పదవి ఇచ్చి కూర్చోబెట్టారు తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళకు, రాజకీయ రంగంలోనే కాదు ఏ రంగంలోను న్యాయం చేయడం లేదు.

ప్రశ్న: మహిళలు, బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలపై స్పందన ?

రాష్ట్రంలో బాలికలు, మహిళలు పట్ల రోజు రోజుకు అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. అత్యాచారాలు, హత్యలు ఇలాంటివి రాష్ట్రంలో ఆడవాళ్లపై పెరిగిపోయి, మహిళలపై రోజుకో దారుణం జరుగుతున్న వార్తలు వినాల్సిన దుస్థితి ప్రస్తుతం ఉంది. వైద్య విద్యార్థిని ప్రీతిని ర్యాగింగ్ పేరుతో చేసిన దారుణం వల్ల అమ్మాయి మతి చెందడం జరిగిందని, ఒక గిరిజన సామాజిక వర్గం నుండి వచ్చిన ఆ అమ్మాయి ఈ స్థాయికి ఎదిగారు అంటే ఎంత కష్టపడి ఉండాలి, అలాంటి అమ్మాయికి ఇంత అన్యాయం జరగడం దారుణం, ఈ మధ్యకాలం లో ఇలాంటి ఘటనలు అమ్మాయిలపై జరగడం మనసును కలచివేస్తుంది అని తెలిపారు. దిశ, షీ టీమ్‌లు ఉన్నప్పటికీ మహిళల పట్ల దారుణాలు జరుగుతున్నాయి అంటే, షీ టీమ్‌ల పట్ల మహిళలకు సరైన అవగాహన లేకపోవడం వల్లే అని, ఎక్కడైనా మహిళను వేధించబడు తుంది అంటే ఆ మహిళకు షీ టీమ్‌కి సంబంధించిన ఓ టోల్ ఫ్రీ నంబర్ ఉందనే అవగాహన ప్రజల్లో లేకపోవడం దారుణం అన్నారు. అలాగే మహిళకు ఎక్కడైనా ర్యాగింగ్, వేధింపులకు గురవుతుంది అంటే వెంటనే ఆ మహిళకు షీ టీమ్ లాంటి టోల్ ఫ్రీ నంబర్ ఉంది, ఆ నంబర్‌కు కాల్ చేస్తే ఎలాంటి వేధింపులు ఉండవు అనే ధైర్యం మహిళల్లో కలిగేలా ఉండాలని సూచించారు.

ప్రశ్న: మహిళా దినోత్సవం సందర్భంగా మీ సందేశం ?

లోకంలో మహిళ లేకపోతే మరేదీ లేదు. ఉదయం లేచినప్పటి నుండి ఇంట్లో ఒక అమ్మగా, చెల్లిగా, అక్కగా, భార్యగా ఇలా అన్ని బాధ్యతలు నిర్వహిస్తూ కుటుంబం సక్రమంగా ఉండేలా చూడటం, అన్ని రంగాల్లో ఇంట, బయట అన్నీ చూసుకుంటూ మహిళ మొదటి స్థానంలో నిలిచింది. మహిళ ఫిజికల్‌గా మగవాడి కంటే స్ట్రాంగ్ లేకపోయినా, మానసికంగా ఎంతటి కష్టాన్నైనా ఎదుర్కొని తన కుటుంబానికి అండగా ఉంటూ, ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగుతున్నారు అని, మహిళలు ఎప్పుడు ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు.

-చెన్నమనేని స్రవంతి
సెంట్రల్ బోర్డ్ ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ సభ్యురాలు

నాట్యగురువు కె.నాగరాజేశ్వరికి

'మహిళా శిరోమణి -2023' అవార్డు

సాంప్రదాయ నృత్య కళలను ప్రోత్సహించాలి
ప్రముఖ కూచిపూడి నృత్యగురువు శ్రీమతి కె.నాగరాజేశ్వరి



నవతెలంగాణ-హైదరాబాద్

సాంప్రదాయ నృత్య కళలను ప్రోత్సహించాలని ప్రముఖ కూచిపూడి నాట్య గురువు కె.నాగరాజేశ్వరి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రముఖ సాంస్కృతిక, సామాజిక సంస్థ 'మహిళా శిరోమణి' అవార్డును కె.నాగరాజేశ్వరికి దైవజ్ఞశర్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంప్రదాయ కళలు, కూచిపూడి నృత్యాలకు ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందించాలని, చిన్నారులకు వాటిపై శిక్షణ ఇచ్చి, వారికి మన భారతీయ సాంప్రదాయం, కళల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం తల్లిదండ్రులపై ఉందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నాగరాజేశ్వరి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

మహిళలు మరింతగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

వివేకానంద విద్యామందిర్ హై స్కూల్ కరస్పాండెంట్ మండవ సునీత మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలను ఉద్దేశించి నేటి ఆధునిక కాలంలో ఆకాశమే హద్దుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నా, మహిళలు మరింతగా దూసుకుపోతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్య, వైద్యం , శాస్త్ర సాంకేతిక రంగాలలో వారి స్థానం మరింత మందుకి వూతం కావాలి. ఆత్మవిశ్వాసం, ధైర్యం ప్రధాన ఆయుధాలుగా భావించి జీవితంలో ముందుకు సాగాలని కొనియాడారు.

ఇలకు ఒక కల మహిళ, ఓర్పుకు, నేర్పుకు నిలయం ఒక మహిళ. ప్రపంచ గతికి , ప్రగతికి మూలా ధారం మహిళ, పంచ యజ్ఞాలకు తోడ్పడినది మహిళ. అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

మండవ సునీత
వివేకానంద విద్యామందిర్ హై స్కూల్ కరస్పాండెంట్

మహిళా సాధికారతకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది

కార్పొరేటర్ శిరీష బాబురావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

మహిళా సాధికారతకు టీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కషి చేస్తుందని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష బాబురావు అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారంనాడు ఆమె పార్టీ కార్యాలయంలో నవతెలంగాణతో మాట్లాడారు. ముందుగా ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని యావత్ మహిళా లోకానికి శభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతమున్న ఈ జనరేషన్‌లో పురుషులతో పాటు మహిళలు కూడా సమాన హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నప్పటికీ మహిళలకు, ప్రత్యేక చట్టాలు తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



అయితే తెలంగాణ ప్రభుత్వం మహిళలకు విద్య, వైద్యంతోపాటు మరెన్నో పథకాలను తీసుకువచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా మారుమూల గ్రామాలలో, ఉన్న అణగారిన వర్గాల ఆడబిడ్డలకు సరైన తిండి, విద్య, వైద్యం లేక ఇబ్బందులకు గురవుతున్నారని, మరోవైపు హత్యలకు, మానభంగాలకు గురవుతున్న సంఘటనలు ఉన్నాయి. ఇలాంటి సంఘటనలు జరగకుండా పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాలను తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది.

హోలీ ఆనందకేళి



మల్లాపూర్ హోలీ వేడుకల్లో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి



నాచారం రాఘవేంద్ర నగర్‌లో హోలీ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

సమాజంలో స్త్రీ శక్తి ఎంతో గొప్పది

లయన్ డాక్టర్ చిల్లా రాజశేఖర్ రెడ్డి



నవ తెలంగాణ-జగద్గిరిగుట్ట

సమాజంలో స్త్రీ శక్తి ఎంతో గొప్పదని ,స్త్రీ లేనిదే సృష్టి లేదని ప్రముఖ పారిశ్రామిక వేత్త, శ్రీ లలితా పరమేశ్వరి దేవాలయ అధ్యక్షులు లయన్ డాక్టర్ చిల్లా రాజశేఖర్ రెడ్డి అన్నారు. ప్రపంచ మహిళా దినోత్స వం పురస్కరించుకొని ఆదివారం రంగా రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పంచశీల కాలనీ లోగల రాజ్యలక్ష్మి ఇండస్ట్రీస్ కార్యాల యంలో ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేడు పురుషులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాలలో రాణించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. మహిళలు స్వశక్తితో ఎదిగినప్పుడే సమాజంలో ఎంతో గౌరవ వ్యాధులు దక్కుతాయన్నారు. ప్రముఖ సామాజికవేత్తలు, సంఘ సేవకులు, డాక్టర్ రత్నప్రభ, బీసీ సంఘం రాష్ట్ర మహిళ నాయకురాలు మహియా రాజ్ యాదవ్‌లు మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, ఉపాధి, అవకాశాల్లో తమదైన శైలిలో మహిళలు ముందుకువస్తు ప్రతిభ కనబరుస్తు న్నారన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ముందుకు సాగాలని సామాజిక సేవాభావాలు అలవర్చుకొని పేదవారికి తోచినంతలో సహాయం చేయా లని సూచించారు. తాము గత కొన్నేళ్లుగా పేదవారికి పలు విధాలుగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, భవిష్యత్తులో కూడా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామన్నారు. ఆడది అబల కాదని, సబల అని నిరూపించుకోవాల న్నారు. అనంతరం పలు రంగాలలో ప్రతిభ కరిచిన మహిళలకు ప్రగతి ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ ఆరిపుద్దీన్ నేతృత్వం లో శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్ర మంలో రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ ప్రతినిధి కొల్లూరి శ్రీదేవి, వివిధ రంగాల మహిళ ప్రతినిధులు నిర్మల, సుష్మ కుమారి, సారా షేక్, శాంతి వికలాంగుల సంఘం అధ్యక్షు రాలు భ్రమరాంబిక, ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులు సమీర్, సంఘ సేవకులు ఎం.వెంకటేశ్వర్ రెడ్డి, మహిళా కార్మికురాలు వెంకటలక్ష్మి, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నేడు మహిళా దినోత్సవం సందర్భంగా సభ:కొసనం

నవతెలంగాణ-హయత్ నగర్

నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఎం ఈ రెడ్డి ఫంక్షన్ హాల్ లో యల్ బి నగర్ ఎమ్మెల్యే సతీమణి దేవి రెడ్డి కమల సుదీర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సభకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు కొసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సభకు ప్రతి మహిళ ఆహ్వానితులే అని కోరారు.

సమ సమాజం కోసం మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేయాలి

బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు గోళ్ళ సుజాతగౌడ్

నవతెలంగాణ - బాలానగర్

సమాజంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, మహిళలు అన్ని రంగాలలో రాణించి ముందుండాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టి మహిళా బంధువయ్యారని బీఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకురాలు గోళ్ళ సుజాతగౌడ్ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లగా పుడితే తెలంగాణలోనే పుట్టాలనే విధంగా మహిళల కోసం కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, వాటి ఫలితాలను నేడు అనుభవిస్తున్నామని అన్నారు. దేశానికి మోడల్‌గా మన రాష్ట్రం మారాలని, మహిళల రక్షణ పోషణ కోసం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారానే అభివద్ధి సాధ్యమని, అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల కోసం కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, జీహెచ్ఎంసీ లో మహిళలకు 50 శాతం స్థానాలు, స్త్రీనిధి రుణాలు, ఒంటరి మహిళల పెన్షన్లు, ఆశావర్కర్ల జీతాలు పెంపు, మహిళా సమైఖ్య భవనాలు, ప్రతి ఇంటికీ తాగునీరు, బతుకమ్మ చీరలు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రధానంగా మహిళా సాధికారత దిశగా మహిళలు మరింత ముందుకు సాగాలన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే సాధికారత సాధ్యమవుతుందని, అందుకు, రాజకీయ, ఆర్థిక, విద్య ఉద్యోగ రంగాలలో రాణించాలని అన్నారు. మహిళ సష్టికి మూలమని మహిళలు లేని సమాజం శూన్యమన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవరం కష్ణా రావు ఆధ్వర్యంలో నిధులు మంజూరు చేయడంలో ఏమాత్రం వెనకడుగు వేయకుండా అన్ని రంగాలలో డివిజన్లను ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్నారని తెలి పారు. ముఖ్యంగా ఎమ్మెల్యే కష్ణా రావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ప్రోత్సాహంతో బాలానగర్ డివిజన్‌లో మహిళా విభాగం అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేస్తుండంలో గర్వంగా ఉందన్నారు. బీఆర్ఎస్ నాయకురాలిగా కొనసాగుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘంలో కూకట్ పల్లి అధ్యక్షురాలిగా తన పాత్ర పోషిస్తూ, తెలంగాణ గౌడ సంఘం కార్యదర్శిగా కొనసాగుతూ సుజాత గౌడ్ విధాతా చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మానవతను చాటుతున్నారు. కోవిడ్ సమయంలో కూడా నిరుపేద వద్ధులకు నిత్యావసర వస్తువుల పంపిణీ, అనాథ ఆశ్రమాలలో అభాగ్యులకు ఆపన్నహస్తం అందిస్తూ అక్కున చేర్చుకున్నారు. అంతే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను అందజేస్తూ ఆర్థికంగా అందుకుంటున్నారు. అన్నింటా వెన్నంటి నిలిచి ప్రోత్సాహం అందిస్తున్న గురువులాంటి ఎమ్మెల్యే కష్ణారావు, కార్పొరేటర్ రవీందర్ రెడ్డి సారథ్యంలో నియోజకవర్గంలో బీఆర్ఎస్ మహిళా రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి కషి చేస్తానని సుజాతగౌడ్ తెలిపారు.



మహిళలను ఇంటి దేవతల్లా పూజించాలి

మలిరెడ్డి ఇందిరా రవీందర్ రెడ్డి

నవజ్యోతి విద్యాసంస్థల చైర్మెన్, కరస్పాండెంట్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని మహిళలను ఇంటి దేవతలా పూజించాలని నవజ్యోతి విద్యాసంస్థల చైర్మెన్, కరస్పాండెంట్ మలిరెడ్డి ఇందిరా రవీందర్‌రెడ్డి అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆమె నవతెలంగాణతో మాట్లాడారు. ఊహ తెలిసిన నాటినుండి బంధాల కోసం బాధ్యతల కోసం, కుటుంబం కోసం - వారి బంగారు భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టించి, ఆప్యాయతానురాగాలు పంచి తన ఇంటిని తద్వారా సంఘాన్ని, దేశాన్ని నందనవనంగా చేసే స్త్రీ మూర్తులందరికీ పాదాభివందనాలు తెలిపారు.

"యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా" అని పెద్దలు ఎప్పుడో స్త్రీకి దేవతలా ఉన్నత స్థానాన్ని ఇచ్చారు. ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థని ఒక మహిళకు అప్పగించామంటే మనం స్త్రీకి ఇచ్చే గౌరవం అర్థమవుతుంది. శాస్త్రవేత్తల అధ్యయనాలు పరిశీలించినా నైపుణ్యాల జాబితాలో స్త్రీలు ఎంతో ముందంజలో వున్నారని తెలుస్తుంది. సృజనాత్మక విధానాలను నిర్మాణాత్మకంగా అమలుచేయడంలో కూడా మహిళలదే పైచేయి. సహనం, నేర్పు, ఓర్పు, ఆప్యాయత, వివక్షత జ్ఞానం, మనోధైర్యం అనే గుణాలు స్త్రీలకు స్వతహాగా ఉండేవి. వీటిని చక్కగా అలవర్చుకుంటే ఏ రంగంలోనైనా మహిళలకు తిరుగు ఉండదు. అలంటి మహిళలు వున్నా ఏ రంగమైనా, ఏ దేశమైన సుసంపన్నం అవుతుంది. అన్ని పాత్రలకు సమన్యాయం చేసే గొప్ప శక్తి యుక్తులు మహిళలకే ఉన్నాయన్నారు.

రేషన్ కార్డుల లబ్దిదారులకు న్యాయపరమైన సేవలందించడంలో సంతృప్తిగా ఉంది

ప్రభుత్వం ఆన్ లైన్‌లో వెబ్ సైట్ ను ప్రారంభిస్తేనే దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త రేషన్ కార్డులు

బాలానగర్ ఏఎస్ఓ బి.నందిని

నవతెలంగాణ - బాలానగర్



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని బాలానగర్ పౌరసరఫరాల శాఖ సర్కిల్ 1 పరిధిలో బి.నందిని ఏఎస్ఓ 15 సంవత్సరాలు ప్రభుత్వ సర్వీసులో, 10 సంవత్సరాలు కమిషనరేట్లో పనిచేశారు. అనంతరం వికారాబాద్ నుండి ప్రమోషన్‌తో బదిలీపై గత సంవత్సరం బాలానగర్ సర్కిల్ 1లో విధులు నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నవతెలంగాణతో విధినిర్వహణలో ఆమె అభిప్రాయాలను పంచుకున్నారు. బాలానగర్, కూకట్‌పల్లి, కుత్బు ల్లాపూర్ మూడు మండలాలు ఉన్నాయి. సర్కిల్ కార్యాల యంలో పరిధిలో ముగ్గురు అధికారులు ఉన్నారు. ఏఎస్ ఓతోపాటు ఆర్ఐ, అటెండర్ విధులు నిర్వహిస్తున్నారు. బాలానగర్ సర్కిల్ పరిధిలో 227 రేషన్ షాపులు ఉన్నా యి. ఇంకా కొత్తగా రేషన్ కార్డుల కొరకు దాదాపు 20,000 మంది దరఖాస్తులు చేసుకున్నారు. కొత్తగా వచ్చిన ఆర్టీఏ చట్టం ప్రకారం కారు ఉన్నవారికి రేషన్ కార్డు రద్దవుతుందని తెలిపారు. కమర్షియల్ వాహనాలు ఉన్నవారికి కూడా రేషన్ కార్డును రద్దు చేస్తారు. సర్కిల్ పరిధిలో జనాభా కంటే రేషన్ కార్డులు అధికంగా పెరగడానికి కారణం ఒక ఇంట్లో ముగ్గురు కొడుకులు ఉంటే ముగ్గురికి రేషన్ కార్డు అవసరమ వుతుంది. అందువల్ల రేషన్ కార్డులు ఎక్కువగా పెరుగుతున్నాయి. రేషన్ బియ్యాన్ని కొందరు షాపు పక్కనే చాలామంది అమ్ముతున్నారు. నేను ఫీల్డ్‌లో తిరిగేటప్పుడు ఇద్దరు ముగ్గురిని అడిగాను. ఎందుకు అమ్ముతున్నారని అడిగితే వాళ్ళు మా ఇష్టం మేము అమ్ముకుం టామని కరాఖండిగా చెబుతున్నారని తెలిపారు. అలాంటి వారికి రేషన్ కార్డులు నిలిపివేశామని తెలిపారు. రేషన్ బియ్యం కొనేవారిపై దాదాపు పది కేసులు ఇప్పటివరకు పెట్టడం జరిగిందని, 2016, 17లో బియ్యం బదులు నగదు పంపిణీ చేయాలని ప్రభుత్వం భావించిందని, కానీ ప్రజలు ఒప్పుకోకపోవడంతో ఆలోచ నను విరమించుకుని మళ్లీ రేషన్ సరుకులనే పంపిణీ చేస్తున్నారని తెలిపారు. గత కొంతకాలంగా రేషన్ కార్డులు లేని వారు కొత్తగా దరఖాస్తులు చేసుకోవడానికి ప్రభుత్వమే వెబ్ సైట్ ఆన్ లైన్లో ప్రారంభించాలని ఏఎస్ఓ నందిని తెలిపారు. కావున అందరూ ఇక్కడికి వచ్చి సమయం వధా చేసుకోకుండా ప్రభుత్వం జీవో ఎప్పుడు ఇస్తే అప్పుడు ఆన్లైన్లో వెబ్సైట్ ఓపెన్ అవుతుందన్నారు.



ఎల్బీనగర్ లో హోలీ సందర్భంగా చిన్నారులు రంగులు పూసుకొంటున్న దృశ్యం

ప్రపంచమంతా నిద్రిస్తున్నా ...

విధి నిర్వహణలో పోలీసులు మేల్కొనే ఉంటారు

● బాలానగర్ సబ్ ఇన్‌స్పెక్టర్

తోట సరళ



నవతెలంగాణ - బాలానగర్

సమాజ పరిరక్షణలో, శాంతి భద్రతల్లో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని, వ్యక్తిగత కార్యక్రమాలు, శుభకార్యాలు, పండుగలు వదులుకుని ప్రజా సంక్షేమం కోసం ప్రతినిత్యం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని, అందులో మహిళా పోలీసుల పాత్ర కత్తి మీద సాము లాంటిదేనని బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న తోట సరళ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నవతెలంగాణ ప్రతినిధితో ఆమె మాట్లాడుతూ పోలీసు విధులు ఇతర ఉద్యోగుల్లా కాకుండా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమైనవి కావని, పోలీసు ఉద్యోగమంటే 24 గంటలు పనిచేయాల్సి ఉంటుందని, ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా పోలీసులనే ఆశ్రయిస్తారు. అందులో పోలీసుల బాధ్యత ఎంతో విలువైనదన్నారు. అన్ని వేళల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ పోలీసులే ముందుంటారు. ఆపదలో ప్రజలకు అండగా నిలిచి భద్రతకు భరోసా ఇస్తూ, సామాజికంగా ఆస్తులను పరిరక్షించేది పోలీసులేనని, ఎల్ల వేళలా శాంతిభద్రతలను పరిరక్షించడంలో నేరగాళ్లను నియంత్రించడం పోలీసుల కర్తవ్యం అన్నారు. అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలను సైతం త్యాగం చేస్తున్నారు. ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పోలిస్తే పోలీసుల విధులు విభిన్నంగా ఉంటాయన్నారు. సబ్ ఇన్స్‌పెక్టర్‌గా తోట సరళకు బాలానగర్‌లోనే పోస్టింగ్ ఇచ్చారని, ఆమె ఆలేరులో10వ తరగతి వరకు కొనసాగినా జనగాంలో ఇంటర్, భువనగిరిలో డిగ్రీ పూర్తి చేసి ఈసీఎల్‌లో బీఇడీ పూర్తిచేశారు. గత సంవత్సరం కాలంగా బాలానగర్‌లో స్నేహపూర్వక వాతావరణంలో విధులు నిర్వహిస్తూ అన్ని వర్గాల వారితోపాటు రాజకీయాలకతీతంగా కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నారు. మహిళలకు ఇప్పుడున్న చట్టాల ప్రకారం భద్రత ఉంది. కానీ మహిళలు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసి వాళ్ళ సమస్యలను చెప్పుకుంటున్నారు. చాలావరకు 498(ఏ) కేసులు ఎక్కువగా వస్తున్నాయి. ఆకిస్యూడ్ 60 రోజులలో చాట్ చేస్తే రిమైండ్‌కు తరలిస్తున్నామని తెలిపారు. కానీ కోర్టులో కేసులు ఆలస్యమవడం వల్ల నిర్దోషులకు న్యాయం జరగడం ఆలస్యం అవుతుంది. విధి నిర్వహణ భాగంలో ఏదైనా రాజకీయ పార్టీ ఏదైనా సమస్యపై మా దగ్గరికి వస్తే అన్ని రాజకీయ పార్టీలను సమానంగా చూస్తామన్నారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లోకి వచ్చిన తర్వాత మహిళలు, పురుషులు అని తేడా ఏమీ ఉండదని, పురుషులతో సమానంగా పనిచేయాలని మాకు ఉన్నతాధికారులు అధికారులు పనిచేయాలని చెప్తారు. బాలానగర్ స్టేషన్‌లో కూడా మహిళల పట్ల తోటి ఉద్యోగులు గర్వంతో వ్యవహరిస్తారు. స్టేషన్ పరిధిలో మహిళలకు సంబంధించిన కేసులో 498 దాదాపు పది కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలకు ఎలాంటి లోటు లేదని, పోలీస్ స్టేషన్లో 13మంది మహిళా పోలీసులు ఉన్నారని వారికి ఎలాంటి సమస్యా లేదు. అందరూ కలిసిమెలిసి పనిచేస్తామని తెలిపారు. పోలీస్ వత్తిలో చాలా సంతోషంగా ఉంది. రోజూ చాలా డిఫరెంట్ వ్యక్తులను కలుస్తుంటాం. వేర్వేరు కేసుల్లో చాలావరకు విక్టిమ్‌కు న్యాయం జరిగేటట్టు చూస్తాం. మహిళలు అన్ని రంగాలలో పోటీపడాలి. మహిళలు ఇండిపెండెంట్‌గా ఆలోచించి ఉన్నత స్థాయికి ఎదగడానికి అనుదినం కొత్తగా అలోచనలు చేయాలని సూచించారు.

న్యాయవాద వృత్తిలో స్థిరపడాలి అనేది నా కోరిక

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

ధీరవత్ సజన



న్యాయవాద వత్తిలో స్థిరపడాలి అనేది నా కోరిక నేను ప్రస్తుతం మహాత్మా గాంధీ "లా" కాలేజీలో 4వ సంవత్సరం చదువుతున్నాను. " ఆడపిల్ల పుట్టింది అని చులకనగా చూస్తుంది సమాజం" నా తల్లిదండ్రులు ఒక పల్లెటూరికి చెందిన వారు. అయినప్పటికీ అందరికన్నా భిన్నంగా నన్ను చదువుతోపాటు క్రీడారంగంలో కూడా ప్రోత్సహించారు. అలాంటి మా తల్లిదండ్రులకు నేను ఎల్లప్పటికీ రుణపడి ఉంటాను. క్రీడారంగంలో తైక్వాండో పిటా నాకు ఎంతో ఆసక్తి. అది తెలుసుకొని నన్ను తైక్వాండో మాస్టర్ కె.పి.హనుమంతు మరియు జి.శివకుమార్ వద్దకు కోచింగ్‌కి పంపారు. నేను 6వ తరగతిలో ఉన్నప్పటినుండి ఇప్పటివరకు తైక్వాండో పోటీలలో అంతర్జాతీయ జాతీయ మరియు రాష్ట్రస్థాయిలో ఎన్నో విజయాలు, ఎన్నో మెడల్స్ సాధించాను. కృషి, పట్టుదల, అంకితభావం ఉంటే మనం సాధించలేనిది ఏదీ లేదు. వీటితో పాటు సరియైన కోచింగ్ మరియు తల్లిదండ్రుల ప్రోత్సవం ఉండాలి. నాతోటి క్రీడాకారులు అందించే ప్రోత్సాహం నాలో ఎంతో ఉత్సాహాన్ని రేకెత్తించాయి. నేను ఇన్ని విజయాలు సాధించడానికి పరోక్షంగా వారు కూడా కారణం. నన్ను ఈ రోజు ఈ స్థాయికి చేర్చి నా తల్లిదండ్రులు, నా స్నేహితులు, నా తోటి క్రీడాకారులకు నేను ఎప్పటికీ కతజ్ఞరాలినై ఉంటాను. నేను సాధించిన విజయాలలో కొన్ని విశిష్టమైనవి.

జీ 1 ఇంటర్నేషనల్ లో గోల్డ్ మెడల్,

ఉస్మానియా యూనివర్సిటీ తరపున జాతీయ స్థాయి పోటీలో పాల్గొన్నాను (పంజాబ్‌లో జరిగాయి)

సౌత్ జోన్ నేషనల్స్ (మహారాష్ట్ర)

తెలంగాణ తరపున జూనియర్ నేషనల్ (కర్ణాటక)

సీబీఎస్ఈ క్లస్టర్ గేమ్స్‌లో సౌత్ ఇండియా తరపున (ఉత్తర ప్రదేశ్)

పై గెలుపులు నాకు ఒక విశిష్టమైన గుర్తింపును తెచ్చాయి. ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఎదుర్కొనే ధైర్యం ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలి.

ధైర్యంతో పాటు కొన్ని సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ నేర్చుకుంటే ఎలాంటి కష్ట సమయాలలోనైనా అవి ఉపయోగపడతాయి. అహర్నిశలు కషి చేసే మహిళామణులందరికీ హృదయపూర్వక మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

"కీప్ యువర్ స్పార్క్ ఏ లీవ్" లోటస్ ఆఫ్ లవ్



క్యాబినెట్‌లో తీర్మాణం చేయాలి

రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ

నవతెలంగాణ-కాప్రా

ఈ నెల 9వ తేదీన నిర్వహించే క్యాబినెట్ సమావేశంలో 5వేల కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటి డిమాండ్ చేసింది. మంగళవారం సంఘం కార్యాలయంలో సమన్వయ బాధ్యులు పైళ్ల హరినాథ్‌రెడ్డి, జక్కిరెడ్డి నరేందర్ రెడ్డిల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేశారు . క్యాబినెట్ సమావేశంలో, ఉగాదిలోపు రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని లేని పక్షంలో సిరిసిల్ల నియోజకవర్గం నుంచి ప్రతి గ్రామానికి వెళ్లి రెడ్లను చైతన్యం చేయాలని సమావేశంలో తీర్మానంచేశారు. ఏనుగు సంతోష్ రెడ్డి, ఎ.రాంరెడ్డి, గోపు జైపాల్ రెడ్డి, బి.వెంకటేశ్వరెడ్డి తిరుపతిరెడ్డి, పి.శ్రీని వాస రెడ్డి, బుట్టంగారి మాదవరెడ్డి, సంజీ వరెడ్డి, చంద్రారెడ్డి, సి.నర్సింహారెడ్డిపాల్గొన్నారు.

ప్రతి మహిళ ధైర్యంగా అడుగు ముందుకు వేసినప్పుడే అనుకున్నది సాధించవచ్చు

కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్

నవతెలంగాణ-కేపీ హెచ్‌బీ



ప్రతి మహిళ ధైర్యంగా అడుగు ముందుకు వేసినప్పుడే అనుకున్నది సాధించవచ్చని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం అల్లాపూర్‌లోని ఆమె కార్యాలయంలో నవతెలంగాణతో మాట్లాడారు. ముందుగా ఆమె ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా యావత్ మహిళా ప్రపంచానికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచిపోతున్నా కూడా మహిళలకు ఎలాంటి భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, మహిళల అభ్యున్నతి కోసం, భద్రతాపరమైన కఠిన చట్టాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం భేష్

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల పట్ల ఎంతో ఉదాసీనతతో మెదులుతోందన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఎన్నో పథకాలతో పాటు మహిళలకు వారి భద్రత కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. మహిళలకు ఏమైనా సమస్యలు ఎదురైనప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలి అనే దానిపై విద్యాభాసం నుండే శిక్షణా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మహిళల భద్రత కోసం షీ టీం లను ఏర్పాటు చేయడమే కాకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా మహిళా భద్రతకు కొత్త చట్టాలను తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉందని ఆమె చెప్పారు.

సుభాష్‌నగర్ 130 డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్



ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, మురికి వాడ ప్రాంతాలు అత్యధికంగా ఉన్న తన డివిజన్లో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశామని, విద్యార్థుల భవిష్యత్తును దష్టిలో పెట్టుకొని పాఠశాలల ఆధునీకరణ, ప్రజా అవసరాలకు అనుగుణంగా రోడ్ల అభివద్ధి సాధిస్తూ ముందుకు సాగుతూ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మంత్రి కేటీఆర్ సహకారంతో రానున్న రోజుల్లో పనులు పూర్తిచేస్తామని సుభాష్ నగర్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి అన్నారు. కార్పొరేటర్‌గా రెండేళ్లు పూర్తిచేసుకొని మూడేళ్లలో అడుగుపెడుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆమె డివిజన్లో చేపడుతున్న అభివద్ధి పనులను "నవతెలంగాణ"తో పంచుకున్నారు. సుభాష్ నగర్ పైప్ లైన్ రోడ్డు ప్రధానరోడ్డు కావడంతో వేలాది వాహనాలు ఇటు నర్సాపూర్ రాష్ట్ర రహదారి, ఇటు జాతీయ రహదారి 44 అనుసంధానంగా ఉండడంతో మంత్రి కేటీఆర్ చొరవతో స్టీల్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు రోడ్డు వెడల్పు పనులకు రూ 53 కోట్లతో ప్రణాళికలు రూపొందించి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. క్రీడాకారులకు అనువుగా ఉన్న అపురూపకాలనీ ఖాళీ స్థలంలో రూ.2కోట్ల నిధులతో ఇండోర్ స్టేడియాన్ని నిర్మించి, అక్కడ వివిధ కాలనీలకు సంబంధిం చిన వారికి సౌకర్యంగా స్టేడియం తీర్చిదిద్దినట్లు, ఆరోగ్యానికి వ్యాయామం ఎంతో అవసరమని, దీనిని దష్టిలో పెట్టుకొని ఇండోర్ స్టేడియాన్ని పూర్తిచేశామన్నారు. మురికివాడ ప్రాంతాలు అత్యధికంగా ఉండడంతో ప్రజా ఆరోగ్య దష్ట్యా స్థానికంగా వైద్య సేవల కోసం ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, మంత్రి సహకారంతో ఏకంగా 3 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశామన్నారు. ఆయా కాలనీలు, బస్తీలలోని కమ్యూనిటీహాళ్ల ఏర్పాటు కోసం విజ్ఞప్తులు రాగా శ్రీను బస్తీ, నరసింహ బస్తీ, సూరారం కాలనీ ప్రాంతాలలో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పూర్తి చేశామన్నారు. అదేవిధంగా సూరారం ప్రభుత్వ పాఠశాలను విద్యార్థులకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించి సుమారు రూ .1 కోటి రూపాయలతో అభివద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. ఆయా కాలనీలలో మొత్తం రూ.14 కోట్లతో భూగర్భ డ్రయినేజీ సమస్యలను పరిష్కారం చేస్తామన్నారు. రానున్న రోజుల్లో అన్ని ప్రాంతాలలో దశలవారీగా పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మహిళలందరికీ మహిళా దినోత్సవ శభాకాంక్షలు తెలియజేశారు.



మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు



- గెజిటెడ్ గ్రంథ పాలకురాలు పీ.జీ.వి రాణి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని గెజిటెడ్ గ్రంథ పాలకురాలు పీ.జీ.వి రాణి అన్నారు. సంప్రదాయాలు, ఆచారాలు అంటూ సమాజంలో మహిళా శక్తిని తక్కువ చేసేలా వ్యవహరించడం అత్యంత బాధాకరం. మహిళలను గౌరవించేలా సమాన అవకాశాలు ఇచ్చేలా కుటుంబం నుంచే అలవర్చుకోవాలి. సమాజంలో, ఇంట్లో అమ్మాయి ఇలా ఉండాలి. అలా చేయకూడదంటారు. అదే అబ్బాయి విషయంలో మరోలా వ్యవహరిస్తారు. కుటుంబ వ్యవస్థ, సమాజంలో ఆలోచనలోనే మార్పు రావాలి. విద్యా పరంగా అమ్మాయిలను మంరిత ప్రోత్సహించాల్సిన అవసరముంది. 18 ఏండ్లు నిండిన అమ్మాయిలకు పెండ్లి చేయాలనే ఆలోచన కాకుండా వారి వారి మెచ్యూరిటీ తీరిన తర్వాత వారి కాళ్లపై వారు నిలబడిన తర్వాతే పెండ్లి చేయాలి. కుటుంబంలో మహిళలకు హెల్త్ పరంగా ప్రధాన్యత ఇవ్వాలి. అమ్మాయిలను ఎప్పుడూ చదువు, ఉద్యోగాలే కాకుండా క్రీడల్లో ప్రోత్సహించాలి. ప్రపంచంలో ఎంతో మంది మహిళలు కష్ట నష్టాలను ఎదుర్కొని విజయాలు సాధించారు. ఇందిరాగాంధీ, సరోజినీనాయుడు, రాణి లక్ష్మీబాయి, సునీత విలియమ్స్, కల్పనా చావ్లా వంటి మహిళలు చరిత్రలో, ఆయా రంగాల్లో విజయం సాధించి ఆదర్శంగా నిలిచారు. ఎలాంటి ఒత్తిడులు, ఇబ్బందులు ఎదురైనా కృంగిపోకుండా తమ లక్ష్యసాధనకు ముందడుగు వేయాలి. పురుషులతో సమానంగా స్త్రీలకు సమాన అవకాశాలు కల్పించాలి.

మహిళలు ఆత్మహత్య చేసుకోవద్దు

- ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ డాక్టర్ సాయి మానస



నవతెలంగాణ-జూబ్లిహిల్స్

'మహిళలు ఎన్ని సమస్యలు వచ్చినా చట్ట ప్రకారం పోరాడాలి కానీ, ఆత్మహత్యలు చేసుకోకూడదు. డాక్టర్ ప్రీతి మృతి బాధాకరం. డాక్టర్ చదువుతూ ఇలాంటి నిర్ణయాలు తీసుకోవటం దేశానికి, కుటుంబానికి తీరని లోటు. ఆమె పడుతున్న బాధను ఎవరికి చెప్పినా ఉపయోగం కలగలేదు. చట్టప్రకారం ఎదురుకోలేక ఆత్మహత్య చేసుకుని ఉంటుంది. నిందితులు ఎవరైనా వారిని కఠినంగా శిక్షించాలని ఒక డాక్టర్‌గా కోరుతున్నాను' అని ఓయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ డాక్టర్ సాయి మానస దర్ల అన్నారు. డాక్టర్ ప్రీతి మరణానికి ప్రధాన కారణం ఆమె తండ్రితో కలిసి ప్రభుత్వానికి రాసి ఇచ్చిన రూ.50 లక్షలు బాండ్ కారణంగా అనుకుంటున్నారు. ఈ విధంగా బాండును రాయించుకోవడం, కాలేజీల్లో రక్షణ కల్పించలేకపోవటం ప్రభుత్వ వైఫల్యమే అని నా అభిప్రాయం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరికీ ఉచిత విద్య, వైద్యం అందించలేకపోయినప్పటికీ, కనీసం మహిళలకు మొదటగా ఉచిత విద్య, వైద్యం అందించాలి. ఆ తర్వాత అందరికీ వర్తింపజేస్తేనే దేశంలో అవినీతి, లంచగొండి పూర్తిగా పోతుందని నా అభిప్రాయం. డాక్టర్‌గా నేను కూడా అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాను. గుంటూరు మెడికల్ కాలేజీలో డాక్టర్‌గా విద్యను పూర్తి చేసుకున్నాను. అందుకు నా తల్లిదండ్రుల సహాయ సహకారాలు ఎంతో విలువ కట్ట లేనినివి. డాక్టర్‌గా నేను సంతానం లేక బాధపడుతున్న వారి గురించి ఆలోచించి, ఐవీఎఫ్ ద్వారా సంతానం కలిగించవచ్చు అని ఈ ప్రత్యేక కోర్సులు తీసుకున్నాను. సంతానలేమికి ప్రధాన కారణం ఆలస్యంగా వివాహాలు చేసుకోవటం, వృత్తి పరంగా అధికంగా టెన్షన్ పడటం, ఊబకాయం, ఆలస్యంగా తినటం, ఉదయం ఆలస్యంగా లేవటం, ఎలాంటి శారీరక శ్రమ లేకపోవడం, వ్యాయామం చేయకపోవడం ప్రధాన కారణం. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఉదయం, సాయంత్రం గంట పాటు వాకింగ్ చేయాలి. పిల్లలు లేని దంపతులకు 45 ఏండ్ల తర్వాత ఎలాంటి ప్రయత్నాలు చేసినా సంతానం కలగటం కష్టం. షుగర్ ఉన్న వారు కూడా కంట్రోల్ చేసుకుని సంతానం పొందవచ్చు. మా వద్దకు వచ్చే దంపతులు 50 నుంచి 60 శాతం మంది చక్కటి ఆరోగ్యకరమైన సంతానాన్ని పొందుకున్నారు.

మహిళా దినోత్సవానికి సంబంధించి మార్గ నిర్దేశం చేసే విలువలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

నవతెలంగాణ-సిటీబ్యూరో



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సుప్రజ హాస్పిటల్ ఏ యూనిట్ ఆఫ్ దంతూరి డాక్టర్ నికిత (ఎంబీబీఎస్)(డీజీఓ) మహిళా దినోత్సవం మార్గ నిర్దేశం చేసే పది అంశాలు అని తెలిపారు. వారు మాట్లాడుతూ.. 'న్యాయం, గౌరవం, నమ్మకం, సమానత్వం, సహకారం ,స్థిరత్వం ,ప్రశంస ,గౌరవం, సానుభూతి, క్షమాపణ, స్త్రీలను కూడా మగవాళ్ళతో సమానంగా చూడడం ఎటువంటి శిక్ష వేసిన ఇద్దరికీ సరైన న్యాయం ఉండాలి ఒకరిని ఒకలాగా మరొకరిని ఒకలాగా చూడకూడదు. మహిళలు తక్కువ చూడడం, కించపరచడం లాంటివి చేయకూడదు వాళ్లు కూడా మగవారి లానే చదువుకుంటున్నారు, ఉద్యోగాలు చేస్తున్నారు. మహిళా దినోత్సవానికి పూర్వం ఓటు వేసే అవకాశం ఉండేది కాదు. మహిళలు రాజకీయాలలో ఉద్యోగాలలో ఉండేవారు కాదు. వారు కేవలం పిల్లల పోషణ, ఇండ్లలో పనులు వాటికి పరిమితం అయ్యేవారు. ఇంట్లో ఒకరికి ఒకరు సహకారం చేసుకుంటూ పిల్లలకు ఆడవారిని గౌరవించే విధానాన్ని నేర్పాలి ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అని కాకుండా సమానంగా చూడడం నేర్పాలి ప్రస్తుత తరంలో మహిళల సక్సెస్ పెరుగుతూ వస్తుంది వారు విజయాలు సాధించినప్పుడు అభినందించాలి మహిళల అభివద్ధికి తోడ్పాటు అందించాలి. ఇప్పటికీ మహిళలు పనిచేసే ప్రదేశాలలో వేధింపులకు అవమానులకు గురవుతున్నారు. వారిపట్ల సానుభూతి మన్నించు గుణం అందరికీ ఉండాలి. మనదేశంలో మహిళలు మంత్రులుగా ముఖ్యమంత్రులుగా ప్రధానమంత్రిగా పార్టీలను నడిపే సారధులుగా కంపెనీ సీఈవోలుగా చాలా రంగాలలో ముఖ్య భూమికను మహిళలు పోషిస్తున్నారని తెలిపారు.

2023 మహిళా దినోత్సవం విచారకరం

- యోగా స్పెషలిస్టు ఏక్తా మృదుల

నవతెలంగాణ-జూబ్లిహిల్స్



'2023 మహిళా దినోత్సవం ఎంతో విచారకరంగా జరుపుకోవాల్సి వచ్చింది. డాక్టర్ ప్రీతి ఆత్మహత్య చేసుకోవటం, అక్కడి నుంచి నిమ్స్‌కి తరలించి వైద్యం అందించటం, ఆ తర్వాత ఆమె చనిపోవడం యావత్ ప్రపంచ వైద్య బృందానికి, వైద్య రంగానికి ఎంతో తీరని లోటు అని' యోగా స్పెషలిస్టు ఏక్తా మృదుల అన్నారు. ఇలాంటి ఘటనలు తిరిగి జరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలి. నిందితులను కఠినంగా శిక్షించాలి. డాక్టర్ ప్రీతి కుటుంబానికి అందరూ అండగా నిలవాలి. తల్లిదండ్రులు బాలికలకు 21 ఏండ్ల వరకు వివాహం చేయకూడదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం మహిళలకు ఎంతో మేలు చేస్తుంది. తల్లిదండ్రులు ఆడపిల్లలను బాగా చదివించుటకు కృషి చేయాలలి. చిన్న వయసులో వివాహాలు చేసి బాధ్యత తీరిపోయిందని అనుకోవద్దు. ఇప్పుడు ఉన్న సమాజంలో మహిళలకు పూర్తిగా రక్షణ లేకుండా పోయింది. మహిళలు సృష్టికి మూలం అని మరిచిపోతున్నారు. అన్ని రంగాల్లో మహిళలకు ప్రధాన స్థానం కల్పించాలి. మహిళ లేనిదే సృష్టి లేదని గుర్తించాలి. మహిళలు సంతోషంగా ఉంటేనే దేశం, కుటుంబం అభివృద్ధి చెందుతుంది. ఏడాదికి ఒక్క రోజు ప్రపంచ మహిళా దినోత్సవం జరుపుకుని, ఆ తర్వాత మహిళలపై జరుగుతున్న దాడులను పట్టించుకోకపోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం. మళ్లీ ఏ మహిళ దేశవ్యాప్తంగా ఎక్కడ ఆత్మహత్య చేసుకోకుండా ప్రభుత్వ అధికారులు, నాయకులు తగు సూచనలు ఇస్తూ, చట్టాన్ని అమలు చేయాలి. దోషులకు కఠిన శిక్షలు వేయాలి. తనను ఆయుర్వేద డాక్టర్‌గా చదివినందుకు చాలా గర్వంగా ఉంది. ఉన్నత చదువులు చదివిన మహిళలకు, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఉంటాయి. అనేకమందికి అన్ని రకాల రోగులకు కేరళ ఆయుర్వేదంలో వైద్యం అందిస్తున్నాం. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా పూర్తిగా కోలుకుంటున్నారు. మా వద్ద అన్ని రకాల క్యాన్సర్ రోగులకు, సంతానం కలగని వారికి, షుగర్ రోగాలకు, వెరికోసిస్ రోగులకు వైద్యం అందిస్తున్నాం. కేరళ ఆయుర్వేదంలో అన్ని రకాల రోగాలు నయం అవుతాయి. ఆయుర్వేద డాక్టర్లుగా మాకు ఎంతో గర్వంగా ఉంది. ఇతర దేశస్థులు కూడా కేరళ వైద్యం కోసం బెంగళూరు వస్తున్నారు. ఆపరేషన్లు చేయకుండానే పూర్తి వైద్యం అందించి నయం చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. అన్ని రకాల రోగాలకు పంచకర్మ ద్వారా వైద్యం చేస్తాం. ఇప్పుడు వచ్చే అనేక రోగాలకు సెల్‌ఫోన్స్ ఎక్కువ సేపు వాడటం, కూర్చొని పని చేయటం, ఆరోగ్య సూత్రాలు పాటించకపోవడం, సమయానికి ఆహారం తీసుకోకపోవడం, సమయానికి నిద్రపోలేక పోవటం, ఉదయాన్నే పెద్దలకడ లేవకుండా నిద్రపోవటం, ఉదయం, సాయంత్రం వాకింగ్ చేయకపోవడం ప్రధాన కారణం. మహిళలు ఎత్తు చెప్పులు వాడకూడదు. ఊబకాయం రావటానికి, షుగర్ పేషెంట్లు పెరగడానికి హార్ట్ ఎటాక్, క్యాన్సర్ రోగాలు రావడానికి ప్రధాన కారణం చెడు అలవాట్లు. రాత్రి ఎక్కువ సమయం సెల్‌ఫోన్లు వినియోగించే వారు, ఆరోగ్యకరంగా నిద్రపోలేరు. ఆకలి వేసినప్పుడు వెంటనే ఆహారం తీసుకోవాలి. ఆకలి లేకపోయినా ఏదో ఒకటి తినేవారు అనారోగ్యాలకు గురవుతారు. ఎక్కువ సమయం మూత్రం, టాయిలెట్ ఆపుకోవడం కూడా అనారోగ్యానికి ప్రధాన కారణం. మాంసాహారాలు పూర్తిగా మానేయాలి. పరిమితిగా తినాలి. కూరగాయలు, పండ్లు ఎక్కువగా వాడే వారికి ఎలాంటి రోగాలు రావు. వచ్చినా వెంటనే కోలుకుంటారు. మద్యపానం, సిగరెట్స్ తాగేవారికి అనేక రకాల రోగాలు వస్తాయి. వారికి ఎలాంటి వైద్యం చేసినా కోలుకునే వారు తక్కువ మంది ఉంటారు. కేరళ ఆయుర్వేద వైద్యం అందరికీ అందుబాటులో ఉంటుంది. ఎలాంటి రోగులైన తొందరపడి ఆపరేషన్లు చేయించుకోవద్దు.

మహిళలు ఎంచుకున్న రంగాల్లో రాణిస్తే గుర్తింపు

నవతెలంగాణ-ఓయూ



'మహిళలు ఎంచుకున్న రంగాల్లో రాణి స్తేనే గుర్తింపు వంటింటి కుందేళ్లలా గుర్తింపు ఉండదు, ఆధిపత్యం ఉంటుంది' అని ఐఎస్ఓ విద్యా సంస్థల డైరెక్టర్ అండ్ సెక్రెటరీ డా.టి. వినోద వెంకటస్వామి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు.

నవతెలంగాణ : ఎంత వరకు చదువుకున్నారు?

వినోద : ఓయూలో ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ చేసి, ఎంఈడీలో పీహెచ్డీ పూర్తి చేశాను.

నవతెలంగాణ : మీ విజయం వెనుక ఎవరెవన్నారు?

వినోద : నా విజయం వెనుక కుటుంబం ఉంది. మా నాన్న ప్రొ.శ్రీధర్ స్వామి ఓయూలో మాజీ అకాడమీక్ స్టాఫ్ కాలేజ్ డైరెక్టర్. ఆయన స్ఫూర్తితో పీహెచ్డీ చేసి, నాన్న నుంచే అడ్మిస్ట్రేషన్ నేర్చుకున్నా. తర్వాత నా



భర్త రిటైర్డ్ ఆడిషినల్ కమిషనర్ టి.ఎన్.వెంకట స్వామి నాకు వెన్నుముఖగా ఉంటూ, నా అభిప్రాయలను గౌరవిస్తూ నా వెనుక ప్రధాన పాత్రధారి మా వారే.

నవతెలంగాణ : మీకు ఎంత మంది సంతానం ? వాళ్ళు ఎలా రాణిస్తున్నారు.

వినోద : నాకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు. ఆరుగురు మన వాళ్ళు మనుమరాళ్లు. వీరంతా విదేశాల్లో స్థిరపడి వివిధ రంగాల్లో సేవలు



అందిస్తున్నారు. నాకు ఉన్నత విద్య, నా భర్తకు కూడా విద్యావంతుడు కావడంతోనే పిల్లలు ఉన్నత స్థాయిలో వివిధ రంగాల్లో రాణిస్తున్నారు.

నవతెలంగాణ : ఐఎస్ఓ కళాశాలను ఎలా స్థాపించారు. దానికి గల కారణాలు?

వినోద : మా వారు ఉన్నత స్థాయిలో పోలీసు ఆఫీసర్ అయిన కూడా ఇంత చదివి గృహిణిగా ఉండకూడదనీ, నా చదువు సమాజానికి, పనికి రావాలని ఆయన సూచన, నా ఆలోచనతో స్టడీ సర్కిల్ స్థాపించాను. తర్వాత తార్నాకలో ఇంజినీరింగ్, మెడికల్ ఎంసెట్ కోచింగ్ సెంటర్ స్థాపించాను. తార్నాక కూడలిలో ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలు స్థాపించాను.

నవతెలంగాణ : మీ విద్యా సంస్థల్లో ఎలాంటి విద్యనందిస్తున్నారు?

వినోద : మా కళాశాల మెదటగా క్రమశిక్షణకు మారుపేరు. ఉన్నత విద్య, ఉపాధికి, పెద్దపీట వేస్తూ వాళ్ళు జీవితంలో రాణించేలా విద్యను అందిస్తున్నాం. విద్యార్థుల సంరక్షణకు వారు అనుకున్న రంగాల్లో రాణించాడానికి ప్రోత్సాహం ఇస్తున్నాం.

నవతెలంగాణ : సాటి మహిళలు, విద్యార్థులకు మీ విజ్ఞప్తి ఏంటి?

వినోద : ప్రేమ పెళ్లిళ్లు ఈ మధ్య కాలంలో చాలా జరుగుతున్నాయి. సంతోషం కానీ, అవి వికటించే పరిస్థితి రావద్దని నా విజ్ఞప్తి. భార్య, భర్తలు ఒకరిపై ఒకరు నమ్మకంతో ఉండాలి. గౌరవం, ప్రేమ కలిగి ఉండాలి. ప్రదానంగా అమ్మాయిలు గుడ్డిగా ప్రేమ కాకుండా, అప్రమత్తంగా జాగ్రత్తగా వ్యవహరించాలి. బాయ్ ఫ్రెండ్ బెస్ట్ ఫ్రెండ్ కావచ్చు.

నవతెలంగాణ : మీ విద్యార్థులకు మీరు ఇచ్చే సలహాలు, సూచనలు ఏంటి?

వినోద : 20 ఏండ్లు దాటే వరకు కష్టపడి చదవాలి. మీ కాళ్లపై మీరు నిలబడ్డాక మీ పెద్దల సమక్షంలో పెళ్లిళ్లు చేసుకోండి. ఆవేశం, ఆక్రోశం వద్దే వద్దు, మీ జీవితంలో యోగా, ధ్యానంను జీవన విధానంలో భాగస్వామ్యం చేసుకోవాలి. మహిళలను ప్రోత్సాహం ఇస్తూ చేయూత, తోడ్పాటు ఇవ్వండి. ఆమె అభివృద్ధితోనే వ్యవస్థ వికాసానికి బాటలు వేస్తుంది.

మా అమ్మే ఆదర్శం..

- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి
- జీహెచ్ఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ



నవతెలంగాణ-హైదరాబాద్

'నాకు మా అమ్మే ఆదర్శం. అమ్మ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిచేవారు. అన్ని విషయాల్లోనూ ఎంతో ప్రోత్సహించేవారు. చదువుతోపాటు సామాజిక విషయాల్లో అమ్మను ఆదర్శంగా తీసుకున్నాను. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి. ఉన్నత స్థాయికి ఎదగాలి. అందరికీ ఆదర్శంగా ఉంటూ పురుషులకు దీటుగా రాణించాలి. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో మహిళలు రాణించాలి.' అని జీహెచ్ఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ అన్నారు. నేడు ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా కొన్ని విషయాలను నవతెలంగాణతో పంచుకున్నారు. పద్మ 19 67లో ఖమ్మం జిల్లా బూర్గంపాడు గ్రామంలో లక్ష్మీ కన్నయ్య దంపతులకు జన్మించారు. విద్యాభ్యాసం బూర్గంపాడులో ప్రారంభించి ఇంటర్మీడియట్ పాల్వంచ కాలేజీలో చదివి అటు నుంచి హయ్యర్ ఎడ్యుకేషన్ కోసం 1983 బ్యాచ్‌లో హోం సైన్స్, బీఎస్సీకి సెలెక్ట్ అయ్యారు. హయ్యర్ కోర్స్ హైదరాబాద్‌లో కంప్లీట్ చేశారు. 1991లో గెజిటెడ్ ఆఫీసర్‌గా ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. తల్లి లక్ష్మీ వృత్తి రీత్యా టీచర్ కావడంతో ఆమె ప్రోత్బలంతో అంచలంచెలుగా ఉన్నత శిఖరాలను అందుకున్నారు. లేడీ డాక్టర్‌గా భద్రాచలంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో కొండరెడ్లు గిరిజనులు ప్రసూతి సమయంలో నార్మల్ డెలివరీస్ తప్ప ఆపరేషన్స్ చేయించుకునేవారు కాదు. అలాంటి వారిని ఒప్పించి ఆపద సమయంలో ఆపరేషన్ చేసి తల్లి బిడ్డలకు ప్రాణదానం చేసేవారు. అనాగరికంలో ఉన్న ట్రైబ్స్ ఒకరికొకరు కొట్టుకుంటే గాయపడేవారు. అలాంటి వారిని చికిత్స చేసి ఆదుకునేవాళ్లం. గిరిజనులకు ఫ్యామిలీ ప్లానింగ్, ఆపరేషన్ చేసి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసిన తర్వాత సౌకర్యాలు లేకపోయినా ఎన్నో సమస్యల మధ్య విధులు నిర్వహించాం. అక్కడ లైంగిక దాడుల కేసుల ఎక్కువగా ఉండేవి. అలాంటి సమయంలో మహిళల్లో చైతన్యం తీసుకొచ్చి కౌన్సిలింగ్ చేశాం. 2007 నుంచి 2009 కాలంలో సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కాలేజీలో పీజీలో (ఈఎన్‌టీ) కంప్లీట్ చేసి 2009 నుంచి 2016 అడిషనల్ డీఎం అండ్ హెచ్ఓగా ఏడేండ్లు పని చేశాను. హైదరాబాద్‌లో సివిల్ అసిస్టెంట్‌గా 9 ఏండ్లు పని చేశాను. హైదరాబాద్, రంగారెడ్డి జీహెచ్ఎంసీలో 16 ఏండ్లు పని చేశారు. పాప, ఇద్దరు బాబులు ఉన్నారు. పిల్లల చిన్నతనంలోనే భర్త చనిపోగా అటు కుటుంబ బాధ్యత ఇటు విధి నిర్వహణలో సక్రమంగా నిర్వర్తిస్తూ సాటి మహిళలకు ఆదర్శంగా నిలిచారు. 'మహిళలు ఆత్మవిశ్వాసం, స్వయం కృషితో తమ కాళ్ళపై తాము నిలబడాలంటే విద్య ఒక్కటే మార్గం. అది సాధించినాడు 100 శాతం దేశం బాగుపడుతుంది. దేశం, వ్యవస్థ మనుగడ సాధించాలంటే మహిళలకు చదువు ఒక్కటే మార్గం' అని తన అనుభవాలను పంచుకున్నారు.

వృత్తిని, ఇంటిని బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకు సాగాలి





నవతెలంగాణ-ఓయూ

'వృత్తిని ఇంటిని బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకు పోవాలి. మా నాన్న స్ఫూర్తి, భర్త సహకారంతో ఈ స్థాయికి చేరుకున్నాను. మా వృత్తిలో ఖచ్చితమైన స్కానింగ్ రిపోర్ట్ ఇవ్వాలంటే ఎంతో ఒత్తిడితో కూడుకున్న పని. ఏ చికిత్స అయిన రేడియాజిస్టు ఇచ్చే రిపోర్ట్ పైనే ఆధార పడి ఉంటుంది. అందుకే ప్రత్యేక శ్రద్ధతో రిపోర్ట్స్ ఇస్తాను' అని ఋషిక స్కాన్ అండ్ డయాగ్నోస్టిక్ సీనియర్ కన్సల్టెంట్, రేడియోలజిస్టు డా.బి. మాధవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు.

నవతెలంగాణ : రేడియాజిస్టుగా నేటి మహిళలకు మీరు ఇచ్చే సలహాలు, సూచనలు ?

మాధవి : ప్రతి మహిళ విద్యను అభ్యసించాలి. స్వశక్తితో పైకి రావాలి. వృత్తిని ఇంటి బ్యాలెన్స్ చేసుకుంటూ ముందు పోవాలి. ఇంట్లో ఉంటే మహిళలకు గుర్తింపు ఉండదు. సమాజంలో గుర్తింపు, గౌరవం ఉండాలంటే తప్పనిసరిగా ఇష్టం ఉన్న రంగాన్ని ఎంచుకుని, అందులో విజయం సాధించటానికి ప్రయత్నం చేయాలి. అప్పుడే గౌరవం, మర్యాద లభిస్తాయి.

నవతెలంగాణ : మీ వత్తి రీత్యా ఏంటి, వృత్తిలో సవాళ్లు, గొప్పదనం ఏంటి ?

మాధవి : వృత్తి రీత్యా నేను రేడియాజిస్టును. మేం ఇచ్చే స్కాన్ రిపోర్ట్ ఆధారంగానే సంబంధిత నిపుణులు అయిన డాక్టర్స్ పేషంట్స్‌కు చికిత్స అందిస్తారు. మా వద్దకు వచ్చే వారి సమస్యను అర్థం చేసుకుని దానికి తగ్గట్టు స్కానింగ్ చేసి రిపోర్ట్ ఇస్తాం. ఖచ్చితత్వంతో కూడిన రిపోర్ట్ ఇవ్వాలంటే కూడా మాపై కొంత మేరకు ఒత్తిడి ఉంటుంది. మా వద్దకు ఎక్కువుగా స్త్రీలు, గర్భిణులు వస్తారు. మావద్ద అధునాతనమైన అల్ట్రా సౌండ్ మిషన్ ద్వారా ఎన్నో రకాల స్కానింగ్‌లు పేషంట్స్‌కు అందిస్తున్నాం. శిశువు ఆరోగ్య పరిస్థితి, ఎదుగుదల ఈ స్కానింగ్‌ల ద్వారా తెలుసుకోగలం. తల్లి బిడ్డల ఆరోగ్యం మా స్కానింగ్ రిపోర్ట్ పైనే ఆధారపడి ఉంటుంది. అందుకు ఎంతో ఓపికతో కచ్చితంతో కూడిన స్కానింగ్ రిపోర్ట్స్ ఇవ్వాల్సి ఉంటుంది. కొన్ని స్కానింగ్‌లు గంట సమయం కూడా పడుతుంది.

నవతెలంగాణ : మీ ఋషిక స్కాన్ అండ్ డయాగ్నోస్టిక్‌లో ఎలాంటి పరీక్షలు అందుబాటులో ఉన్నాయి?

మాధవి : మా వద్ద రక్త పరీక్షలు, వివిధ రకాలైన అల్ట్రా సౌండ్ స్కానింగ్ పరీక్షలు, కిడ్నీ ఆపరేషన్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ సుమారు 20 రకాల స్కానింగ్స్‌ను అధునాతన స్కానింగ్ మిషన్స్‌తో స్కానింగ్ చేస్తున్నాం.

నవతెలంగాణ : మీ కుటుంబ నేపథ్యమేంటి?

మాధవి : నా భర్త డా.నవీన్ కుమార్. నగరంలో ప్రముఖ యూరజిస్టు. ఇద్దరు పిల్లలు ఉన్నారు. బాబు పదో తరగతి, పాప రెండో తరగతి చదువుతున్నారు. మా మామ రిటైర్డ్ ఎంఈఓ, అత్త గృహిణి.

నవతెలంగాణ : మీకు స్ఫూర్తి ఎవరు?

మాధవి : నా తల్లిదండ్రులు. తండ్రి బంగారు మదన్ మోహన్ రిటైర్డ్ జాయింట్ డెరైక్టర్ ఆఫ్ అగ్రికల్చర్. అమ్మ రిటైర్డ్ స్కూల్ టీచర్ బంగారు మీరా మోహన్. వారి స్ఫూర్తితోనే ఈ వృత్తిని ఎంచుకున్నాను.

నవతెలంగాణ : 14 ఏండ్లుగా ఎక్కడెక్కడ వర్క్ చేశారు ?

మాధవి : నేను కామినేని మెడికల్ హాస్పిటల్, ఈఎస్ఐ మెడికల్ కాలేజ్, ఇంకా పలు హాస్పిటల్స్‌లలో పని చేశాను. ఈ వృత్తిలో అనుభవం ఎంతో పనికి వస్తుంది. మా వద్ద ఉన్న లేటెస్ట్ ఆల్ట్రాసౌండ్ మిషన్ ద్వారా, అందరికీ ఖచ్చితమైన స్కానింగ్ రిపోర్ట్స్ అందించి వారి ఆరోగ్యం కాపాడే సదుద్దేశ్యంతో ముందుకు వెళుతున్నాం. నా భర్త ప్రోత్సాహంతో ఇలా సొంతంగా స్కాన్ సెంటర్ నడుపుతున్నాను. జీవితంలో రాణించాలంటే క్రమశిక్షణ, శ్రయ, హార్డ్ వర్క్ అవసరం ఎంతైనా అవసరం. మా సెంటర్‌లో ప్రత్యేకంగా మహిళలు, గర్భిణులకు సంబంధించిన ఎన్నో అడ్వాన్స్ స్కానింగ్ సదుపాయాలతో పాటు కిడ్నీకి సంబంధించిన అన్ని రకాల శస్త్ర చికిత్సలు అందుబాటులో ఉన్నాయి.

పోలీసు జాబ్‌లో గుర్తింపుతోపాటు గౌరవం, ప్రోత్సాహం

- నగర తొలి మహిళా ఇన్‌స్పెక్టర్ కె.మధులత



నవతెలంగాణ-ఓయూ

'పోలీసు జాబ్‌లో గుర్తింపుతో పాటు గౌరవం, ప్రోత్సాహం లభిస్తుంది'. అని నగర తొలి మహిళా ఇన్‌స్పెక్టర్ కె.మధులత అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె నవతెలంగాణకు ఇంటర్వ్యూ ఇచ్చారు.

నవతెలంగాణ : మీరు ఎవరి స్ఫూర్తితో ఈ జాబ్‌ను ఎంచుకున్నారు?

మధులత : మా నాన్నగారు సుధాకర్ ప్రోత్సాహంతో వచ్చాను. డాడీ ప్రస్తుతానికి జగిత్యాల జిల్లా కన్నాపూర్ గ్రామ సర్పంచ్‌గా పని చేస్తున్నారు. కుటుంబం ప్రోత్సాహంతోనే వీధుల్లో చురుగ్గా పాల్గొంటున్నాను.

నవతెలంగాణ : నగరంలో తొలి మహిళా ఇన్‌స్పెక్టర్ కావడం ఎలా ఉంది?

మధులత : చాలా సంతోషంగా, సీపీ ఆనంద్ ప్రోత్సాహం ఉంది. గొప్ప నిర్ణయం. సీపీ ఎంతో వెన్నుతట్టి నన్ను ప్రోత్సాహించారు. ఏడాది అయ్యింది ఇక్కడ నేను ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి. నేటి వరకు ఎలాంటి రిమార్క్స్ లేవు.

నవతెలంగాణ : ఎక్కువ మంది మహిళలు ఇప్పుడు పోలీస్ డిపార్టుమెంట్‌కు వస్తున్నారు. వారికి మీరు ఇచ్చే సలహాలు, సూచనలు?

మధులత : మన వద్దకు వచ్చే బాధితులు మన కుటుంబ సభ్యులుగా భావించి వారి సమస్యలు విని పరిష్కారం దిశగా పని చేయాలి. పీఎస్‌కు వస్తే న్యాయం జరుగుతుందని వారిలో విశ్వాసం నింపాలి. నిత్యం ప్రజలతో మమేకం కావాలి. ఆడవారికి ఓపిక ఎక్కువ అనే సామెతను నిజం చేయాలి.


నవతెలంగాణ : పోలీసు వ్యవస్థలో మహిళలకు ఎలాంటి ప్రోత్సాహం ఉంది?

మధులత : పోలీసు వ్యవస్థకు నేడు గౌరవం గౌరవమైన స్థానం ఉంది. సమస్యలను అర్థం చేసుకుని వెంటనే పరిష్కారం ఆలోచించి దాన్ని అమలు చేయాలి. నిత్యం అత్యంత షార్ప్‌గా ఉండాలి.

నవతెలంగాణ : మీరు స్థానిక ప్రజలకు సూచనలు చేస్తారు?

మధులత : ప్రజలు ఏ చిన్న సమస్య ఉన్నా నేరుగా నన్ను వచ్చి కలిస్తే పరిష్కరానికి సహకరిస్తా. ఆయా ప్రదేశాల్లో జరిగే చట్ట వ్యతిరేక అంశాలను మాకు సమాచాన్ని ఇవ్వాలి. అలా ఇస్తే మీ వివరాలను గోప్యంగా ఉంచాతాం. అవసరమైన వారికి రక్షణ కూడా కల్పిస్తాం. 100 డయల్ చేయడం, చెప్పడం పౌరుల బాధ్యత. చూసింది చెప్పాలి. మీకు ఎలాంటి హాని జరగకుండా తగిన భద్రత ఇస్తాం. అందరూ న్యాయ సంరక్షణ కోసం ముందుకు రావాలి. మా సేవలను వినియోగించుకునే హక్కు ప్రజలకు ఉంది. అందరూ సమాజిక బాధ్యత కలిగి ఉండాలి.

స్నేహితుల ప్రోత్సాహంతో వ్యాపారం'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఓ పెండ్లిలో తనతో పాటు తన కుమార్తె ధరించిన వస్త్రాలకు లభించిన ప్రశంసలు, స్నేహితుల ప్రోత్సాహంతో తన సొంత బోటిక్ వ్యాపారం ప్రారంభించినట్టు వినీలా బోటిక్ యజమాని, ఫ్యాషన్ డిజైనర్ వినీలా రిచా పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ బోటిక్ డిజైనర్ కాంబో, ట్విన్నింగ్ జాట్ ఫిట్‌లకు ప్రసిద్ధి గాంచిందన్నారు. తన సొంత వ్యాపారం ప్రారంభించడానికి ముందు వినీలా ఓ సంస్థలో ఉద్యోగం చేసేవారు. కానీ వస్త్రాల డిజైన్ పట్ల తన అభిరుచిని మాత్రం అదుపు చేయలేకపోయారు. సొంతంగా వ్యాపారం ప్రారంభించడం నిజానికి కఠినమైన నిర్ణయమే అయినప్పటికీ తన భర్త ఆఫీస్ పక్కనే ఓ గ్యారేజీలో ఈ బోటిక్ ఏర్పాటు చేసినట్టు గుర్తు చేశారు. తన వ్యాపారం ప్రారంభించిన కొత్తలో ఎదుర్కొన్న అతిపెద్ద సవాల్ ఏమిటంటే సుదూరంలో ఉన్న క్లయింట్స్‌కు వారు కోరుకున్న వస్త్రాలను సమయానికి డెలివరీ చేయడం, సమయం అధికంగా తీసుకోవడం పైగా కష్టమైన ప్రక్రియ కావడంతో ఆమె వ్యాపారంపై తీవ్ర ప్రభావం పడిందని, అయితే ఉబెర్ కనెక్ట్ తరహా సేవలు తన కష్టాలను తీర్చినట్లు తెలిపారు. తన వ్యాపారం ప్రధానంగా వర్డ్ ఆఫ్ మౌత్ ద్వారానే అభివృద్ధి చెందినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ రోజు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారనీ, వ్యాపార రంగంలో కూడా మహిళలు రాణించాలని ఆమె సూచించారు.

స్వరాష్ట్రంలో మహిళలకు సాధికారత

• నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి





నవతెలంగాణ-ఓయూ

సీఎం కేసీఆర్ స్వరాష్ట్రంలో మహిళల సాధికారత, వారి ఆత్మగౌరవం కోసం పాటు పడుతున్న గొప్ప వ్యక్తి. రాష్ట్రంలో మహిళల కోసం ప్రవేశపెట్టిన పథకాలు ఏ రాష్ట్రంలో అమలు చేయడం లేదు' అని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు.

నవతెలంగాణ

నవతెలంగాణ : నగర తొలి డిప్యూటీ మేయర్ కావడం ఎలా ఫీల్ అవుతున్నారు ?

డిప్యూటీ మేయర్ : సీఎం కేసీఆర్ స్ఫూర్తితో ప్రేరణతో ఎంతో ప్రాచీన నగరానికి తొలి మహిళా డిప్యూటీ మేయర్‌గా ఉన్నాను. ఈ క్రెడిట్ అంతా సీఎం కేసీఆర్, నా భర్తదే.

నవతెలంగాణ : మహిళలకు మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు ఇవ్వడంపై మీ అభిప్రాయం?

డిప్యూటీ మేయర్ : మేయర్, డిప్యూటీ మేయర్‌గా ఇద్దరు మహిళలకు అవకాశం ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కింది. ఇది మహిళలకు సీఎం ఇస్తున్న ప్రోత్సాహం.

నవతెలంగాణ : సీఎం కేసీఆర్ మహిళలకు ఎలాంటి ప్రాధాన్యత ఇస్తున్నారు?

డిప్యూటీ మేయర్ : నగరంలో ఆశా వర్కర్స్ వేతనాలు పెంచాం. వారికి సెల్ ఫోన్స్ అందజేశాం. రాష్ట్రంలో మహిళల భద్రత, సంరక్షణకు పెద్దపీట వేశాం. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ డ్వాక్రా మహిళలకు ఉపాధి పథకాలు, గర్భిణులకు కిట్, న్యూట్రిషన్ కిట్ ఇస్తున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ప్రత్యేకంగా చోటు కల్పించారు. మెట్రోరైలులో కూడా ప్రత్యేకంగా మహిళలకు బోగీలు కేటాయించడానికి సీఎం దృష్టికి తీసుకెళ్లాం.

నవతెలంగాణ : మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఏం చెబుతారు?

డిప్యూటీ మేయర్ : ఈ నెల 8 నుంచి 14వ తేదీ వరకు నగరంలోని అన్ని డివిజన్ల పరిధిలో జీహెచ్ఎంసీ ఆశా వర్కర్స్, శానిటేషన్ సిబ్బంది, మహిళా ఉద్యోగులు, సిబ్బంది కోసం ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నాం.

సైన్స్ రంగంలో మహిళల పాత్ర పెరిగింది

• ఓయూ లేడీస్ హాస్టల్ డైరెక్టర్ డా.పిట్లా హిమబిందు





నవతెలంగాణ-ఓయూ

15 ఏండ్లకే పెండ్లయినా మొక్కవోని సంకల్పంతో ఉన్నత విద్య, పరిశోధనల్లో రాణిస్తూ నేటి ఎంతో మంది గ్రామీణ విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారు ఓయూ లేడీస్ హాస్టల్ డైరెక్టర్ డా. పిట్లా హిమబిందు. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నవతెలంగాణకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను పంచుకున్నారు.

నవతెలంగాణ : సైన్సు రంగంలో మహిళలు ఎంత వరకు రాణిస్తున్నారు?

హిమబిందు : ఇంతకు ముందు కంటే ఈ పదేండ్లలో బాగానే రాణిస్తున్నారు. ప్రభుత్వం కూడా ఎన్నో పథకాల్లో వారికి ఆర్థిక సాయం అందిస్తూ పరిశోధనల్లో ముందుకెళ్లడానికి ప్రోత్సహకాలు ఇస్తోంది. అయినప్పటికీ ఇంకా ఎక్కువగా వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. ఈ రోజుకి కూడా పేరున్న శాస్త్రవేత్తల పేర్లు చెప్పమంటే ఎవరు కూడా మొదటగా ఒక భారతీయ మహిళ పేరు చెప్పలేదు. వారికి తగిన గుర్తింపు కుడా లేదు. ఆడవారు పరిశోధనల్లో కూడా అగ్రగామిగా ఉండగలరు అనే నమ్మకం సమాజంలో రావాలి. అప్పుడే మహిళలకు ఉన్నత విద్య లభిస్తుంది.

నవతెలంగాణ : సైన్స్ టీచర్‌గా విద్యార్థులకు మీరు ఇచ్చే సలహా ఏంటి?

హిమబిందు : విజ్ఞానం అనేది అందరికీ అందుబాటులోకి రావాలి. అది జరగాలంటే ప్రతి విద్యార్థి నిబద్ధతతో విషయ పరిజ్ఞానం పెంచుకుని తిరిగి తన సమాజంలో, ఊరిలో నలుగురికి ఆ జ్ఞానాన్ని పంచాలి. చదువు కేవలం డిగ్రీ కోసం కాకుండా జ్ఞానార్జన కోసం వినియోగించాలి.

నవతెలంగాణ : లేడీస్ హాస్టల్ అభివృద్ధిలో మీ పాత్ర ఏంటి?

హిమబిందు : యూనివర్సిటీలో ఆడపిల్లల సంఖ్య గణనీయంగా పెరిగింది. హాస్టల్‌లో చేరే వారి సంఖ్య కూడా పెరిగింది. సుమారు 3వేల మంది విద్యార్థినులు ఇప్పుడు మా హాస్టల్‌లో ఉన్నారు. నేను బాధ్యతలు చేపట్టినప్పటి నాటి నుంచి పరిశుభ్రత, ఆహార నాణ్యతకి పెద్ద పీట వేశాను. ఎల్లప్పుడు విద్యార్థినులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వీలైంత మేరకు త్వరితగతిన పరిష్కరిస్తూ వస్తున్నాను. గతేడాది నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాం.

నవతెలంగాణ : మహిళల అభివృద్ధిలో విద్య పాత్ర ఏంటి?

హిమబిందు : విద్య పరతి ఒక్కరికి అవసరమే. ప్రభుత్వ ఉద్యోగం చేయకపోయినా, ప్రతి ఒక్కరికీ చదువు అవసరమే. మహిళలు భావి తరాలను తీర్చిదిద్దే పనిలో ముందు వరుసలో ఉంటారు. పల్లెటూరైనా, సిటీ అయినా ఎక్కడి వారైన చదువుకోవాలి. విద్య జ్ఞానాన్ని, ధైర్యాన్ని పెంచుతుంది. ధైర్యమే గెలుపునకు మార్గం.



విద్యతో ప్రగతి, అభివృద్ధి

నవతెలంగాణ-ఓయూ

ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న టెక్నాలజీలో భాగంగా విద్య ఉంటేనే ప్రగతితో పాటు అభివృద్ధి ఉంటుందని ఐఎస్ఓ విద్యా సంస్థల చైర్మన్ టి.ఎన్.వెంకటస్వామి పేర్కొన్నారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. హై స్కూల్ చదువు పూర్తి చేసుకుని కళాశాలకు రాగానే విద్యార్థుల మైండ్ సెట్ మారుతుందని, అలా కాకుండా ఏకాగ్రతతో చదువుకోవాలనీ, చదువే ఆయుధమని సూచించారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీలోనిమెక్‌స్టర్ ఆడిటోరియంలో ఐఎస్ఓ విద్యాసంస్థల వార్షికోత్స వేడుకల్లో ఆయన డైరెక్టర్ వినోదతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల స్పోర్ట్స్ డేని పురస్కరించుకుని నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. అనంతరం వినోద వెంకటస్వామి మాట్లాడుతూ జీవితంలో విద్యది చాలా ముఖ్యమైన పాత్ర అన్నారు. మనతోపాటు సమాజం అభివృద్ధి చెందాలంటే విద్యతోనే సాధ్యం అన్నారు. ప్రతి ఒక్కరూ సమయాన్ని వెచ్చించి చదువుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు ఆటలు పాటలు, నృత్యాలు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డీన్ మనోహర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చక్రపాణి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రదీప, అడ్మిన్ ఆఫీసర్ పద్మ, ఫ్యాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు.





మహిళలకు అందాల పోటీలు కాదు నాలెడ్జి పోటీలు నిర్వహించాలి

- కాలేజ్ ఆఫ్ టీచర్స్ ఎడ్యుకేషన్ చైర్‌పర్సన్, మాజీ ఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్ ప్రొ.ఎం.సులోచన

నవతెలంగాణ-ఓయూ

'మహిళలకు అందాల పోటీలు బాధాకరం. నాలెడ్జ్ పోటీలు నిర్వహించాలి. పిల్లల పెంపకంపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి. స్త్రీ విద్యతోనే సమాజ వికాసం. దుర్గాబాయి దేశముఖ్ స్ఫూర్తితో స్త్రీ విద్యా వికాసానికి నిత్య కృషి' అవసరం' అని కాలేజ్ ఆఫ్ టీచర్స్ ఎడ్యుకేషన్ చైర్‌పర్సన్, మాజీ ఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్ ప్రొ.ఎం.సులోచన అన్నారు.

నవతెలంగాణ : నేటి మహిళలకు మీరు ఇచ్చే సలహాలు, సూచనలు?

సులోచన : తనకు తాను అభివృద్ధి చేసుకుంటూ, ఇతర మహిళల అభ్యున్నతికి తోడ్పాటు ఇవ్వాలి. మన అభివృద్ధి కుటుంబం, కుటుంబ అభివృద్ధి దేశాభివృద్ధి.

నవతెలంగాణ : స్త్రీల అందాల పోటీలపై మీ అభిప్రాయం ఏంటి ?

సులోచన : ఇది బాధాకరం. అందాల పోటీల స్థానంలో స్త్రీలకు నాలెడ్జ్ పోటీలు ఎంతో అవసరం. చివరికి స్కూల్స్ బాలల అందాల పోటీలు రావడం బాధాకరం, బ్యూటీ పాలర్లర్స్‌తో స్త్రీ సహజ సిద్ధమైన అందాన్ని కోల్పోతుంది.

నవతెలంగాణ : నేటి తల్లిదండ్రులకు పిల్లల పెంపకంలో మీ ఉద్దేశ్యం?

సులోచన : తల్లిదండ్రులు ఆడా, మగ బిడ్డలను సమానంగా పెంచాలి. ఇక్కడ తారతమ్యం ఉండరాదు. మన సంప్రదాయలను, సాంస్కృతి, పెద్దల్ని గౌరవించేలా పెంపకం ఉండాలి. పిల్లలు కూడా ఇంట్లో పెద్దలను, అంటీ, అంకుల్, ఒసే, ఇలాంటి పదజాలంతో కాకుండా వరుసలో ఆప్యాయంగా పిలిచేలా ఉండాలి. నేటి సమాజంలో ఇలాంటి పిలువు కరువైంది.

నవతెలంగాణ : ఆడా, మగ ఇద్దరి మధ్య వ్యత్యాసంలో మీ అభిప్రాయం?

సులోచన : ఇద్దరూ సమానమే అని చెప్పాలి. ఆడ పిల్లలు పుడితే తల్లిని బాధ్యురాలిని చేయడం హాస్యాస్పదం. దంపతుల కలయికతోనే పిల్లులు పుట్టేది. పెండ్లికి 18 ఏండ్లుగా నిర్ణయించారు, కానీ పిల్లలను కనటానికి కనీస వయస్సు, అర్హతలేమీ లేదు. దానికి కూడా స్త్రీకి మానసిక పరిఫక్వత కావాలని నా అభిప్రాయం. స్వయంగా అత్త కూడా స్త్రీ అయి ఉండి అమ్మాయి పుడితె ఆమెను నిందించటం, విడాకులు ఇవ్వడం లాంటివి బాధాకరం.

నవతెలంగాణ : కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో అందిస్తున్న కోర్సులు ఏంటి?

సులోచన : శిశు విద్య నుంచి పీజీ వరకు కోర్సులు విభిన్నమైన వయస్సు ఉన్నవారికి కావాల్సిన కోర్సులు నిర్వహిస్తున్నాం. వినికిడి సమస్యలు ఉన్నవారికి ఎలా విద్యా బోధన చేయాలో అలాంటి కోర్సును సైతం నేర్పిస్తున్నాం. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ ఫర్ హియరింగ్ ఇన్ ఇంపైర్డ్ కోర్సును, పూర్వ ప్రాథమిక విద్యను బోధించటానికి ఒక కోర్సును రన్ చేస్తున్నాం. ఇంకా పలు సర్టిఫికెట్స్ కోర్సులతో పాటుగా 8 ఏండ్లలోపు పిల్లలకు బోధించే 3 నెలల సర్టిఫికేట్ కోర్సు, ఏడాది పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా కోర్సులు ఉన్నాయి.

త్రిబుల్ సీ ముందు జరుగుతున్న పనుల్లో అపశృతి

• గేటు మీద పడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్రంలో నేరాల నివారణ కోసం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బంజారాహిల్స్‌లోని రోడ్డు నెంబర్ 12లో ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్ (సీసీసీ) వద్ద జరుగుతున్న గేట్ల నిర్మాణ పనుల్లో అపశృతి చోటు చేసుకుంది. కమాండ్ కంట్రోల్ సెంటర్ ముందు భారీ కడీలతో ఇనుప గేట్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. శ్రీ సాయి ఇండస్ట్రీస్ సంస్థ ఈ పనులు నిర్వహిస్తుండగా మంగళవారం పనులను పరిశీలించేందుకు వచ్చిన ఆ సంస్థ ప్రొప్రైటర్, కాంట్రాక్టర్ సుధాకర్‌పై ప్రమాదవశాత్తు గేటు పడింది. దీంతో తలకు తీవ్ర గాయలైన సుధాకర్‌ను సమీపంలోని సిటీ న్యూరో హాస్పిటల్‌కు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయినట్టు నిర్ధారించారు. పోలీసులు సుధాకర్ మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. బంజారాహిల్స్ పోలీసులు కేసు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సీనియర్ పాత్రికేయుడు రాజేశ్వర్ రావుకు లోక్ దళ్ నివాళి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

సీనియర్ పాత్రికేయులు చెన్నమనేని రాజేశ్వర్‌రావు మృతి పట్ల భారత జాతీయ లోక్ దళ్ పార్టీ జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియా రంగానికి రాజేశ్వర్‌రావు అందించిన సేవలను గుర్తు చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. దశబ్దాల పాటు వివిధ పత్రికల్లో తనదైన శైలిలో రచనల ద్వారా ఎందరికో మార్గదర్శకం అయ్యారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నేదురుమల్లి జనార్దన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చెన్నమనేని రాజేశ్వర్ రావు ఆయనకు ప్రెస్ అడ్వైజర్‌గా పని చేశారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ బోర్డు (ఏపీఎస్‌ఈబీ)కి ఆయన సలహాదారులుగా వ్యవహరించారన్నారు. దీర్ఘకాలం ఆంధ్ర పత్రికలో రిపోర్టర్‌గా పని చేసిన రాజేశ్వర్‌రావు ఆ తర్వాత ఢిల్లీలో ఇండియన్ ఎక్స్ ప్రెస్, దక్కన్ క్రానికల్ పత్రికలకు పని చేశారన్నారు. మన తెలంగాణ పత్రికకు ఒంబుడ్స్ మన్‌గానూ, హెచ్‌ఎంటీవీ సలహాదారులుగానూ ఆయన పని చేశారని గుర్తు చేశారు.

సమైక్య జీవన పోరాట స్ఫూర్తి మార్చి 8

• సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్.వినయ్ కుమార్
• స్త్రీ పురుష సమానత్వం పై లఘు చిత్ర ప్రదర్శన



నవతెలంగాణ-హైదరాబాద్

శ్రమలో పుట్టి, శ్రమలో పెరిగి సమైక్య జీవన సౌందర్యంతో బతికే మహిళాభివృద్ధి, పోరాట దినమే మార్చి 8 అని సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్.వినయ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టిపిఎస్ కే షార్ట్ ఫిలిం గ్రూప్ దాశరది థియేటర్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మూడు లఘు చిత్రాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎస్.వినయ్ కుమార్ మాట్లాడుతూ స్త్రీ పురుష సమానత్వాన్ని అన్ని రంగాల్లో సమభాగస్వామ్యాన్ని కోరుకుంటూ.. తీసిన సినిమాలు మహిళా లోకానికి మకుటాయమానమనీ, అద్భుత సందేశం అన్నారు. సమాజంలో పాతుకుపోయిన సామాజిక అంతరాలను పాలకులు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలను ఎండగట్టిన తీరు ప్రశంసనీయమన్నారు. టిపిఎస్‌కే నాయకులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈరోజు ప్రదర్శించిన " నేటి మహిళ" "పశువు" ప్రతి చెల్లి ప్రతి అక్క పోలీస్ ఆఫీసర్, ఈ చిత్రాలు మహిళా జీవితాలకు దర్పణం ఇలాంటి లాంటిదనీ, ఈ చిత్రాలను మహిళలోకం ప్రోత్సహించాలని సందేశాత్మక చిత్రాలు సమాజంలో పురుషాధిక్యతను తుడిచివేస్తాయని చెప్పారు. "వరకట్నంతో.. నీ మెడలో వేసిన తాళి కాదు.. అది ఎగతాళి.. నీ నుదుట దిద్దింది తిలకం కాదు.. చిత్రహింసలకు చిహ్నమైన రక్తపు బొట్టు.. నీ కాలికి తొడిగింది మెట్టె కాదు నీ ప్రగతి పై వేటువేసే సమ్మెట" అన్న డైలాగులు ఎందరినో ఆలోచింపజేశాయన్నారు. షార్ట్ ఫిలిం గ్రూప్ టీం నాయకులు బి డి ఎల్ సత్యనారాయణ " నేటి మహిళా" అనే చిత్రంలో నటుడు, నిర్మాత మాట్లాడుతూ మనలో ప్రతి ఒక్కరికీ భద్రత లేనప్పుడు ఎవరికి భద్రత ఉండదనే.. సత్యాన్ని మనం మర్చిపోకూడదనీ, ప్రజల పట్ల ప్రేమ, మానవతా, సమిష్టితత్వం, రుజువర్తన స్వార్థ రహిత్యం, పని పట్ల శ్రద్ధ, ఇవే నూతన మానవుని లక్షణాలు భవిష్యత్ లక్ష్యంగా లఘు చిత్ర నిర్మాణాలు జరగాలన్నారు. నిస్సారపు, నిర్జీవపు సమాజాన్ని వెనక్కి నడిపే సినిమాలు మనకొద్దనీ, మనిషే కేంద్రంగా..శ్రమే గీటురాయిగా సినిమాలు రావాలనీ, అలాంటి సినిమాలను టిపిఎస్కే, సుందరయ్య విజ్ఞాన కేంద్రం నిరంతరం చిత్ర ప్రదర్శన కేంద్రంగా ఉంటుందని సందేశంతో పాటు హామీనిచ్చారు. చిత్ర దర్శకులు పీ.మోహన్ రామ్ ప్రసాద్, నిర్మాత దుర్గాప్రసాద్ నేటి మహిళా నటీనటులు శ్రీదేవి బీడీఎల్ సత్యనారాయణ నటులు వైవిఆర్ ఆచార్యులు దర్శకుడు రఘు రామచంద్ర రచయిత నిర్మాత విజయ్ కుమార్ పశువు సినిమా యూనిట్‌కు సంబంధించిన శరణ్య, స్రవంతి, రామస్వామి మహేష్ బోయ ఉత్తమ నటి: శరణ్యను, స్రవంతిలను దాశరథి థియేటర్ నిర్వహణ కమిటీ ఎస్.వినయ్ కుమార్ భూపతి వెంకటేశ్వర్లు సత్కరించింది ప్రతి చెల్లి అక్క ఒక పోలీస్ ఆఫీసర్ అనే లఘు చిత్ర నటులు నిర్మాత రాజనాల సత్యం సుజావతి, సుశీల దూది పాల్గొని ఇలాంటి సినిమాలకు అండగా మద్దతుగా ప్రోత్సాకంగా మేము ఉంటామని ప్రకటించారు.

సంస్కృతి, సంప్రదాయాలను చాటిచేప్పేవే పండుగలు



• రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-అడిక్‌మెట్

మన సంస్కృతి, సాంప్రదాయాలను చాటిచేప్పేవే మన పండుగలు అని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం ఇందిరా పార్కులో నిర్వహించిన హెూలీ వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా మాట్లాడారు. భారతదేశంలోనే మనం జరుపుకునే పండుగలు ఎంతో గొప్పవన్నారు. ప్రతి పండుగ నిర్వహణకు ఒక ప్రత్యేక విశిష్టత ఉంటుందన్నారు. అందులో హెూలీ కూడా ఒకటి అన్నారు. హెూలీ వేడుకలను ప్రతి ఏడాదీ దేశం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకోవడం సంతోషకరం అన్నారు. మనం జరుపుకునే పండుగలు, ఆచారాల గురించి నేటి తరం యువతలో చాలా మందికి తెలియదనీ, తల్లిదండ్రులు తమ పిల్లలకు తమ ఆచారాలు, సాంప్రదాయాల గురించి తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. విదేశీ సంస్కృతికి ఆకర్షితులై మన సంస్కృతులు, ఆచారాలను మరచిపోతున్నారనీ వాటిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ప్రతినిత్యం వేలాదిమంది వచ్చే నగరంలోనే అతిపెద్ద పార్క్‌గా ఉన్న ఇందిరా పార్కును ఎంతో అద్భుతంగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైదరాబాద్ నగరం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. పార్క్‌లో చిల్డ్రన్స్ పార్క్, స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై త్వరలోనే చర్యలు చేపట్టనున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, బీఆర్ఎస్ యువజన నాయకులు ముఠా జయసింహ, కార్పొరేటర్ రచన శ్రీ, సరస్వతి, ఉపాసకులు దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

• ది వోగ్ నారి, మొహా ఇండియా వ్యాపార సంస్థల చైర్మెన్ సలోని జైన్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

నేటి మహిళలు వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి ఆ రంగంలో రాణించాలని 'ది వోగ్ నారి', 'మొహా ఇండియా' వ్యాపార సంస్థల చైర్మెన్ సలోని జైన్ మహిళలకు సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఫ్యాషన్ డిజైనింగ్‌లో డిగ్రీ చేసిన ఆమె లండన్ ఫ్యాషన్ వీక్‌లో తన కలెక్షన్ ప్రదర్శించడం ద్వారా వ్యాపారంలో అన్ని అంశాలు మార్కెటింగ్, డెలివరీ, డిజైనింగ్ చూసుకుంటున్నారు. నిత్యం మారే ఫ్యాషన్ ప్రపంచంలో సవాళ్లు ఎదుర్కొంటున్నప్పటికీ ఆమె తనను తాను మెరుగుపరుచుకుంటూ నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తున్నారు. తన వినియోగదారుల సంతృప్తికి అమితమైన విలువనందించే సలోని జైన్ తన వ్యవస్థాపక ప్రయాణానికి తన కుటుంబ అండదండలు మాత్రం మర్చిపోలేదనీ, తన వ్యాపారాన్ని నిర్విరామంగా నిర్వహించడానికి ఉబెర్ కనెక్ట్ వంటి సేవలు తనకు సహాయపడ్డాయని ఆమె చెబుతున్నారు.

మహిళలు మానసికంగా ధృఢపడాలి

జీహెచ్ఎంసీ సర్కిల్-7 డిప్యూటీ కమిషనర్ అలివేలు మంగతాయారు



నవతెలంగాణ-హైదరాబాద్

'మహిళలు ఆడంబరాలు, వ్యక్తిత్వాలు కంటే ఆత్మవిశ్వాసంపై ఎక్కువ శ్రద్ధ వహించాలి. మహిళలు పురుషులతో సమానం. ఎక్కువ తక్కువ మాటలు రాకూడదు. అన్నిటిలో రాణిస్తున్నారు. ఒడిదుడుకులు ఉంటాయి. వాటిని అధిగమించి నిలబడినప్పుడే విజయం' అని జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ సంతోష్ నగర్ సర్కిల్ - 7 డిప్యూటీ కమిషనర్ అలివేలు మంగ తాయారు అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు.

నవతెలంగాణ : సమాజంలో మహిళల పరిస్థితి ఎలా ఉంది?

డీసీ : మహిళలకు ప్రత్యేకత ఉంది. ప్రస్తుత కాలానికి అనుగుణంగా అందరూ రాణిస్తున్నారు. సాధికారత అవుతుంది. రక్షణ కూడా జరుగుతుంది. కానీ దాన్ని చూస్తూ కాకుండా అధిగమించుకునేలా ముందుకెళ్లాలి.

నవతెలంగాణ : మహిళల చదువు, ఉద్యోగాల్లో ఎలా ఉంది?

డీసీ : మహిళల చదువు ప్రస్తుతం బాగా పెరిగింది. సమాజంలో కూడా గుర్తింపు ఉన్నప్పటికీ సానుకూలమే కాకుండా ప్రతికూల ధోరణులు కూడా లేకపోలేదు. కానీ ప్రతి ఒక్కరికీ చదువు అందించే దిశగా తల్లిదండ్రులు కూడా చూస్తున్నారు. చదువుకోలేని స్థితిలో ఉన్న వారికి సహకరించడం మంచిది. మన వంతుగా మానవ దృక్పథంతో ప్రోత్సహించడానికి కృషి చేయాల్సిన అవసరం ఉంది.

నవతెలంగాణ : ఆయా రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు? వారు ఎలా ఉండాలి?

డీసీ : ప్రస్తుతం అన్ని రంగాల్లోనూ మహిళలు రాణిస్తున్నారు. కానీ ఏదో ఓ వైపు చిన్న చూపు తప్పడం లేదు. వారు మోర్ ఎమోషనల్‌తో స్ట్రెంతెన్ కావాలి ఇంట్లో కాని బయటకాని జాగ్రత్తగా సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌ను పెంచుకోవాలి. అలా నిలబడినప్పుడు ఇతరులు కూడా రాబోతున్న తరానికి కూడా మాదిరిగా ఉంటుందని ఆలోచన. ఓ పక్క మహిళలు అన్ని కల్పిస్తున్నట్టు ఉంటున్నప్పటికీ వెనుకబడిన వారిని ప్రోత్సహించాలి.

నవతెలంగాణ : సామాజికంగా, కుటుంబ పరంగా ప్రోత్సాహం ఎలా ఉంది? ఎలా ఉంటే బాగుంటుంది అనుకుంటున్నారు?

డీసీ : ఒకప్పుడు లెబానోన్, జోర్డాన్, అరేబియన్ మిడిల్ వంటి ప్రాంతాల్లో ఆడపిల్ల పుట్టగానే నోట్లో వడ్ల గింజ వేసి చంపేవారు. మన దగ్గర అలా లేదు. చాలా మార్పులు వచ్చాయి. సామాజికంగా కుటుంబపరంగా ప్రోత్సాహం ఉంది. అదే క్రమంలో అనుమతించదగ్గ స్వేచ్ఛను ఇస్తూ వారి ఉద్దేశాలకు అనుగుణంగా మనం ప్రోత్సహిస్తే వాళ్లు రాణించగలుగుతారు. వాటిలో చాలా వరకు అన్ని కుటుంబాలు ప్రోత్సహించడం లేకపోవడంతో కూడా వెనుకబాటు ఉంది. ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరికీ ఉన్నత చదువు చదివి బాధ్యతగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఉంటుంది. వాటిని గుర్తించి ప్రోత్సహిస్తే బాగుంటుంది.

నవతెలంగాణ : మీరు ఈ స్థాయికి చేరుకోవడం.. ఇతరులకు ఏమైనా సూచన?

డీసీ : సమస్యలు తప్పవు. వాటిని చూస్తూ ఉండే దాని కంటే మనం ఎలా ముందుకు వెళ్తాం అనే దిశగా ఆలోచన చేస్తూ నిలబడాలి. ప్రతి పనుల్లో ఇబ్బందులు తప్పవు. వాటిని అధిగమించి సాధించి నిలబడినప్పుడు సార్థకత. ఆత్మవిశ్వాసం ఎక్కువ శ్రద్ధ వహించాలి. మానసికంగా దృఢపడాలి.

నవతెలంగాణ : కుటుంబం, సమాజం నుంచి మహిళలకు ఎలాంటి సహకారం ఉండాలి?

డీసీ : ఆడవాళ్లు అవసరానికి మించి శ్రమిస్తారు. ఇంట్లో పనులు, ఉద్యోగులు చేసే వాళ్ళు ఉద్యోగాల్లో బయట పనులు చేశారు బయట పనుల్లో ఉంటూ శరీరాన్ని నిర్లక్ష్యం చేయవద్దు. శరీరానికి ఆరోగ్యం కాపాడుకోవడం ప్రధానం ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం చూసుకోవాలి. సమాజం స్త్రీల్లో వారి శక్తిని గుర్తించాలి. మానవ దృక్పథం కలిగి ప్రోత్సహిస్తే దీనిలో తక్కువ కాదు. అసాధ్యమైనది ఏదీ లేదు.

నవతెలంగాణ : విద్యార్థులకు మీ సూచన?

డీసీ : విద్యార్థినులు విద్యలో రాణించాలి. భవిష్యత్తు ప్రణాళికలకు విద్య స్ట్రెంతెన్ పెంచుకోవాలి. కాలేజీల్లో ప్రస్తుతం ఎదుర్కొంటున్న పరిణా మాలు అనుభవాలుగా మలుచుకుని భవిష్యత్తును అధిగ^మించుకోవాలి. అంతే తప్ప చిన్న చిన్న వాటిపై ఏమో నిర్ణయాలు తీసుకుంటూ ప్రాణాల మీదికి కోల్పోవడం మంచి నిర్ణయాలు సరైనది కాదు. భవిష్యత్ తరానికి మ నం మాదిరి కరంగా వారిని అధిగమించి నిలబడినప్పుడే సార్థకత.

'ఆయుష్మాన్ భారత్'ను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన ఆయుష్మాన్ భారత్ ఉచిత ఆరోగ్య బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జంబాగ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కే రామకష్ణ అన్నారు. మంగళవారం జాంబాగ్‌లో అయన మాట్లాడుతూ ఈ పథకంతో ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల వరకు ఉచిత బీమా సౌకర్యం ఉంటుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అందరికీ వర్తిస్తుందని తెలిపారు.

పురుషాధిపత్యాన్ని, దోపిడీ వర్గ సమాజాన్ని స్థిరీకరించే మనువాదాన్ని తిప్పికొడదాం



నవతెలంగాణ-అడిక్‌మెట్

పురుషాధిపత్యాన్ని, దోపిడీవర్గ సమాజాన్ని స్థిరీకరించే మనువాదాన్ని తిప్పికొడదాం అని పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కావేరి పిలుపునిచ్చారు. మంగళవారం ప్రగతిశీల మహిళా సంఘం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు జి.అనసూయ అధ్యక్షతన విద్యానగర్ మార్క్స్ భవన్ లో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా సభను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జి.ఝాన్సీ మాట్లాడుతూ మహిళల హక్కుల పైన గతంలో ఎన్నడూ లేనంతగా దాడులు కొనసాగుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో కుల, వర్గ, మత వివక్షతను పెంచుతున్నాయన్నారు. ఒక్క మహిళలపైనే కాకుండా దళితులు, మైనార్టీలపై దాడులకు ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదన్నారు. నిత్యా వసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. ఉపాధి అవకాశాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా పెరగలేదన్నారు. ప్రజా సమస్యలను తీర్చలేని ప్రభుత్వాలు ప్రజల మధ్య విభేదాలను సృష్టిస్తూ విడగొడుతున్నారన్నారు. మనుధర్మ శాస్త్ర పునరుద్ధరణకు పూనుకుంటూ స్త్రీలను పురుషాధిపత్యానికి బలి చేస్తుందనీ, కేంద్ర ప్రభుత్వ ఫాసిస్ట్ పాలనకు వ్యతిరేకంగా ప్రజాస్వామిక అవకాశాలను రక్షించుకునే పోరాటాలను బలోపేతం చేయడానికి మార్చి 8 పోరాటాల నుంచి స్ఫూర్తిని పొందాలన్నారు. కార్యక్రమంలో ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కావేరి తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత శాంతి, సంఘీభావ సంఘం జాతీయ అధ్యక్షులుగా డాక్టర్ దిడ్డి సుధాకర్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

యుద్ధానికి వ్యతిరేకంగా శాంతి, భద్రత, మానవ హక్కులను కాపాడటం కోసం అంతర్జాతీయ సమాజాన్ని ఏకం చేసి ఉద్యమాలు నిర్మిస్తామని అఖిల భారత శాంతి, సంఘీభావ సంఘం నూతనంగా ఎన్నికైన జాతీయ అధ్యక్షులు డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన డాక్టర్ దిడ్డి సుధాకర్ అఖిల భారత శాంతి, సంఘీభావ సంఘంలో క్రియాశీలక కార్యకర్తగా పని చేస్తూ యుద్ధాలకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా, శాంతిని కాపాడుటకై జరిగిన అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు. ఇటీవలే మూడు రోజుల పాటు చండీగఢ్ నగరంలో జరిగిన అఖిల భారత శాంతి, సంఘీభావ సంఘం జాతీయ మహా సభలలో సంఘం జాతీయ అధ్యక్షులుగా డాక్టర్ దిడ్డి సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. దిడ్డి సుధాకర్ తో పాటు పల్లబ్ సేన్ గుప్తా, నీలోత్పల్ బసు జాతీయ అధ్యక్ష వర్గంగా, అరుణ్ కుమార్, హరిచంద్ సింగ్ బట్‌లు జాతీయ ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైయ్యారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఐపీసో రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. యుద్ధాలు, ఉగ్రవాదం, తీవ్రవాదం, మతోన్మాదం అత్యంత ప్రమాదకరమైనవనీ, విధ్వంసకరమైనవన్నారు. జాతి సంఘర్షణ, జాతి హింస, జాతి యుద్ధాలు, అనేక కోణాల్లో తీవ్రవాదం, నయా వలసవాదం, ఆధిపత్యం వంటివి ప్రపంచంలో శాంతికి, భద్రతకు పెద్ద అవరోధాలుగా పని చేస్తూనే ఉన్నాయని తెలిపారు. ప్రజలందరి మానవ హక్కుల పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ, అంతర్జాతీయ సమాజం ఏకీకరణకు సంబంధించిన ఆవశ్యకతపై తమ దృష్టిని కేంద్రీకరించడం ప్రారంభిస్తామన్నారు. ప్రపంచ ప్రజల సర్వతోముఖమైన సుస్థిర అభివృద్ధిని సురక్షితమైన దృక్పథంతో అంతర్జాతీయ సంబంధాల శాంతియుత, సహకార, సామరస్యపూర్వకమైన వాతావరణం సృష్టించడానికి ఈ ఐపీసో జాతీయ మహా సభలు శ్రీకారం చుట్టాయని పేర్కొన్నారు. భారతదేశంలో హింసతో మెజారిటీ గుర్తింపును సృష్టించడంలో మితవాద శక్తులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయనీ, దేశంలో జాతి, కులం, మతం, లింగం మొదలైన వాటి ఆధారంగా వివక్షలు, హింస పెంచుతున్నారని ఇవి దేశానికి అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. మతోన్మాదం చాలా హానికరమైనదని, దేశంలో శాంతికి, అభివృద్ధికి తీవ్ర విఘాతం కలిగిస్తుందని చెప్పారు. దేశ పౌరుల మధ్య ద్వేషం, శత్రుత్వాన్ని మితవాద శక్తులు సృష్టిస్తున్నాయని, వాటిని శాంతియుత మార్గాల ద్వారా అడ్డుకుంటామని, న్యాయం, సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఆలోచన, వ్యక్తీకరణ, నమ్మకం, విశ్వాసం, ఆరాధన స్వేచ్ఛను కల్పిస్తున్న భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని రక్షించుకుంటామని ఆయన వెల్లడించారు. హరిచంద్ సింగ్ బట్ చండీగఢ్ డిక్లరేషన్ ప్రవేశపెట్టారని, దీంతో పాటు యుక్రెయిన్ యుద్ధం, క్యూబా, పాలస్తీనాలపై పలు తీర్మానాలను మహా సభ ఆమోదించిందని డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు.

183 రోజులు పని దొరకని పరిస్థితుల్లో జీవిస్తున్నాం

• తెలంగాణ శ్రామిక మహిళా ఫోరం (ఏఐటీయూసీ) రాష్ట్ర కన్వీనర్, సీపీఐ సీనియర్ నాయకురాలు పి.ప్రేమ్ పావని



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

భారతదేశ జనాభాలో మహిళలు 48.5 శాతం. భారత శ్రామిక శక్తిలో 56 కోట్లలో మహిళా శ్రామికులు 17 కోట్ల మంది మొత్తం శ్రామిక శక్తిలో ఏ చట్టాలు వర్తించని 16 కోట్ల మందికి ఏడాదికి 183 రోజులు పని దొరకని పరిస్థితుల్లో జీవిస్తున్నారని తెలంగాణ శ్రామిక మహిళా ఫోరం (ఏఐటీయూసీ) రాష్ట్ర కన్వీనర్, సీపీఐ సీనియర్ నాయకురాలు పి.ప్రేమ్ పావని ఆందోళన వ్యక్తం చేశారు. 113వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రధాన సమేత శక్తిగా ఉన్న 40 కోట్లలో కేవలం 25 శాతం మంది మాత్రమే మహిళా శ్రామికులు ఏ చట్టాలు వర్తించని 87.3 శాతం గ్రామీణ మహిళా కార్మికులు వీరు పొలంలో సేద్యం చేయడంతోపాటు వ్యవసాయ కూలీలుగా పని చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనులు లేని కారణంగా పట్టణాలకు వలస వచ్చిన మహిళలు అసంఘటిత కార్మికులుగా నిర్మాణ రంగంలో గృహ కార్మికులుగా, కుటీర పరిశ్రమల్లో చిరు వ్యాపారాలుగా వివిధ రకాల జీవనోపాధిని కల్పించుకుంటూ జీవిస్తున్నారని ఆమె చెప్పారు. కరోనా మహమ్మారి కారణంగా పట్టణ, గ్రామీణ మహిళా కార్మికుల స్థితిగతుల్లో ఘననీయమైన మార్పులు చోటు చేసుకున్నాయనీ, ఉపాధి కోల్పోవడం, నిరుద్యోగం, పేదరికం వీరిని వెంటాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి చేయూతని వ్వకపోగా నిత్యావసర ధరల పెరుగుదల, పెట్రోల్, డీజిల్ రేట్ల పెంపుదల తాజాగా పెంచిన వంట గ్యాస్, వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధర పెరుగుదల మహిళల జీవితాల్లో తీవ్ర అలజడిని సృష్టించిందని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక బడ్జెట్ లో అన్ని సంక్షేమ పథకాలకు బడ్జెట్ కేటాయింపులు కుదించడం వల్ల పేద, మధ్య తరగతి కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు. ప్రజలకు కావాల్సిన విద్య, వైద్యం, ఆరోగ్యం, పౌష్టికాహారం పొందటం ఎండుబావి అయిందని విమర్శించారు. 2030 నాటికి సుస్థిర అభి వృద్ధి లక్ష్యాలను చేరుకోవడంలో భారతదేశం కనిపించ^నంత దూరంలో ఉందనీ, మోడీ ప్రభుత్వం మాత్రం ప్రపంచం మనదేశం వైపు చూస్తుందనీ, ఆర్భాటాలు ప్రకటించడం హాస్యాస్పదం అన్నారు. మహిళలు, బాలికలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. దేశంలో మహిళలకు భద్రత, రక్షణ కరువైందనీ, రాబోయే రోజుల్లో మహిళల స్థితిగతుల్లో మార్పు కోసం పాలకుల ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై అనునిత్యం పోరాడాల్సిన అవసరం ఉందని సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రభుత్వాలు వేడుకగా కాకుండా మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాధికారత దిశగా చర్యలు చేపట్టే విధంగా ఒత్తిడి పెంచేందుకు మహిళ లోకం పోరాటాలు చేపట్టాలని ఆమె సూచించారు.




చిక్కడపల్లి పరిధిలోని బాగ్‌లింగం పల్లిలో ఉన్న అచ్చయ్యనగర్‌లో హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, మహిళలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ సంబురాలు జరుపుకున్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

మార్కెటింగ్‌ను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న కోరుపోలు నిఖిత

• ఏఎస్‌బీఎల్ సేల్స్ అండ్ మార్కెటింగ్ డైరెక్టర్ కోరుపోలు నిఖిత



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

వినియోగదారులను ఎదుర్కొంటూనే అమ్మకాలు, మార్కెటింగ్‌ను పెంపొందించే కార్యక్రమాలను నడిపించడంలో ఏఎస్‌బీఎల్ సేల్స్ అండ్ మార్కెటింగ్ డైరెక్టర్ కోరుపోలు నిఖిత అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రాథమిక స్థాయి నుంచి బ్రాండ్‌ను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన ఆమె ఏఎస్‌బీఎల్ ప్రాజెక్టులు ఎన్నింటికో విజయవంతంగా నేతృత్వం వహిస్తున్నారు. అంతేకాకుండా ఏఎస్‌బీఎల్, ఆరోగ్యవంతమైన వృద్ధిని నమోదు చేయడంలోనూ కీలకంగా వ్యవహరించారు. విక్రయాలకు ముందు దశ, అమ్మకం తర్వాత సమగ్రమైన విధానంలో కమ్యూనికేషన్ ఉండాలనే ఆమె మార్కెటింగ్ అనేది ఖచ్చితంగా రెండు వైపులా ఉండే కమ్యూనికేషన్ అని నమ్ముతుంటారు. ఎకనామిక్స్ ప్రధాన అంశంగా అకౌంటింగ్, ఫైనాన్స్ అంశాలుగా పుర్డ్యు యూనివర్సిటీ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఆమె, ఆ తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకమైన న్యూయార్క్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ చేశారు. పుస్తక పఠనం పట్ల అమితాసక్తి కలిగిన నిఖిత, ట్రావెలింగ్‌ను అమితంగా ఇష్టపడతారు. తమ కుటుంబ సభ్యులతో నాణ్యమైన సమయం గడపడాన్ని ఆమె అమితంగా ఇష్టపడతారు.

ఎమ్మెల్యేకు హోలీ పండుగ శుభాకాంక్షలు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు మంగళవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ని ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.



తిమ్మాయిపల్లిలో హోళీ వేడుకల్లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

పరికి చెరువును కబ్జాదారుల చెర నుంచి కాపాడండి

నవతెలంగాణ - కూకట్‌పల్లి
పరికి చెరువును కబ్జాదారుల కబంధ హస్తాల నుండి కాపాడి మిషన్ కాకతీయ పథకం ద్వారా సుందరీకరణ చేపట్టి మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దాలని పరికిచెరువు పరిరక్షణ సమితి సభ్యులు శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు ఆరికెపూడి గాంధీకి మంగళవారం వినతి పత్రంలో కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ భూదేవి హిల్స్ ఆనుకొని ఉన్న పరికిచెరువు సుమారు 50 ఎకరాలలో విస్తరించి ఉంది. పరికి చెరువులో ప్రైవేటు వ్యక్తులు ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా ఇళ్ల నిర్మాణ వ్యర్థాలను తీసుకువచ్చి చెరువు పూడ్చి కబ్జాలకు పాల్పడుతున్నారని తెలిపారు. మండల అధికారులు టిప్పర్‌లను, టాక్టర్లను గుర్తించి పోలీస్ స్టేషన్లో కేసులు బుక్ చేసినప్పటికీ కబ్జాదారుల ఆగడాలు మితిమీరుతున్నాయని గుర్తుచేశారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ దిమ్మలు కూడా కనిపించకుండా తొలగించారని పేర్కొన్నారు. ఇరిగేషన్ అధికారులు అలసత్వం కారణంగా పూర్తిగా చెరువు కనుమరుగైపోతుందని, చెరువు కాపాడాల్సిన వారే వత్తాసు పలుకుతున్నారని తెలిపారు. మండల అధికారులు అనేకసార్లు కబ్జాలకు పాల్పడిన ప్రాంతాల్లో కూల్చివేతలు కూడా చేపట్టారని, అయినా కూడా కబ్జాదారులు అమాయక ప్రజలకు అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. నిజాం నవాబులు గొలుసు కట్టు చెరువుగా పంట పొలాలకు తాగునీటికి ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా పరికిచెరువును ఏర్పాటు చేశారని స్థానికులు వినతి పత్రంలో తెలిపారు. పరికి చెరువులో గుర్రపు డెక్క పేరుకు పోయి దోమలు, ఈగలు వృద్ధి చెంది స్థానికుల కంటిమీద కొనుకు లేకుండా చేస్తున్నాయని, చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో రామకృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్, యాదగిరి, సత్యనారాయణ, సుదర్శన్, నాగేశ్వర రావు, ప్రసాద్, ధరణినగర్, చక్రధర్ నగర్, ఆల్విన్ కాలనీ, తులసి నగర్, శ్రీ తులసి నగర్, చక్రధర్ కాలనీ, శివనగర్ వాసులు ఉన్నారు.



ఆల్ ఇండియా వర్సిటీ మహిళా సాఫ్ట్ బాల్ పోటీలకు సీఎంఆర్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ - కూకట్‌పల్లి
ఈనెల 15వ తేదీ నుండి 21వ వరకు చండీగర్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ వర్సిటీ సాఫ్ట్ బాల్ మహిళల ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనే, జేఎన్టీయూ జట్టులో కండ్లకోయలోని సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ ఇంజినీరింగ్ కళాశాల నుండి, కూకట్‌పల్లి ఆల్విన్ కాలనీలో నివాసం ఉంటున్న గడ్డి రాజ్‌కుమార్ యాదవ్, సంధ్యారాణి దంపతుల ముద్దుల కూతురు గడ్డిభవ్యశ్రీ ఎంపికైనట్లుగా కళాశాల నిర్వాహకులు ప్రిన్సిపాల్ రాజిరెడ్డి అధికారికంగా ప్రకటించారు.
ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ పిల్లల్లో చదువుతోపాటు మానసిక ఉల్లాసాన్ని శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతగానో సహకరిస్తాయని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భవ్యశ్రీ తల్లిదండ్రులు తమ పాప మరింత ఉన్నతమైన స్థాయికి ఎదగాలని కోరుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. సీఎంఆర్ కళాశాల డీన్, అధ్యాపక బృందం, ఫిజికల్ డైరెక్టర్లు శ్రీధర్, యుగంధర్, తోటి మిత్రులు అభినందనలు తెలియజేశారు.



పార్టీ నాయకులకు కాసులపంటగా ప్రభుత్వ నిధులతో నిర్మాణాలు

- లుక్స్ గ్లోబల్ ఫాండేషన్ ఫౌండర్ చైర్మెన్ బిక్షపతి యాదవ్

నవతెలంగాణ-దుండిగల్
కుతుబుల్లాపూర్ నియోజక వర్గం, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలు కట్టిన పన్నులతో ప్రభుత్వ నిధులచే నిర్మించబడిన వివిధ కాలనీలోని కమ్యూనిటీ హాలులు వ్యక్తిగత ఆదాయాలు సమకూర్చే కేంద్రాలుగా మారి స్థానిక అధికార పార్టీ స్థానిక నాయకులకు తలా కొంత పంచుకుంటు అందులో కొంత మందికి కాసులపంటగా మారిందని లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మెన్ బిక్షపతి యాదవ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా నిజాంపేట్ బండారి లేఔట్‌లోని కమ్యూనిటీ హాల్ కాలనీ ప్రజల అవసరానికి పనికొస్తుందని ఉద్దేశంతో ప్రభుత్వ నిధులతో నిర్మించబడిన కమ్యూనిటీ హాల్ ఇక్కడ ఉన్న అధికార పార్టీ నాయకుల గుప్పెట్లో పెట్టుకొని కార్పొరేషన్‌కి రావలసిన ఆదాయానికి గండి కొడుతున్నారని, గతంలోనే అనేకమార్లు ఇక్కడున్న అధికారులకు, ప్రజాప్రతినిధులకు స్థానికులు విన్నవించుకున్న ఉలుకు పలుకు లేకుండా ఇక్కడున్న అధికారులు ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారని తెలిపారు. అలాగే నేటి మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు ఏర్పరచుకునే స్టాల్స్ కొరకు ఒక్కొక్క స్టాల్‌కు దాదాపు 3000 నుండి 5000 వసూలు చేస్తున్నారని, బాహాటంగానే తెలియ వస్తుంది. ఈ డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్తుందని, మరో వైపు స్థానిక పార్కులో జిమ్ పరికరాలు మరమ్మతులు చేపట్టవలసి ఉన్నా పట్టించుకునేవారు కరువయ్యారని, కమ్యూనిటీ హాల్ నిర్మించినప్పటి నుండి ఇప్పటివరకు వసూలైన డబ్బుల పైన లెక్క పత్రం ఏమాత్రం ఏమి లేదని ఎవరైనా ప్రశ్నించి అడిగితే సామాన్లు కొంటున్నామని తెలుపుచూ దబాయిస్తున్నారని, కనీసం కమ్యూనిటీ హాల్ కరెంటు బిల్లు కూడా చెల్లించకుండా వ్యవహరిస్తున్నారని, ప్రజా ప్రయోజనాల కోసం కాలనీలో నిర్మించబడిన కమ్యూనిటీ హాల్ కాలనీ ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండాలి కదా, కమ్యూనిటీ హాలు తాళాలు అధికార పార్టీ నాయకుల చేతుల్లో బంధించుకుని ఉంటే, ఇక్కడున్న కార్పొరేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం స్థానికులకు విస్మయాన్ని కలిగిస్తుందన్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ వచ్చే ఆదాయం గండిపడు తుంటే పై అధికారులు కాపాడి చర్యలు చేపట్టాలని తెలియజేస్తున్నారు.



ఘనంగా మహిళా దినోత్సవం

జీవై ఫౌండేషన్ శేరిలింగంపల్లి



నవతెలంగాణ - కూకట్‌పల్లి
బీజేపీ నాయకులు గజ్జల యోగానంద్ ఆధ్వర్యంలో క్రిస్టల్ గార్డెన్ చందానగర్ లో , అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జాతీయ నాయకురాలు డీకే అరుణ, సినీ నటి, బీజేపీ నాయకురాలు కవిత, గీత, మూర్తి, చెన్నమనేని స్రవంతిలు పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళకు జరుగుతున్న అన్యాయాలు, ఏ విధంగా వివక్షకు గురవుతున్నారు, వారిపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలపై మాట్లాడుతూ ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలకు రక్షణ కరువైందని, పలు అంశాలపై మాట్లాడటం జరిగింది. అనంతరం గజ్జల యోగానంద్ డి కే అరుణ, గీత, మూర్తి, చెన్నమనేని స్రవంతిలను శాలువా కప్పి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీణారెడ్డి, శ్యామల, కృష్ణవేణి, శిల్ప రెడ్డి, కాంచన, సుధా భవాని మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అలీప్, టీఎస్ఐఐసీ ఐలా ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



నవతెలంగాణ-దుండిగల్
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అలీప్ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఈనెల 11న శనివారం అలీప్, టీఎస్ఐఐసీ ఐలా ఆధ్వర్యంలో హోలిస్టిక్ హాస్పిటల్స్ భాగస్వామ్యంతో సీఈడీ బిల్డింగ్ నందు ఉచిత వైద్య శిబిరం (హెల్త్ క్యాంప్) ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నామని, అలీప్ సర్వీస్ సొసైటీ సెక్రెటరీ బి.కవిత రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ వైద్య శిబిరంలో కంటి పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి మొదటగా వచ్చే 500 మందికి ఉచితంగా మందుల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు కుటుంబ భారం మోస్తూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవట్లేదు అన్నారు. మహిళలు కుటుంబ భారంతో తలమునుకలై ఆరోగ్యంపై తగిన శ్రద్ధ కనబరచకపోవడం వల్ల అనేక రుగ్మతల బారిన పడుతున్నారని, అలాంటి వారి కోసం అలీఫ్‌లో ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు ఈ అవకాశాన్ని అలీఫ్ ఎంప్లాయిస్‌తోపాటు పరిసర ప్రాంత ప్రజలు తప్పక ఉపయోగించు కోవాలన్నారు.

కుమార్తె వివాహానికి మంత్రి కేటీఆర్‌ను ఆహ్వానించిన జూపల్లి సత్యనారాయణ



నవతెలంగాణ - కూకట్‌పల్లి
కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ కుమార్తె వివాహానికి శుభలేఖ అందించి మంత్రి కేటీఆర్‌ను వివాహానికి ఆహ్వానించిన జూపల్లి

ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలి

బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-దుండిగల్
కామ దహనం తరువాత రోజు కాముని పౌర్ణమిగా పిలవబడే రోజు హోళీ పండుగగా నిర్వహిస్తామని, ప్రతి ఒక్కరు రాగ ద్వేషాలు మరిచిపోయి, అసూయలన్ని మరిచిపోయి, పేద, ధనిక తేడా లేకుండా తమ ఆనందాన్ని రంగుల రూపంలో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ అందరూ ఆనందంగా ఉండాలని రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కొలను శ్రీనివాసరెడ్డి రెడ్డి నివాసంలో హోలీ పండుగ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కేఎస్ఆర్ టీం సభ్యులు సురేష్ , జంగయ్య నేతృత్వంలో కొలను శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి రంగులు చల్లి , సత్కరించి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు, శ్రీను, గోపాల్, సురేష్, నరేష్, రాజేందర్, మహేష్, కుమార్ తో పాటు ఇందిరమ్మ కాలనీ బి.శ్రీనివాస్, నరసింహ యాదవ్, ఎన్ఎంసి పరిధిలోని పలువురు మహిళలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు బంజారా సోదరి మహిళలు కెఎస్ఆర్‌కు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు మంగళవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.









- కుటుంబ సభ్యులు, చిన్నారులతో నివాసం వద్ద హోలీ వేడుకలు జరుపుకుంటున్న కార్పొరేటర్ కే.జగన్
- గాజుల రామారం డివిజన్, చిత్తారమ్మ దేవి నగర్‌లో కాలనీ వాసులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి.
- హోలీ వేడుకల్లో సంబరాలు చేస్తున్న ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు
- గాంధీ నగర్‌లో జరిగిన హోలీ పండుగ వేడుకల్లో పాల్గొన్న స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు జల్దా లక్ష్మీనాథ్, సాయి గౌడ్, జగన్, వెంకట సాయి, తిమ్మయ్య, నవీన్, విజయ్, శ్రీను,దత్తు గౌడ్

ఉల్లాసంగా, ఉత్సాహంగా హోలీ సంబరాలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకొని యువతీ, యువకులు, మహిళలు, పురుషులు, చిన్నారులు ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి రింగు బస్తీలోని కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆయన నివాసం వద్ద కుటుంబ సభ్యులు, చిన్నారులతో కలిసి సందడి చేశారు. గాజులరామారం డివిజన్ పరిధి చిత్తారమ్మ దేవినగర్‌లో టీపీసీసీ రాష్ట్ర నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి కుటుంబ సభ్యులు స్థానిక స్థానికు కాలనీవాసులు మహిళలతో హోలీ వేడుకలు జరుపుకున్నారు. జగద్గిరిగుట్ట ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు హోలీ వేడుకలు సంబరంగా జరుపుకున్నారు.

IN THE COURT OF THE HON'BLE I Addl Junior, cum XII Amm JUNIOR CIVIL JUDGE: : AT RAJENDRANAGAR
O. S. No. 832 OF 2022

BETWEEN:-
1. Rachakonda Vijayalakshmi W/o late Rachakonda Srinivas, aged about 68 years, Occ: Household
2. Rachakonda Narsing Raj S/o late Rachakonda Srinivas aged about 52 years, Occ: Pvt service
3.Rachakonda Ram Mohan S/o late Rachakonda Srinivas aged: 50 years, Occ: Pvt service
4. Rachakonda Chandra Mohan S/o late Rachakonda Srinivas aged: 44 years, Occ: Pvt Service

All are Residents of H.NO:6-1-5/2/a Bhavani Colony,Rajendranagar Mandal, Ranga Reddy district.500030
......Plaintiffs

AND

1.The mandal revenue officer Rajendranagar
2. All concerned
.....Defendant

The above case is posted to 17.03.2023, at 10-30 AM for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either on person or through an advocate, else the case will be decided exparte.

(By Order of the Court)

Sd/-
K. VENKATARAMANA
ADVOCATE
Suncity, Hyderabad
Cell: 9989988269

IN THE COURT OF THE PRL. DISTRICT JUDGE AT SURYAPET
O.S.No. 15 OF 2018

BETWEEN:
Goli Reparender Reddy ....Plaintiff
And
Goli Vijayamma & 2 Others
.....Defendants

NOTICE

To
1.Goli Vijayamma, W/o. late Goli Kovid Reddy, 60 years, Occ: House Hold, R/o: H.No.8-6-1013/E/73P, Venkataramana Colony, Road No.6, Near Gowtham Model School, Hasthinapuram, Hyderabad-74.. (D-1)
2.Goli @ Kandula Leela @ Leela Kiran, W/o: K.Narender Reddy, D/o: late G.Kovid Reddy, Age: 38 years, Occ: Private Employee, R/o: H.No.8-6-1013/E/73P, Venkataramana Colony, Road No.6, Near Gowtham Model School, Hasthinapuram, Hyderabad-74,...(D-2)

Please take notice that the above named Plaintiff filed above suit vide O.S.No.15 of 2018, for Specific Performance of Contract, against you and another before the above said Hon'ble Court. The said case is posted to 15-03-2023 for your appearance. As both of you shall appear before the above said Hon'ble Court on 15-03-2023 at 10-30 am either person or through an advocate, otherwise the matter will be heard and declared as per law.

// BY ORDER OF THE COURT //
BAGALA NARASIMHA,
Advocate, Suryapet.

IN THE COURT OF THE MACT CUM X ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT : AT : HYDERABAD,
O.P.N0.1880 OF 2022

Between:
KOTHA VENU MADHAV REDDY
....Petitioner
AND
THIRMANI YADAGIRI & OTHERS
.....Respondents

To
1.K. Vinod Kumar S/o: Kumba Satyanarayana, age: 20 years, Occ: Driver, R/o:17-2-258/A/5, Madannapet, Dailal Thota, Saidabad, Hyderabad-500059
....R....3

Whereas the above named Petitioners have filed the above O.P. against you and another for grant of compensation under the M.V. Act.

Please take notice that the above O.P. stands posted to 24-03-2023 for your appearance you are required to appear before Hon'ble Court at 10:30 am on the above date either in person or through and advocate failing which the matter will be decided exparte.

//BY ORDER OF THE COURT//

GURRAM PRABHAKAR,
Advocate
H.No.5-3-5/1/P4 & 5
Road No 1, Goutham Nagar,
Vanastalipuram, R.R. Dist,
Hyderabad-500070

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT NIZAMABAD
ARB. NO. 238 of 2022

Between:
M/s.Panduranga Chits Fund Private. Limited.. Armoor, Dist: Nizamabad. represented by it's Foreman/Director Mr..P.Linga Goud.
....Disputant
And
Sai Ganesh Motors rep by prop Nyavanandi Naveen Kumar &Others
...Opponents

To
Opp.Nos.
3. Singaram Srinivas,S/o Venkataiah, H.No.4-59/2, Post : Mamidipally, Mdl : Armoor, Dist : Nizamabad.
4. Jakka Praveen Reddy, S/o. Ganga Redd, H.No.4-5, Post: Subiryal. Mdl: Armoor, Dist : Nizamabad.

The Disputant has filed the dispute for recovery of amount and notices sent on your addresses are returned unserved.Whereas the dispute is Posted for your appearance on 29.03.2023 at 10.30 A.M. you are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of Chits /Arbitrator, Nizamabad on the said date failure of which the dispute will be heard and decided expartee.

//By order of the Duputy Registrar of Chits/Arbitrator//

Sd/-
Deputy Registrar of chits/Arbitrator,
Kavitha Complex ,Nizamabad

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT NIZAMABAD
ARB.NO. 196 of 2022

Betweem:
M/s. Panduranaga Chit Fund Private.Limited.. Armoor. Dist : Nizamabad. represented by it's Foreman/Director Mr..P.Linga Goud.
....Disputant
And
Nalla Rajini and others
...Opponents

To
Opp.Nos.
1. Nalla Rajini. W/o. Rajinikanth Reddy. At Present: Post : Vannel(K). Mdl : Nandipet. Dist : Nizamabad.
3. Nalla Rajinikanth Reddy. S/o. Satyam Reddy. Plat No.14,Sy No 659, Post : Manikbhandar, Mdl:Makloor, Dist : Nizamabad. At Present : Post : Vannel(k), Mdl: Nandipet. Dist : Nizamabad.
4. Kura Sai Prasad, S/o.Rukmaiah, H.No.3-116,Post: Gupanpally, Mdl ; Nizamabad, Dist : Nizamabad..

The Disputant has filed the dispute for recovery of amount and notices sent on your addresses are returned unserved. Whereas the dispute is posted for your appearance on 12.04.2023 at 10.30 A.M. you are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of Chits /Arbitrator, Nizamabad on the said date failure of which the dispute will be heard and decided expartee.

//By order of the Deputy Registrar of Chits/Arbitrator//

Sd/-
Deputy Registrar of chits/Arbitrator
Kavitha Complex, Nizamabad

IN THE COURT OF THE HONBLE PRL JUNIOR CIVIL JUDGE R.R.DIST. AT: HAYATHNAGAR
O.S. NO. 59 OF 2022

Between:
Vejjella Mahesh and others
...Plaintiffs
And
1.Matti Gopal Rao
2.T. Ram Reddy
3.Nancy Shalini
...Defendants 1,2 &4

"Please take notice that the above named plaintiffs filed suit for Specific performance of agreement of sale against Defendants 1,2 and 4. I.e., D1 Mitti Gopal Rao,S/o, Nageshwar Rao, D2.T. Ram Reddy, S/o. Brahamma Reddy, D4. S.Nancy Shalini, W/O. S. Ravi. The above suit is posted to 09-03-2023 for appearance. Above named defendant no.1,2&4 intend to oppose the claim the plaintiff are hereby summoned the defendants to appear either in person or through an advocate with your defence, on the above said date at 10-30 AM before the honble court. Failing which the suit will be heard and decided exparte.

SCHEDULE OF PROPERTY A

All that the Plot bearing no 5 & 6, in sy. No. 167, sttuated at Batasinga -ram village, Abdullahpurmet mandal,R.R.Dist., admeasuring 1000 Sq. Yards and bounded by :North: Plot No. 7, South:30" wide road. East :25" wide Road,West Plot No3and 4.

SCHEDULE OF PROPERTY B

All that the Plot bearing no. 2, in sy. No. 167, situated at Batasingaram Abdullahpurmet R.R.Dist,adrneasuring 500 Sq. Yards and bounded by:
North:Plot No. 1,South Plot No. 3.
East :Plot No.7, West: 25" wide Road,
(BY ORDER OF THE HONBL COURT)

G. SRINIVAS REDDY,Advocate
H.No 17-2-818,Madannapet,
Saidabad,HYD,
Ph:No. 9391150884

చిన్నా,పెద్ద తారతమ్యం లేకుండా ఆడేది హెూలీ



నవతెలంగాణ-సంతోష్ నగర్

చిన్న పెద్ద తేడా లేకుండా ఆడేది హెూలీ పండుగ అని యాకుత్ పురా నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఐ ఎస్ సదన్ డివిజన్ పరిధిలోని కుటుంబ సభ్యులతో కలిసి హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. హెూలీ పండుగలు తెలంగాణ సంస్కృతిని చాటి చెబుతాయన్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా అన్ని వయసుల వారు ఎంతో సంతోషంగా హెూలీ జరుపుకోవడం అనాదిగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో ఘనంగా హెూలీ సంబరాలు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న వివిధ డివిజన్లలో కాలనీల్లో కుల,మతాలకు అతీతంగా చిన్న,పెద్ద అనే తేడా లేకుండా అందరూ కలిసి మెలసి ఘనంగా హెూలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు రాళ్ల గూడెం రామకష్ణారెడ్డిల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా హెూలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాదర్‌గుల్ సహకార బ్యాంక్ డైరెక్టర్ తోట ప్రతాపరెడ్డి, ఏనుగు మోహన్ రెడ్డి నాయకులు నిమ్మల రవికాంత్ గౌడ్, జెనిగ నర్సింగ్ యాదవ్, మహేందర్, గడ్డం శ్రీకాంత్‌రెడ్డి, తోట అరేందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి ధన్పాల్ రెడ్డి, కష్ణ గౌడ్, రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్కే పురం లోని హెూలీ సంబరాలు ఘనంగా జరిగాయి. చిన్నారులు, పెద్దలు హెూలీ వేడుకలు జరుపుకున్నారు.
(నవతెలంగాణ - సరూర్ నగర్)

మహిళలు సమాజ సేవ చేయడంలో ముందుండాలి



- వ్యవసాయ మార్కెట్ కమిటీ

చైర్ పర్సన్ రాగిరి హారిక

నవతెలంగాణ-కంటోన్మెంట్

మహిళలు సమాజ సేవ చేయడంలో ముందు ఉండాలని బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాగిరి హారిక ఆనంద్ గౌడ్ అన్నారు మహిళా దినోత్సవ సందర్భంగా నవ తెలంగాణతో వారు మాట్లాడుతూ.. ఒకప్పుడు మహిళలు ఇంటికి పరిమితమై ఉండేవాళ్ళని మారుత 'పన్న రోజులతో మహిళలు కూడా మారాలని పిలుపునిచ్చారు. ఇంటికే పరిమితం కాకుండా సమాజ సేవ కోసం కూడా ముందుకు రావాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి మహిళలకు కూడా అన్ని రంగాల్లో ప్రాధాన్యత లభిస్తుందని చెప్పారు బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మొదటి చైర్‌పర్సన్‌గా తాను ఉండటం తనకి ఎంతో గర్వకారంగా ఉందని అన్నారు. సమాజసేవ ద్వారా అనుభవం సంపాదించి అన్ని రంగాలలో అవగాహన పెంపొందించుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. అలాగే భర్తలు కూడా వారి భార్యలు సమాజ సేవ చేసేందుకు ప్రోత్సాహించాలని చెప్పారు. తన భర్త ఆనంద్ గౌడ్ ప్రోత్సాహం వల్లే చైర్ పర్సన్

మల్లాపూర్‌లో డ్రయినేజీ మురుగు.. రోడ్లపై పరుగు



నవతెలంగాణ-నాచారం

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఈద్గా రోడ్డు చాణిక్యపురి కాలనీలోని డ్రయినేజీ పొంగిపొర్లుతున్నది. మల్లాపూర్‌లో డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని బ్యాంకు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సుర్గం రాజేష్ పేర్కొన్నారు. వాటర్, డ్రయినేజీ వ్యవస్థ ఒకటి కావడంతో నిత్యం డ్రయినేజీ పొంగిపొర్లుతున్నా వాటర్ వర్క్స్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో జిహెచ్ఎంసి సిబ్బంది పర్యవేక్షణలో భూగర్భ డ్రయినేజీ పొంగినా మ్యాన్ హెూల్ మూతలు పగిలిపోయిన, మురుగు పరుగు పెడుతున్న పట్టించుకునేవారు. ప్రస్తుతం మెట్రో వాటర్ వర్క్స్ ఆధీనంలో డ్రయినేజీ మ్యాన్ హెూల్స్ శుభ్రం చేసే పని అప్పగించిన తర్వాత నిత్య కత్యంగా డ్రయినేజీ రోడ్లపై పొంగిపొర్లుతున్న పట్టించుకునే నాథుడే లేడు. రోజుల తరబడి రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తున్న కన్నెత్తి కూడా చూడని వాటర్ వర్క్స్ అధికారులు సిబ్బంది ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మురుగులో నడుచుకుంటూ వెళ్లవలసిన దుస్థితి ఎదురవుతుందని వారు చెబుతున్నారు. అధికారులకు, స్థానిక కార్పొరేటర్ కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పెడచెవున పెడుతున్నారే తప్ప సమస్యను పరిష్కరించడంలో విఫలం అవుతున్నారని మండిపడ్డారు. మల్లాపూర్‌లో డ్రయినేజీ సమస్య సర్వసాధారణంగా మారింది. స్థానిక ప్రజలు మురుగులో మరిగిపోతున్నారు. ఏ కాలనీకి వెళ్లిన డ్రయినేజీ మురుగు దర్శనమిస్తుంది. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి డ్రయినేజీ మురుగు సమస్యను నియంత్రించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహించిన విద్యావతి పాండు యాదవులు

- బహుమతులు అందజేసిన

బీఆర్ఎస్ మల్కాజ్ గిరి పార్లమెంటు ఇన్‌చార్జి



నవతెలంగాణ-కంటోన్మెంట్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్ ఆయన సతీమణి విద్యావతి మల్లారెడ్డి గార్డెన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు మహిళలకు క్రీడల పోటీలను నిర్వహించారు. మ్యూజికల్ చైర్ స్పూన్ అండ్ లెమన్ రోప్, బెలూన్స్ బాల్ త్రోయింగ్ లాంటి ఆటలను ఆడించారు. విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిగా పాల్గొన్నారు.

మహిళలకు క్రీడలు నిర్వహించిన శ్రీ గణేష్



నవతెలంగాణ కంటోన్మెంట్

తిరుమలగిరి లాల్ బజార్‌లో మహిళా దినోత్సవాన్ని పరిష్కరిం చుకొని మంగళవారం బీఆర్ఎస్ ఏడో వార్డు నాయ కురాలు వినీత ఆధ్వర్యంలో శ్రీ గణేష్ ఫౌండేషన్ చైర్మెన్ మహిళలకు క్రీడలు నిర్వహించారు. అనంతరం విజేతలకు శ్రీ గణేష్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగంలో ముందుకు రావాలని కోరారు ముఖ్యంగా ఆర్థికంగా నిలదొక్కుని స్వశక్తి పైకి రావాలని ఆయన చెప్పారు. కార్యక్రమంలో జయశీలం, వినీత, నీత గ్లోరీ, పలువురు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

ప్రజా సేవలో ఎనలేని సంతృప్తి ఉంది

- నేరేడ్ మెట్ కార్పొరేటర్

కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ-నేరేడ్ మెట్

ఒకప్పుడు నేను సాధారణ గహిణిని రాజకీయాలు తెలియదు...రాజకీయ కుటుంబం కాదు. రాజకీయాలలో మహిళలకు ప్రాధాన్యత నివ్వాలనే మంచి ఉద్దేశంతో సీఎం కేసీఆర్ నాకు జీహెచ్ఎంసీ ఎన్నికలలో తొలిసారిగా పోటీ చేసే అవకాశం కల్పించారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహకారం, నా భర్త ప్రోత్సహంతో నేరేడ్ మెట్ డివిజన్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థినిగా పోటీ చేశాను. డివిజన్ ప్రజలు ఆశీర్వదించడంతో కార్పొరేటర్ గా గెలిచి, డివిజన్ అభివద్ధికి కషి చేస్తున్నాను. నేను గెలుపొందడానికి, డివిజన్ సమగ్రాభివద్ధికి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అందిస్తున్న సహకారం, నా భర్త కషి ఎంతో ఉంది. అదే విధంగా అధికారులు, డివిజన్ ప్రజలు , బీఆర్ ఎస్ కుటుంబ సభ్యులు సహకారంతో మరింత క్రియాశీలకంగా పని చేస్తున్నాను. మహిళ గా డివిజన్ ప్రజలకు సేవలందించడంలో చాలా సంతోషంగా ఉంది. మహిళలు రాజకీయ రంగంలో రాణించగలరనడానికి నేను చక్కని ఉదాహరణ. నేటి యువతులు రాజకీయాలలో మరింత ముందుకు రావాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పురుషులకు ధీటుగా మహిళలు ధైర్యంగా ముందుకు సాగాలి. లింగ వివక్షను ఎదిరించాలి. సమాజానికి మార్గ దర్శనం చేసేదిగా మహిళగా ఎదగాలి. మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్నింటా రాణించాలి. స్త్రీ లేకుంటే సష్టి లేదు.. ప్రతి ఒక్కరూ ఇది గుర్తించాలి. స్త్రీలను గౌరవించాలి, పూజించాలి. అప్పుడే మహిళా స్థితి గతులు మారాతాయి. మహిళల పట్ల ఆలోచన ధోరణిలో మార్పు రావాలి. సమ సమాజ నిర్మాణంలో మహిళలు చురుకైన పాత్ర పోషించాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

మహిళలకు సమాన అవకాశాలు ఇస్తేనే సమాజం అభివృద్ధి

- కార్పొరేటర్ సబితా అనిల్ కిశోర్ గౌడ్



నవతెలంగాణ- నేరేడ్ మెట్

అన్ని రంగాల్లో పురుషులకు ధీటుగా, మహిళలందరికీ సమాన అవకాశాలు కల్పించి వాళ్లను ప్రోత్స హించడం ద్వారానే సమాజం శరవేగంగా అభివద్ధి చెందుతుందని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిశోర్ గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఆమె మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మధ్య తరగతి కుటుంబానికి చెందిన వారమైనప్పటికీ, తన భర్త కిశోర్ గౌడ్ సీనియర్ ం జకీయ నాయకుడు కావడంతో ఆయన చేసిన సేవలను గుర్తింపుగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తనక కార్పొరేటర్ గా పోటీ చేసే అవకాశం కల్పించారన్నారు. మహిళలందరికీ సమాన అవకాశాలు కల్పించడం ద్వారానే వారికి సరైన న్యాయం చేయగలుగుతామని తెలిపారు. ప్రతీ ఒక్క మహిళ అధైర్య పడకుండా తన కాళ్ల మీద తాను నిలబడి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని , కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, ఒంటరి మహిళలు, కాన్పు సమయంలో మహిళల కోసం కేసీఆర్ కిట్, బీడీ కార్మికుల పింఛన్, డ్వాక్రా రుణాలు ఇలా మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వారికి ఎల్లవేళలా అండగా నిలుస్తోందన్నారు. మహిళలందరూ వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని

ఫాతిమా స్కూల్ భవనాన్ని ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్ నగర్ లోని సెంట్ మేరీస్ కాలనీ, బాలాజీ నగర్ లో ఉన్న ఫాతిమా మాత పాఠశాల భవనం పై నిర్మించిన రెండవ అంతస్తు ను 22 వ డివిజన్ కార్పొరేటర్, హైదరాబాద్ అగ్ర పీఠాధిపతులు. హైదరాబాద్ ఆర్చ్ డైసిస్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మెన్ కార్డినల్ పూలా ఆంటోనీతో కలసి స్కూల్ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సంస్థ వైస్ చైర్మెన్ బాలశౌరి ,ఫాదర్ పి .ఇన్నయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా 22వ డివిజన్ కార్పొరేటర్ బింగి లావణ్య సతీష్ గౌడ్ మాట్లాడుతూ బాలాజీ నగర్‌లో నిర్మించిన పాఠశాల భవనం విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందజేస్తుందని ఆకాంక్షించారు. స్కూల్ ప్రిన్సిపల్ రెవరెండ్, ఫాదర్ మాదాను జోసఫ్‌ను అభినందిస్తూ విద్యారంగంలో చేస్తున్న వీరి సేవలను కొనియాడారు విద్య ఆవశ్యకతను తెలుపుతూ తల్లిదండ్రులు తమ బిడ్డలకు విద్యానందించి చైతన్యవంతులుగా చేయాలని పిలుపునిచ్చారు. సంస్థ వైస్ చైర్మెన్ సిగ్నూర్ బాలశౌరి ఫాతిమా మాత స్కూల్ అందించే నాణ్యమైన విద్యా ప్రమాణాలను అభినందిస్తూ ,స్కూల్ అందించే విద్యను ఉపయోగించుకోవాలని కోరారు. కార్పొరేటర్ లావణ్యను సంస్థ పెద్దలు వారి సేవలను ప్రశంసిస్తూ ప్రిన్సిపల్ రెవరెండ్ ఫాదర్ జోసఫ్, సంస్థ పెద్దలు ఫాతిమా స్కూల్ భవన నిర్మాణానికి ఆర్థిక, ఇతర వనరులను అందించినందుకు శాలువా తో సత్కరించి కతజ్ఞతలు తెలిపారు.స్కూల్లో సేవలు అందిస్తున్న అధ్యాపక ఉపాధ్యాయ బందాన్ని ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

కష్టపడిన ప్రతీ ఒక్కరికి గుర్తింపు వస్తుంది



కష్టపడిన ప్రతీ ఒక్కరికి గుర్తింపు వస్తుంది. పేదరికంలో పుట్టడం మన తప్పు కాదు పేదరికం జయించి బాగా చదువుకొని మంచి లక్షల ఏర్పరచుకొని గొప్ప వ్యక్తులుగా ఎదగాలి. మహిళలు వంటింటికీ పరిమితం కాకుండా తమ అభిరుచులకు అనుగుణంగా పరుచుకోవాలి ప్రతీ మహిళ బాగా చదువుకొని ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా నిలదొక్కుకునే ప్రయత్నం చేయాలి నాలాగా నా పిల్లలు కష్టపడకూడదని భావించి మంచిగా చదివిపిస్తున్నాను వారు ప్రయోజకులుగా చూడలనుకుంటున్నాను.పంచాయతీ కార్యదర్శి గా ,ప్రత్యేక అధికారిగా రెండు సార్లు అవార్డ్ రావడం జరిగింది.

కీసర ఎంపీఓ మంగతయారు
నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

గోదావరి నీటికి 48 గంటలపాటు అంతరాయం

నవతెలంగాణ-సిటీబ్యూరో

రైల్వే శాఖ సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి వద్ద నూతనంగా ట్రాక్ లైన్‌ను నిర్మిస్తున్న నేపథ్యంలో గోదావరి నీటికి అంతరాయం ఏర్పడింది. రైల్వే లైన్ నిర్మాణానికి ఆటంకం కలగకుండా హైదరాబాద్ మహానగరానికి తాగునీరు సరఫరా చేస్తున్న గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై (జీడీడబ్ల్యూఎస్ఎస్) ఫేజ్ - 1 లో కొండపాక నుంచి ఘన్‌పూర్‌కు ఉన్న 3000 ఎంఎం డయా ఎంఎస్ మెయిన్ పైపు లైన్‌ను పక్కకు మార్చాల్సి వచ్చింది. ఈక్రమంలో గురువారం 9న ఉదయం 6 గంటల నుంచి 11న శనివారం ఉదయం 6 గంటల వరకు మొత్తం 48 గంటల పాటు ఈ పనులు జరుగనున్నాయి. దాంతో 48 గంటలపాటు పలు రిజర్వాయర్ పరిధిలోని ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. 48గంటలపాటు తాగునీరు సరఫరా లేకపోవడంతో ప్రజలు నీటిని పొదుపుగా ఉపయోగించాలని జలమండలి ఎండీ దానకిషోర్ మంగళవారం కోరారు. అధికారుల సూచనలు పాటించి సహకరించాలని

మర్రి రాజశేఖర్ రెడ్డికి డైరీని అందజేసిన కురుమన్న



నవతెలంగాణ-నాచారం

బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డిని బీఆర్ఎస్‌కేవీ జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ అధ్యక్షులు జి కురుమన్న కలిసి యూనియన్ డైరీ అందజేసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాప్రా సర్కిల్ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి దష్టికి తీసుకువెళ్లేందుకు సహకరించాలని కోరారు. మర్రి రాజశేఖర్ రెడ్డి కార్మికుల కష్టాలు తెలిసిన నాయకుడు అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కార్మికులకు ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ బాధ్యతగా వ్యవహరిస్తున్నందుకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

శ్రీ శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీలో హెూలీ వేడుకలు



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో యువకులు, పిల్లలు, మహిళలు రంగులు పూసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ నాయకులు భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శంకర్రావు మాట్లాడుతూ ప్రజలందరికీ జీవితాలలో హెూలీ వేడుకలు వెలుగు నింపాలని కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదల జీవితాలలో వెలుగు



నవతెలంగాణ-కాప్రా

సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదల జీవితాలలో వెలుగులు అని బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారిలక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా డివిజన్ ఎల్లారెడ్డిగూడ చెందిన జీ కల్పనకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును వారికి లక్ష్మారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం చేయించుకొని ఆర్థిక సోమత లేని ప్రజలందరూ సీఎం రిలీఫ్ ఫండ్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ఆర్థిక సహాయానికి సహాయ సహకారాలు అందించిన లక్ష్మారెడ్డికి బాధితులు కతజ్ఞతలు తెలియజేశారు.



స్వరాష్ట్రంలో మహిళలు స్వతహాగా ఎదుగుతున్నారు

- జీహెచ్ఎంసి స్టాండింగ్

కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ శాంతి



నవతెలంగాణ-నాచారం

స్వరాష్ట్రంలో స్వతహాగా మహిళలు అభివద్ధి చెందేందుకు సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు కండష్టకు కట్టినట్టు కనిపిస్తున్నాయని, రాజకీయాలలో మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించి వంటింటికి పరిమితమైన మహిళలను పాలనా వ్యవస్థలో ప్రథమ స్థాయిలో నిలిపారు. జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నవతెలంగాణతో తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

ప్రశ్న: రాష్ట్రంలో మహిళలకు రక్షణ ఉందా...?

శాంతి, కార్పోరేటర్ : మహిళల రక్షణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు. నగరంలో షీ టీమ్‌లు మహిళల రక్షణ కోసం నిఘా నీడలా పనిచేస్తుంది. మహిళల భద్రత కోసం బాధ్యతాయుతంగా బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది.

ప్రశ్న: మహిళలు స్వతహాగా అభివద్ధి చెందారని మీరు భావిస్తున్నారా...?

శాంతి, కార్పోరేటర్: రాష్ట్రం ఏర్పడిన తర్వాత మహిళలు స్వతంత్రంగా అన్ని రంగాలలో అభివద్ధి చెందారు. మహిళలకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్లు మహిళలకు ప్రత్యేక రాయితీలు, అనేక సంక్షేమ పథకాలను ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుంది. నేటి మహిళలు తన కుటుంబంతో పాటు సమాజంలో స్త్రీ ఔనిత్యాన్ని చాటుతున్నారు.

ప్రశ్న: పాలనలో మహిళలకు ప్రాధాన్యత, గౌరవం ఉందా..?

శాంతి, కార్పోరేటర్: పాలనలో ప్రత్యేకమైన ప్రాధాన్యతతో పాటు మహిళగా గౌరవం కూడా మెండుగా ఉంది. మహిళా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు సీఎం కేసీఆర్ ప్రాధాన్యత ఇస్తున్నారు కాబట్టే గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి కాగలిగింది. నాలాంటి వాళు ఎందరో కార్పొరేటర్లుగా గెలిచి ప్రజా జీవితంలో కొనసాగుతున్నారు.

ప్రశ్న: మహిళలకు మీరిచ్చే సందేశం ఏమిటి...?

శాంతి, కార్పోరేటర్: సమాజంలో మహిళలు ఎంచుకున్న రంగాలలో రాణించాలంటే ఆత్మస్థైర్యంతో ముందుకు సాగినప్పుడు విజయం తన సొంతమవుతుంది. ముందుకు వెళుతున్న క్రమంలో అనేక కష్టాలు,ఒత్తిళ్ల ఎదురవుతాయి. వాటన్నింటినీ ఎదిరించి నిలబడితే అంతిమ విజయం నీదవుతుంది.

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



నవతెలంగాణ-హైదరాబాద్

అభివృద్ధి పనులలో ఎలాంటి జాప్యం జరిగిన, నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి అన్నారు. మంగళవారం డివిజన్‌లో జరుగుతున్న అభివద్ధి పనులను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందించాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా అధికారులు చొరవ చూపాలని ఆమె పేర్కొన్నారు.

కార్పొరేటర్ కార్యాలయంలో హెూలీ వేడుకలు

నవతెలంగాణ-హయత్ నగర్



మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో ఉన్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహ రెడ్డి నివాసంలో మంగళ వారం కార్యకర్తలు నడుమ డబ్బు,చప్పుల మధ్య హెూలీ సంబరాలు జరుపుకున్నారు.డప్పులు వాయిస్తూ ఒకరినొకరు రంగులు పూసుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు.

నందీహిల్స్ కాలనీలో హెూలీ సంబరాలు



మీర్‌పేట్ మున్సి పల్ కార్పోరే షన్ పరిధిలో నందీహిల్స్ కాలనీలో హెూలీ ఆడుతున్న మహి ళలు చిన్నారులు, కార్మికులు, సిఐటియు నాయకులు.

నవతెలంగాణ-మీర్ పేట్

బల్దియాలో జనన, మరణ ధ్రువపత్రాల లొల్లి

- 31వేల సర్టిఫికెట్లను రద్దుచేసిన జీహెచ్ఎంసీ
- విజిలెన్స్ విచారణకు కమిషనర్ ఆదేశం
- ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డికి బాధ్యతలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ)లో నకిలీ జనన, మరణ సర్టిఫికెట్ల జారీ, బయటికొస్తే వాటిని రద్దు చేయడం, నగర వాసులను ఇబ్బందులకు గురిచేయం పరిపాటిగా మారింది. జనన, మరణ ధ్రువపత్రాల జారీ ప్రక్రియ అస్తవ్యస్తంగా ఉందని, సమూల మార్పులు చేస్తామని, కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో నగరవాసులకు సులభంగా సర్టిఫికెట్లను జారీచేయడానికి అవకాశముందని జీహెచ్ఎంసీ అధికారులు గొప్పలు చెప్పారు. కాని పరిస్థితి అందుకు విరుద్ధంగా మారింది. ఒక్క మాటలో చెప్పాలంటే జనన, మరణ సర్టిఫికెట్లను తీసుకోవడం నగరవాసులకు భారంగా మారింది. కాసుల కక్కుర్తి కోసం అసలు పత్రాల్లేకుండా వేల సంఖ్యలో సర్టిఫికెట్లు జారీ చేసిన ఘనత జీహెచ్ఎంసీకే దక్కుతుంది. గతంలో ఫేక్ సర్టిఫికెట్ల జారీలో జీహెచ్ఎంసీ మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది పట్టుబడిన విషయం తెలిసిందే. అయితే విదేశాలకు వెళ్లడానికి బర్త్ సర్టిఫికెట్లు, ఆస్తుల కోసం డెత్ సర్టిఫికెట్లను కొందరు అక్రమార్కులు అడ్డదారిలో పొందడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణం. కాని నిబంధనల ప్రకారం, ప్రభుత్వ నిబంధనలను అనుసరించి సర్టిఫికెట్ తీసుకున్నవారూ ఉన్నారు. అయితే చెల్లని కాగితాలతో వేల సర్టిఫికెట్లు జారీ చేయటం, అక్రమం బట్టబయలైన తర్వాత సక్రమంగా ఎవరు తీసుకున్నారు? అక్రమంగా ఎవరు తీసుకున్నారు? అనే విషయాలను పట్టించుకోకుండా అన్నింటిని రద్దు చేయటం పట్ల ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతుంది. బాధ్యతాయుతమైన అధికారులే కాసుల కోసం ఇలా అడ్డదారిలో జనన, మరణ సర్టిఫికెట్లు జారీ చేయగా వాటిని రద్దు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఆస్తిపన్ను చెల్లించకపోతే, ట్రేడ్ లైసెన్స్‌లు లేకుండ వ్యాపారాలు చేస్తే, చివరకు బతుకుదెరువు కోసం టులెట్ బోర్డులు పెట్టిన వాటిపై వేలాది రూపాయల జరిమానాలు విధిస్తున్నా.. 30వేల సర్టిఫికెట్లను రద్దు చేసిన జీహెచ్ఎంసీ అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని జనం ప్రశ్నిస్తున్నారు.

నాన్ అవెలిబిటీ సర్టిఫికెట్ అంటే?

జీహెచ్ఎంసీ జారీ చేసే నాన్ అవెలబిలిటీ సర్టిఫికెట్ అంటే ఇంట్లో జన్మించిన వారికి బర్త్, మరణించినవారికి డెత్ సర్టిఫికెట్లకు సంబంధించిన వివరాలు రికార్డుల్లో లేకపోయిన, ఏడాది తర్వాత తీసుకున్నవారికి నాన్ అవెలిబిలిటీ సర్టిఫికెట్‌ను జారీ చేస్తారు. ఈ సర్టిఫికెట్ తీసుకున్న తర్వాత రెవెన్యూ ఉన్నతాధికారుల వద్ద తమ స్టేట్ మెంట్‌ను రికార్డు చేయడంతోపాటు అధికారులు సర్టిఫైతో వార్త పత్రికల్లో ప్రకటన ఇచ్చి, అభ్యంతరాలను ఆహ్వానించి, ఎవరు అభ్యంతరాలు వ్యక్తం చేయకపోతే సర్కారును ఆశ్రయించి సదరు బర్త్, డెత్‌కు సంబంధించిన గెజిట్ పొందాల్సి ఉంటుంది. ఆ తర్వాత జనన, మరణాలపై అన్ని కోణాల్లో విచారించిన తర్వాత సర్కారు జారీ చేసే గెజిట్ సహాయంతో స్థానిక సంస్థ నుంచి అసలైన సర్టిఫికెట్ పొందవచ్చు. అయితే నామమాత్రపు వివరాలు ఇచ్చినా వేలాది రూపాయలు లంచాలు తీసుకుని సర్కిల్ స్థాయిల్లో నాన్ అవెలబిలిటీ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

31వేల సర్టిఫికెట్లు రద్దు

జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యంతో జారీచేసిన సర్టిఫికెట్లు సరైనవని కావని బహిర్గతమవడంతో 31వేల జనన, మరణ ధ్రువ పత్రాలను రద్దు చేశారు. జనవరి 2020 నుంచి 2022 డిసెంబర్ మధ్య 31వేల సర్టిఫికెట్లను జారీచేశారు. వీటిలో సుమారు 27వేల సర్టిఫికెట్లు ఫేక్ ఉన్నాయని, మరో 4వేల సర్టిఫికెట్లను నిబంధనల ప్రకారమే జారీచేసినట్టు ప్రచారం జరుగుతుంది. అధికారులు రద్దు చేయడంతో నిబంధనల ప్రకారం సర్టిఫికెట్లు తీసుకున్నవారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో జీహెచ్ఎంసీ జారీచేసిన బర్త్ సర్టిఫికెట్‌తో ఇప్పటికే విదేశాలకెళ్లినవారి గోస వర్ణణాతీతం. చాలా మంది నగరంలో ఇండ్లలో పుట్టిన వారు సైతం విదేశాలకు వెళ్లాల్సి వస్తే తప్పా బర్త్ సర్టిఫికెట్లు తీసుకోకపోవడంతోపాటు ఏడాది తర్వాత కూడ మరింత కొంత మంది తీసుకోవడంలేదు.

విజిలెన్స్ విచారణ

గ్రేటర్‌లోని 31వేల జనన, మరణ ధ్రువపత్రాలను జీహెచ్ఎంసీ రద్దు చేయడంపై విజిలెన్స్ విచారణకు కమిషనర్ లోకేష్ కుమార్ ఆదేశాలు జారీచేశారు. ఈ బాధ్యతలను జీహెచ్ఎంసీ ఈవీడీఎం డైరెక్టర్ ఎన్.ప్రకాశ్‌రెడ్డికి అప్పగించారు. విచారణ అనంతరం సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటారా? లేదా? చూడాల్సిందే.

కన్నుల పండుగగా హెూలీ వేడుకలు



నవతెలంగాణ-నాగోల్

నాగోల్ డివిజన్‌లో హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం హెూలీ వేడుకలను డివిజన్ ప్రజలు కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించుకున్నారు. హెూలీ సందర్భంగా సోమవారం రాత్రి డివిజన్‌లోని వివిధ కాలనీలలోని ప్రధాన కూడళ్లలో కాలనీవాసులు కాముడి దహనాన్ని నిర్వహించారు. మంగళవారం నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ నాథ్ యాదవులు కాలనీవాసులు , జీహెచ్ఎంసి సిబ్బందితో కలిసి హెూలీ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరిపై ఒక రంగులను చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్పొరేటర్ అరుణ సురేందర్ నాథ్ యాదవ్ మాట్లాడుతూ అన్ని రంగులు కలిసి అందమైన హరివిల్లు విరిసినట్టు సమాజంలో అన్ని వర్గాలు కలిస్తేనే అందమైన సమాజ నిర్మాణవుతుందని తెలియజేసే గొప్ప పండు గే ఈ హెూలీ పండుగ అని అన్నారు . ఈ రంగుల పండగ మీ జీవితాన్ని సప్తవర్ణ శోభితం చేయాలని ఆకాంక్షిస్తూ నాగోల్ డివిజన్ ప్రజలకు హెూలీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

మనసిక దివ్యాంగుల మధ్య హెూలీ సంబరాలు

నవతెలంగాణ-బడంగ్‌పేట్



బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్‌గుల్ గ్రామంలో మాతదేవోభవ అనాథ ఆశ్రమంలో 112 మంది మతిస్థిమితం సరిగ్గా లేని అనాథ, మానసిక దివ్యాంగులతో మంగళవారం ఘనంగా హెూలీ వేడుకలను ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి కుటుంబ సభ్యులు, ఆశ్రమ సిబ్బంది జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి పండగలు కూడా జరుపుకోలేని అనాథల ముఖంలో అనందం చూడడం తాము ఎంతో అదష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఆశ్రమంలో ఒకరికొకరు రంగులు పూసుకుని చాలా సంతోషంగా హెూలి సంబరాలు జరుపుకోవటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి, కుటుంబ సభ్యులతో పాటు ఆశ్రమ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

కాలనీవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యల

- మలక్ పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల



నవతెలంగాణ-సంతోష్‌నగర్

కాలనీవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని మలక్ పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. ఎమ్మెల్యే బలాల అధికారులతో కలిసి మూసారం బాగ్ డివిజన్ సాయినగర్ కాలనీలో పర్యటించారు. కాలనీలో తిరిగి డ్రయినేజీ, మ్యాన్ హెూల్స్, రోడ్డు, నాలా, సమస్యలు పరిశీలించారు. స్థానిక పోచమ్మ టెంపుల్ కుడి వైపు నుంచి మూసారంబాగ్ నాలావైపు రోడ్డు నిర్మాణం వలన తలెత్తిన సమస్యను ఎమ్మెల్యేకు వివరించారు. టెంపుల్ ఎదురుగా ఇటీవల నిర్మించిన సీసీ రోడ్డుకు సమాంతరంగా నాలావైపు రోడ్డు నిర్మిస్తే వరదనీరు ఇండ్లలోకి వచ్చి చేరుతుందని ఎమ్మెల్యేకు చెప్పారు. కాలనీవాసులకు ఎవరికీ ఇబ్బంది తలెత్తకుండా రోడ్డు నిర్మాణం చేపట్టాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. కొత్త పనులకు ప్రతిపాదనలు తయారు చేసి, వీలైనంతమేరకు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పర్యటనలో డీఈఈ ప్రదీప్ కుమార్. జలమండలి డీజీఎం షీలారాణి, ఏరియా మేనేజర్ చంద్రు నాయక్, విద్యుత్ శాఖ ఏఈ ప్రీతి, ఎండీ అస్లాం, ఇలీయాస్, బాబా, నరేష్, రజాక్, అమిత్, దౌలతా ఖాన్, పాల్గొన్నారు.

ప్రేమ ఆప్యాయతలు తెలిపే పండుగ హెూలీ



- కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-సంతోష్‌నగర్

ప్రేమ ఆప్యాయతలు తెలిపే పండగ హెూలీ అని కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఆమె నివాసం వద్ద కార్పొరేటర్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటు, వివిధ రంగులను చల్లుతూ.. హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ రంగుల వసంతోత్సవాన్ని రాష్ట్ర ప్రజలంతా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుకుంటూ..రాష్ట్ర ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ మాట్లాడుతూ... సంతోషం, ఔన్నత్యం, ఉల్లాసం, ఆనందాల పండుగ ప్రతీ ఒక్కరి జీవితంలో కొత్త ఉత్సాహాన్ని , కొత్త శక్తిని సుఖ సంతోషాలు, శాంతి సౌఖ్యాలు నింపాలని, ఆనందకరమైన, సురక్షితమైన, రంగులతో హెూళీ జరుపు కోవాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, అన్ని పండుగలను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ప్రతీ పండుగను ఆనందోత్సాహాల మధ్య సుఖ సంతోషాలతో జరుపుకుంటున్నారని అన్నారు. పిల్లలు హెూలీ ఆడేటప్పుడు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రసాయనాలతో కూడిన హానికరమైన రంగులతో కాకుండా సాధారణమైన సహజసిద్ధమైన రంగులు, నీటితోనే పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సభ్యులు, యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు

పట్టుదల ఉంటే ఉద్యోగం సాధించొచ్చు

- డీసీపీ సాయి శ్రీ



నవతెలంగాణ-హయత్‌నగర్

ప్రస్తుత సమాజంలో మహిళలు ఉన్నత స్థాయి లో ఉండాలి అంటే పెళ్లి అయిన కూడా పట్టుదలతో, కుటుంబ సభ్యుల సహకారంతో ఉద్యోగం పొందొచ్చు అని ఎల్బీనగర్ జోన్ డీసీపీ సాయి శ్రీ సూచించారు. ఆమె మహిళా దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. 'నేను డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదివే రోజుల్లో నాకు పెండ్లి సంబంధాలు వచ్చాయి. మా తల్లిదండ్రులు, అత్త మామ ల స్వస్థలం హైదరాబాద్ కావడం నాకు కలిసొచ్చిన అంశం. నా భర్త అయిన శేఖర్ సాఫ్ట్ వేర్ ఉద్యోగి. మాకు ఇద్దరు ఆడ పిల్లలు. మా మామయ్య ఐఏఎస్ కావాలనే కోరికతో ఏ పీపీఎస్‌సీ పరీక్షలు రాయగా 2010లో ప్రభుత్వ ఉద్యోగం సాధించి డీఎస్పీగా మొదటి పోస్ట్ కాకినాడలో చేశాను. సమాజంలో ప్రతీ చోట మంచి వాళ్ళు, చెడ్డ వాళ్లు ఉంటారు. నేను ఉద్యోగ రీత్యా సమాజంలో ప్రజలకు, కుటుంబంలో పిల్లలకు తల్లిగా కూడా అదే స్థాయిలో న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తాను. పిల్లలను మంచి సత్ప్రవర్తనతో ఉంచకపోతే ఈ స్థాయిలో ఉన్నా కూడా సమాజంలో ఓడినట్టే. 2020లో ఎస్పీగా పదోన్నతి రావడంతో ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేశారు. ప్రస్తుతం రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉన్న ఎల్బీనగర్ జోన్ డీసీపీ గా పనిచేస్తున్నారు.



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సు



నవతెలంగాణ-సిటీబ్యూరో

నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, న్యూ ఢిల్లీ, తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైదరాబాద్, నేషనల్ కమిషన్ ఫర్ విమెన్ ఆదేశాల మేరకు 04-03-2023 నుండి 11-03-2023 వరకు అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సు శివ శివాని డిగ్రీ కళాశాల, కొంపల్లి లో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి శంకర్ శ్రీదేవి అధ్యక్షత వహించి మహిళా చట్టాల గురించి, ఉచిత న్యాయ సహాయము గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సు లో 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి దిలీప్ కుమార్ నాయక్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి వివిధ చట్టాల గురించి అవగాహన కలిగించారు. సుమారుగా 600 విద్యారులు పాల్గొన్నారు.

మహిళా కడుపులో నుంచి మూడు కేజీల కణితి తొలగింపు



నవతెలంగాణ-బడంగ్ పేట్

బాలాపూర్ లోని చవాన్ హాస్పిటల్ వారు అరుదైన చికిత్స నిర్వహించారు. కడుపులో నుంచి దాదాపు మూడు కేజీల కణితిని తొలగించి మహిళకు ప్రాణం పోశారు చవాన్ హాస్పిటల్ సిబ్బంది. క్యాన్సర్ వేస్తే భయపడాల్సిన అవసరం లేదదని డా.ఉదయ్ చౌహాన్ ఈ సందర్భంగా తెలిపారు. కడుపు ఉబ్బి, నొప్పితో బాధపడుతున్న 46 సంవత్సరాల జ్యోతిబాయ్ అనే మహిళకు బాలాపూర్ చావాన్ ఆస్పత్రి డాక్టర్ ఉదయ్ చౌహన్, డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ శంకర్ ఆనంద్ వారి బందం ఎంతో శ్రమించి అరుదైన శస్త్ర చికిత్స చేసి మహిళ కడుపులో నుండి దాదాపు మూడు కేజీల కణితిని తొలగించి మహిళకు ప్రాణం పోశారు. మంగళవారం డాక్టర్ ఉదయ్ చౌహాన్ మాట్లాడుతూ జ్యోతిబాయ్ లాంటి రోగులు ఎలాంటి భయాందోళన గురికాకుండా తమ ఆస్పత్రిని సందర్శించి పూర్తి ఆరోగ్యంతో తిరిగి ఇంటికి వెళ్తారని తెలిపారు. ఆస్పత్రిలో క్యాన్సర్‌కు సంబంధించి ప్రత్యేకంగా వైద్య బందం ఉండడంతో ఇతర రాష్ట్రాల నుంచి ఎంతో మంది క్యాన్సర్ రోగులు తమ ఆస్పత్రికి వచ్చి పూర్తి ఆరోగ్యంతో తిరిగి ఇంటికి వెళ్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. బాలాపూర్ చవాన్ ఆస్పత్రిలో 24 గంటల ఎమర్జెన్సీ సర్వీసులు, ఐసీయూ, డెంటల్ కేర్, క్యాన్సర్ వంటి రోగులకు ప్రత్యేక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

మహిళలు స్వతహాగా వారి కాళ్లపై నిలబడాలి

- సరూర్ నగర్ మండల తహసీల్దార్ జయశ్రీ

నవతెలంగాణ-సరూర్‌నగర్

పట్టుదల ఉంటే ఏ పని అయినా సాధ్యమవుతుందని, మహిళలు స్వతహాగా వారి కాళ్లపై నిలబడి ధైర్యం తెచ్చుకొని జీవితంలో ముందుకు పోవాలని సరూర్ నగర్ మండల తహసిల్దార్ జయశ్రీ తెలిపారు. మహిళా దినోత్సవ సందర్భంగా నవ తెలంగాణతో జయశ్రీ మాట్లాడుతూ 'నేటి మహిళ అన్ని రంగాల్లో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది. గతంతో పోలిస్తే మహిళల్లో చదువుకునే వారి సంఖ్య బాగా పెరిగింది. ఉద్యోగరీత్యా సమాజంలోని ప్రజలకు కుటుంబంలో పిల్లలకు తల్లిగా కూడా అదే స్థాయిలో న్యాయం చేయడానికి ప్రయత్నిస్తూ ఉంటాను. ప్రజా ప్రతినిధులుగా ఉద్యోగులుగా సమర్థవంతంగా మహిళలు విధులు నిర్వహిస్తున్నారు. అంది వచ్చిన ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ తమ ప్రత్యేకతను చాటుతున్నారు. కుటుంబ ఆర్థిక విషయాలను మహిళలు సమర్థవంతంగా మేనేజ్ చేసినంత మరెవరు చేయలేరు. నా వంతు సేవలు, వత్తి ధర్మాన్ని సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నాను' అన్నారు.



మహేశ్వరం నియోజకవర్గం అల్మాసుగూడ డివిజన్‌లో హెూలీ పండుగ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, కృతిమ రంగులతో హెూలీ అడిన యువజన కాంగ్రెస్ నాయకులు, వాసవి కాలనీ నివాసులు తదితరులు.

నవతెలంగాణ-సరూర్‌నగర్

కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం

- మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయటం అప్రజాస్వామికమని మేయర్ చిగురింత పారిజాత నర్సింహా రెడ్డి అన్నారు.మంగళవారం ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ఫ్లైఓవర్ వెంటనే ప్రారంభించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఈ ధర్నా కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకొని అక్రమంగా అరెస్ట్ చేసి బాలాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించడం ఏమిటని ప్రశ్నించారు. బాలాపూర్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకుని కాంగ్రెస్ కార్యకర్తలను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిగిరింత నర్సింహా రెడ్డిలు పరామర్శించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రభుత్వం పోలీసులతో అక్రమంగా అరెస్టులు, దాడులు చేయించి భయ భ్రాంతులకు గురిచేస్తున్నదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి,నాయకులు చింతపట్ల ప్రవీణ్, వరికుప్పల మహేష్ తదితరులు ఉన్నారు.

'నూతన రోడ్లతో తీరనున్న శ్రీరాం కాలనీ ప్రజల కష్టాలు'



నవతెలంగాణ-బడంగ్‌పేట్

జల్ పల్లి మున్సిపల్ లోని శ్రీరాం కాలనీలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి సహకారంతో రూ.1కోటి 50లక్షల నిధులతో నూతనంగా వేసిన సీసీ రోడ్లు, బీటీ రోడ్లుతో ప్రజల కష్టాలు తీరుతాయని 19,20 వార్డుల కౌన్సిలర్లు పల్లవు శంకర్,భాషమ్మలు అన్నారు.మంగళవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ఎంతో కషి చేస్తున్నదని తెలిపారు. జల్ పల్లి మున్సిపల్ అభివృద్ధికి మంత్రి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. గతంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని మంత్రి ప్రత్యేక నిధులు కేటాయించి రోడ్లు, డ్రయినేజీలు, విద్యుత్ దీపాలు, మిషన్ భగీరథ పథకంలో తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారుతి,కాలనీ వాసులు ఉన్నారు.

పిల్లలకు నైతిక విలువలు బోధించాలి

- సరూర్ నగర్ మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మంజుల



నవతెలంగాణ-సరూర్‌నగర్

'పోలీసు ఉద్యోగం అనేది కత్తి మీద సాము లాంటిది. సహజంగానే ఈ విభాగంలో పురుషాధిపత్యం. రాజకీయ ఒత్తిడి కూడా ఎక్కువే. 24 గంటలు అలెర్ట్ గా ఉండాల్సిందే. అనేక సవాళ్ల మధ్య పని చేయాల్సి వస్తుంది. అయినప్పటికీ టెన్షన్ పడకుండా అన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొంటున్నా. మహిళలు అటు వ్యక్తిగత జీవితానికి ఇటు విధులకు న్యాయం చేసే విధంగా అహర్నిశలు శ్రమిస్తున్నారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో కష్టపడి చదువుకున్న. లైంగికదాడులు పూర్తిగా తగ్గిపోవాలంటే ముందు తమ పిల్లలకు నైతిక విలువలు బోధించాలి. క్రమశిక్షణ.. అది ఇంటి నుంచే మొదలు కావాలి' అని ఇన్‌స్పెక్టర్ మంజుల అన్నారు.

నేటి సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- హయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యా రాణి

నవతెలంగాణ-హయత్‌నగర్



ప్రస్తుతం ఉన్న సమాజంలో మహిళలు చదువులో రాణించక పోయిన పర్వాలేదు కానీ ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కృషి చేయాలని అప్పుడే మనకు తగిన గౌరవ మర్యాదలు దక్కుతాయని హయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యా రాణి మహిళ దినోత్సవం సందర్భంగా నవతెలంగాణ తో వెల్లడించారు. ఆమె మాట్లాడుతూ తన భర్త పోలీసు అధికారిగా ఉన్న సమయంలో 2002లో అకాల మరణం అనంతరం తనకు ఆ ఉద్యోగం వచ్చిందని, తన భర్త కుటుంబ సభ్యుల నుండి తనకు ఎలాంటి ప్రోత్సాహకం అందలేదని, తన తల్లిదండ్రుల సహకారంతో తన ఇద్దరూ పిల్లలు సైతం వ్యాపార రంగంలో రాణిస్తున్నారని తెలిపారు. సమాజంలో మహిళలు స్వతహాగా వారి కాళ్లపై నిలబడే ధైర్యం వచ్చినప్పుడే మనం అభివృద్ధి చెందిన ట్లు అనిపిస్తుందన్నారు.సమాజంలో చదువు,ఉద్యోగం రెండింటి లో ఏదో ఒక దానిలో తప్పని సరిగా మహిళలు రాణించి తీరాలని పిలుపునిచ్చారు.

సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

- బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి

నవతెలంగాణ-సరూర్‌నగర్



ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పురుషలకు సమానంగా ఏమాత్రం తీసిపోబోమని నిరూపిస్తున్నారు అని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి అన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా నవ తెలంగాణతో వారు మాట్లాడుతూ 'మహిళలు ఇప్పుడిప్పుడే ఇంటి గడప దాటి తమ నైపుణ్యాన్ని వెలికితీస్తున్నారు. మహిళలను ప్రోత్సహిం చకపోయిన పర్వాలేదు కానీ వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా కించపరచవద్దు. పురుషులతో పోలిస్తే మహిళలకు ఓర్పు, సహనం ఎక్కువ. ఎలాంటి క్లిష్ట పరిస్థితులైన ధైర్యంగా ముందుకు సాగుతుంది. నేటి మహిళ అన్ని రంగాల్లో రాణిస్తుంది. చివరకు భారత సైన్యంలో కూడా మహిళ తన సత్తా చాటుతుంది. రాబోయే రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగమైన ప్రయివేటు ఉద్యోగంలోనైనా సగభాగము మహిళలే చోటు సంపాదించుకుంటారు. రాజకీయ రంగంలోనూ కూడా మహిళలు రాణిస్తున్నారు' అని అన్నారు.

మహిళా సాధికారతకు స్ఫూర్తి అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ-నాగోల్

మహిళలు ఆకాశంలో సగం, అవని లో సగం, అన్నింట సగం. అటువంటి మహిళా లోకం శక్తికి ప్రత్యేకగా నిర్వహించే పండగ, మహిళలంతా సంతోషంగా జరుపుకునే వేడుక, మహిళల సాధికారిక దిశగా నడిపించడం కోసం నిర్వహించే సంబరమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నాం. విధిరాతను ఎదిరించి ఆత్మ గౌరవాన్ని ప్రత్యేకంగా నిలుస్తూ ఎందరో నారీమణులు చరిత్ర లో తమకంటూ ఓ స్థానాన్ని సాధించుకుంటున్నారు. అయితే మహిళల స్థితిగతలు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదు. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలం ఇదే నినాదంతో ఐక్యరాజ్యసమితి ప్రతి ఏటా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహిస్తున్నది. సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో స్వశక్తితో తమ ఆర్థిక అవసరాలు తామే తీర్చుకోగలిగే జీవనాధార అవకాశాలు స్వయంగా నిర్మించుకోగలిగి ఉన్నత స్థితికి చేరుకుని స్త్రీ శక్తి ఎంతో ప్రపంచానికి తెలియజేస్తు నే ఉన్నారు. వైద్యం ,విద్య ,వ్యాపారాలు ,రాజకీయాలు ,క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్ష, టెక్నాలజీ వంటి పలు రంగాలలో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారిక సాధన దిశగా అడుగులు వేస్తున్నారు. మానవ వనరుల సంపూర్ణ వినియోగంలో



వీరి పాత్ర కూడా కీలకం. రంగం ఏదైనా ఉన్న ఉన్నత శిఖరాలను చేరుకొని పురుష శక్తికి తామేమి తీసిపోమని చాటి చెబుతోంది స్త్రీ శక్తి . తాము కేవలం ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు దీటుగా విజయాలు సాధిస్తున్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పండగ భారతదేశంలోని మహిళలకు కాస్తంత చేదు అనుభవాలనే మిగిలిస్తుందనే చెప్పవచ్చు. ఎక్కడ చూసినా స్త్రీ శక్తి వంచనకు గురవుతూనే ఉంది. సభ్య సమాజ చైతన్యాన్ని, సామాజిక బాధ్యతను సవాలు చేస్తూ సాగిపోతున్న మహిళలపై దారుణ అఘాయిత్యాలకు అంతులేకుండా పోయింది. వీటిని నియంత్రించేందుకు ఎంతటి కఠినమైన చట్టాలను తీసుకువచ్చిన నిర్వీర్యమవుతున్నాయి. ఇందుకు గల కారణాలను గుర్తించి అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ అవరోధాలను అధికమిస్తూ అడుగు ముందుకు వేయాలి.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం మొట్టమొదటిగా కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చింది. 1908లో తక్కువ పనిగంటలు, మెరుగైన వేతనం, ఓటు వేసే హక్కు కోసం న్యూయార్క్ సిటీలో 15000 మంది మహిళలు ప్రదర్శన చేయగా ఈ మహిళా డిమాండ్లను దృష్టిలో పెట్టుకుని అమెరికాలోని సోషలిస్టు పార్టీ 1909వ సంవత్సరంలో జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించినట్టు చరిత్ర ద్వారా తెలుస్తుంది. ఈ దినోత్సవం అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించాలని 1910లో కొపెన్ హెగెన్ నగరంలో జరిగిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్ సదస్సులో కార్లా జెట్కిన్ అనే ఒక మహిళ ప్రతిపాదించగా ఈ సదస్సులో పాల్గొన్న 17 దేశాల నుంచి వచ్చిన 100 మంది మహిళలు కార్లా జెట్కిన్ ప్రతిపాదనను ఏక గ్రీవంగా అంగీకరించినట్టు తెలుస్తోంది. దాంతో 1911లో మొదటిసారిగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు.1913 అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8కి మార్చి ప్రతి సంవత్సరం అదే రోజున నిర్వహిస్తారు. మహిళా దినోత్సవాన్ని పర్పుల్, గ్రీన్ , వైట్ రంగులతో రిప్రజెంట్ చేస్తారు.

నవతెలంగాణ

బిజినెస్

మెటాలో మళ్లీ వేలాది సిబ్బందికి ఉద్వాసన..!



వాషింగ్టన్ : ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా మరో మారు వేలాది మంది ఉద్యోగులను ఇంటికి పంపించనుంది. వచ్చే వారం లోనే ఈ తొలగింపులు ఉండొచ్చని బ్లూమ్‌బర్గ్ రిపోర్ట్ చేసింది. ఆర్థిక వ్యవస్థల్లో మందగింపు, ఆదాయాలు తగ్గడంతో టెక్ కంపెనీలు పొదుపు చర్యలకు దిగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గతేడాది నవంబర్‌లోనూ మెటాలో 13 శాతానికి సమానమైన 11,000 మంది ఉద్యోగులను తొలగించింది. తాజాగా మరో సారి వేటు వేయనుందని తెలుస్తోంది. ఎవర్ని తొలగించాలో చెప్పాలంటూ డైరెక్టర్లు, వైస్ ప్రెసిడెంట్లు, ఉన్నతాధికారుల నుంచి సమాచారాన్ని సేకరి స్తుంది. వచ్చే వారంలోనే ఈ ఉద్వాసనలు ఉండొచ్చని రిపోర్టులు వస్తు న్నాయి. మేనేజర్లకు ప్యాకేజీ ఇచ్చి పంపించడానికి ఇప్పటికే ప్రక్రియను ప్రారంభించింది. ఉద్యోగులకు పింక్ స్లిప్‌లు జారీ చేసేందుకు సిద్ధమ య్యిందని సమాచారం. మెటా చీఫ్ జూకర్‌బర్గ్ ఆర్థిక లక్ష్యాలను చేరు కోవడానికి తొలగింపులు తప్పడం లేదని ఓ ఉద్యోగి పేర్కొన్నారు.

వ్యయాలను తగ్గించుకోవడానికి వేలాది మంది ఉద్యోగులను ఇంటికి పంపిస్తున్న మెటా తమ సిఇఒకు మాత్రం ఇటీవల భారీ మొత్తంలో చెల్లిం పులు పెంచాలని నిర్ణయించింది. మెటా సిఇఒ మార్క్ జూకర్‌బర్గ్ సెక్యూ రిటీ అలవెన్స్‌ను ఏకంగా 14 మిలియన్ డాలర్లకు (దాదాపు రూ.115 కోట్లు) పెంచింది. ఇంతక్రితం ఈ అలవెన్స్ 4 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.33 కోట్లు)గా ఉంది. ఓ వైపున ఉద్యోగులను తొలగిస్తూ.. మరోవైపు కంపెనీ బాస్ ఇంత ప్యాకేజీని పెంచుకోవడం గమనార్హం. 2021లో జూకర్‌బర్గ్ అన్ని రకాల పరిహారాలను కలుపుకొని 27 మిలియన్ డాలర్ల (రూ.223 కోట్లు) వేతనాన్ని అందుకున్నారు.

స్టార్టప్‌లకు తగ్గిన నిధులు

- ఫండింగ్ ఒప్పందాల్లో 65 శాతం పతనం



బెంగళూరు: దేశంలోని స్టార్టప్‌ల కు నిధుల సమీకరణ తగ్గింది. ప్రస్తుత ఏడాది ఫిబ్రవరిలో స్టార్టప్ ఫండింగ్ ఒప్పందాలు ఏకంగా 65 శాతం పడిపోయాయని ప్రయివేటు మార్కెట్ ఇంటిలిజెన్స్ కంపెనీ అయి నా వెంచర్ ఇంటిలిజెన్స్ ఓ రిపోర్టులో తెలిపింది. 2023 జనవరిలో 62 డీల్‌లు, 2022 ఫిబ్రవరిలో 123 ఒప్పందాలతో పోలిస్తే గడిచిన ఫిబ్రవరి లో ఏకంగా 42 ఒప్పందాలు మాత్రమే జరిగాయి. మరోవైపు 2022 ఫిబ్రవరిలో స్టార్టప్‌లు ఏకంగా 4 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.3.2 లక్షల కోట్లు) సమీకరించగా.. గడిచిన ఫిబ్రవరిలో 536 మిలియన్ డాలర్లు (రూ.43వేల కోట్లు) మాత్రమే పొందగలిగాయి. క్రితం నెలలో టెక్నలాజీ రంగంలో అత్యధికంగా 16 స్టార్టప్ ఫండింగ్ ఒప్పందాలు జరిగాయి. వచ్చే కొన్ని నెలల పాటు పరిస్థితి ఇలాగే ఉండొచ్చని వెంచర్ ఇంటిలిజెన్స్ ఫౌండర్ అరుణ్ నట్రాజన్ పేర్కొన్నారు. నిధుల కొరత తీవ్రమవుతున్న క్రమంలోనూ స్టార్టప్ వ్యవస్థలో విలీనం, కొనుగోలు కార్యకలాపాలు కూడా బలంగా కొనసాగాయన్నారు. 2023 మొదటి రెండు నెలల్లో, భారతీయ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలో 10 విలీన, సంలీన ఒప్పందాలు జరిగాయన్నారు. రంగాల వారీగా ప్రభావం పరంగా ఫిన్‌టెక్, డి2సి ఇ-కామర్స్ సంస్థలు కొన్ని వ్యూహాత్మక సముపార్జనలను చూడగలవని నట్రాజన్ పేర్కొన్నారు. ఐటిసి వంటి పెద్ద కంపెనీలు సహా, ఇ కామర్స్ కంపెనీలు కూడా మంచి బ్రాండ్‌లను కొనుగోలు చేయడానికి వెతుకుతు న్నాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ, టెక్ రంగంలో కీలకంగా మారుతోన్న స్టార్టప్ సంస్థలు గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్నాయని ఇటీవల పలు రిపోర్టు లు వచ్చాయి. నిధులు లభ్యత తగ్గిపోయి.. నిరాశను చవి చూస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు ఇస్తున్న ప్రాధాన్యత ఈ చిన్న సంస్థలకు ఇవ్వడం లేదనే విమర్శలు నెలకొన్నాయి.

కర్నూల్‌లో పవర్ గ్రిడ్ పెట్టుబడులు

- రూ.4,071 కోట్లకు ఆమోదం



న్యూఢిల్లీ: దేశంలో రెండు ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వ రంగంలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ రూ.4,071 కోట్ల పెట్టుబడులు పెట్ట నున్నట్లు తెలిపింది. దీనికి సోమ వారం పవర్ గ్రిడ్ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ ఆమోదం తెలిపారని ఆ కంపెనీ బిఎస్‌ఇ ఫైలింగ్‌లో తెలిపారు. కర్నూల్ విండ్ ఎనర్జీ జోన్ / సోలార్ ఎనర్జీ జోన్ (ఎపి) పార్ట్ ఎ, పార్ట్ బి కోసం రూ.3,546.94 కోట్లు వ్యయం చేయనున్నట్లు తెలిపింది. 2024 నవంబర్ ఈ ప్రాజెక్టులు పూర్తి కానున్నాయని వెల్లడించింది. అదే విధంగా ఈస్టర్న్ రీజియన్ విస్తరణ స్కీమ్‌కు రూ.524.04 కోట్ల వ్యయం చేయనున్నాట్లు తెలిపింది. ఈ ప్రాజెక్టు నవంబర్ 2025 నాటికి అందుబాటులోకి రానుందని పేర్కొంది.

ఉమెన్‌నోవెటర్‌తో అమెజాన్ జట్టు

- 200 విక్రేతలకు గ్లోబల్ గుర్తింపు

న్యూఢిల్లీ: దేశంలో 200 మంది మహిళా పారిశ్రామికవేత్తల ఉత్పత్తుల కు ప్రపంచస్థాయి గుర్తింపు ఇవ్వడానికి గ్లోబల్ ఇంక్యుబేటర్ అయిన 'ఉమెన్ నోవేటర్'తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు అమెజాన్ ఇండిమా తెలిపింది. అమెజాన్ రానున్న 24 నెలల పాటు నిర్వహించనున్న తన ఇ-కామర్స్ ఎగుమతుల కార్యక్రమం గ్లోబల్ సెల్లింగ్‌లో విక్రేతలుగా 'ఉమెన్నో వేటర్'లో 200 మంది మహిళా వ్యాపారవేత్తలను ఆన్‌బోర్డ్ చేయనున్నట్లు పేర్కొంది. దేశం నుంచి గ్లోబల్ బ్రాండ్‌లను రూపొందించేందుకు మహిళా పారిశ్రామిక వేత్తలకు ఈ భాగస్వామ్యం ఈ సహాయం చేస్తుందని పేర్కొంది. ఇందు కోసం మహిళ ఔత్సాహికవేత్తలతో కలిసి పని చేయనున్నట్లు తెలిపింది.

200 స్టోర్లకు విస్తరించిన అసుస్

న్యూఢిల్లీ : ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ అసుస్ ఇండియా 200 స్టోర్లకు విస్తరించినట్లు ప్రకటించింది. న్యూఢిల్లీలోని నెహ్రూ ప్యాలెస్ వద్ద కొత్త స్టోర్‌ను తెరవడం ద్వారా ఈ మైలురాయికి చేరినట్లు తెలిపింది. వినియోగదారులకు కావాల్సిన పిసిలు, గేమింగ్ ల్యాప్‌టాప్‌లు, ఆల్ ఇన్ ఒన్ డెస్క్‌టాప్‌లు, ఇతర యాక్ససరీలను ఇక్కడ ప్రదర్శన, అమ్మకానికి ఉంచినట్లు అసుస్ ఇండియా బిజినెస్ హెడ్ అర్నాల్డ్ సు పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా తమ రిటైల్ కార్యక్రమాలను వృద్ధి చేయడంతో పాటుగా భారతీయ మార్కెట్ పట్ల బ్రాండ్ నిబద్ధతను సైతం వెల్లడిస్తుందన్నారు. దేశంలో అసుస్ 2020లో 50 స్టోర్లను మాత్రమే కలిగి ఉండగా.. 2023 నాటికి ఆ సంఖ్య 200కు చేరిందన్నారు.

ప్రధానితో బిల్‌గేట్స్ భేటీ

న్యూఢిల్లీ : ప్రధాని మోడితో మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ శనివారం భేటీ అయ్యారు. ఆరోగ్య రంగం, పర్యావరణ మార్పులు వంటి కీలక అంశాలపై ఇరువురూ చర్చించారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రధానితో భేటీ వివరాల గురించి గేట్స్ తన అధికారిక బ్లాగ్‌లో రాశారు. భారత్ అన్ని రంగాల్లో రాణిస్తోందని పేర్కొన్నారు. భారత్ ఎంతో సమర్థమైన, భద్రమైన, అందుబాటు ధరల్లో ఉండే అనేక వ్యాక్సిన్లను పెద్ద మొత్తంలో ఉత్పత్తి చేసిందన్నారు.

జూమ్ ప్రెసిడెంట్‌కు ఉద్వాసన



వాషింగ్టన్ : టెక్ కంపెనీల్లో ఇటీవల క్రింది నుంచి పై స్థాయి వరకు వేలాది ఉద్యోగుల తొలగింపులను చూస్తున్నాము. కానీ.. ఈ సారి ఏకంగా ఓ టెక్ దిగ్గజం ప్రెసిడెంట్ పదవికే ఎసరు రావడం విశేషం. ప్రముఖ వీడియో కాన్ఫరెన్సింగ్ సంస్థ 'జూమ్' ఎలాంటి కారణం లేకుండానే ఆ కంపెనీ ప్రెసిడెంట్ గ్రెగ్ టొంబ్‌కు ఉద్వాసన పలికింది. సేల్స్ ఆపరేషన్స్, ఎర్నింగ్స్ కాల్స్‌లో కీలక పాత్ర పోశించిన గ్రెగ్‌ను శుక్రవారం ఆ కంపెనీ తొలగించినట్లు రెగ్యూలేటరీ సంస్థలకు సమాచారం ఇచ్చింది. సంస్థ తరుపు నుంచి అన్నీ ప్రయోజనాలకు కల్పిస్తూ.. ఎలాంటి కారణం లేకుండానే తొలగించామని ఆ సంస్థ పేర్కొనడం విశేషం. ఫిబ్రవరిలో ఈ కంపెనీ తన 15 శాతానికి సమానమయ్యే 1300 మంది ఉద్యోగులను ఇంటికి పంపించింది. వైదొలగనున్న టొంబ్‌కు 45 మిలియన్ల విలువైన కంపెనీ స్టాక్స్‌తో పాటు 4లక్షల బిలియన్ డాలర్ల వేతనాన్ని చెల్లించనుంది. టొంబ్ స్థానంలో కొత్త వారిని నియమించనున్నట్లు ఆ కంపెనీ తెలిపింది.

కార్పొరేట్లకు నజరానాలు ఆపండి

ఎంఎస్‌ఎంఈ సంఘాల సదస్సు డిమాండ్



చెన్నై, దేశంలోని బడా కార్పొరేట్‌లకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని ఆపాలని, జీఎస్టీని సవరించాలని ఎంఎస్ఎంఈ సంఘాల సదస్సు డిమాండ్ చేసింది. తమిళనాడులోని కోయంబత్తూరులో ఇటీవల జరిగిన ఎంఎస్ఎంఈ సంఘాల సదస్సులో చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఎదుర్కొంటున్న నష్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీర్చేలా చర్యలు చేపట్టాలని సదస్సు డిమాండ్ చేసింది. చిన్న తరహా పరిశ్రమలపై వేస్తున్న జీఎస్టీ భారాన్ని తగ్గించి ఎంఎస్ఎంఈని రక్షించాలని ఈ సదస్సు కోరింది. బడా కార్పొరేట్లకు, చిన్న పరిశ్రమలకు ఒకేవిధమైన పన్ను విధించడాన్ని ఖండించింది. పరిశ్రమలకు సంబంధించి యుకె సిన్హా కమిటీ ఇచ్చిన సిఫారసులను కేంద్రం తక్షణమే అమలు చేయాలి. దేశీయ చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రత్యేక నిధి ప్యాకేజీని కేటాయించాలని 2006లో ఎంఎస్ఎంఈ చట్ట సవరణలు కోరినట్టుగా కేంద్రం అమలు చేయాలని సదస్సు డిమాండ్ చేసింది. చిన్న పరిశ్రమలకిచ్చే బ్యాంకు రుణాలను సులభతరం చేయాలని డిమాండ్ చేసింది. కొనుగోలు సామర్థ్యం పెరిగేలా, దేశీయ మార్కెట్‌ను విస్తరించాలని డిమాండ్ చేసింది.కాగా, ఈ సదస్సులో దాదాపు వెయ్యిమంది ప్రజలు, ఎంఎస్ఎంఈ పారిశ్రామిక వేత్తలు, కార్మికులు సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సులో స్పిన్నింగ్ మిల్లులు, పవర్‌లూమ్, కంప్రెసర్, కాయిర్, ప్లాంటేషన్, ప్లంబర్ తదితర 15 సంఘాల ఆఫీస్ బేరర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఎత్తి చూ పారు. ఈ సదస్సులో తమిళనాడు ఎంఎస్ఎంఈ మంత్రి టిఎం అన్బరసన్, కేరళ పరిశ్రమల శాఖా మంత్రి పి.రాజీవ్ ప్రసంగించారు.

తమిళనాడు సీఐటీయూ అధ్యక్షులు ఎ సౌందరరాజన్ ముగింపు వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం బడా కార్పొరేట్ల సంస్థల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరిస్తోందని, ఎంఎస్ఎంఈల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సదస్సు విమర్శించింది. ఈ సందర్భంగా సీఐటీయూ నేత కె. కనగరాజ్ తిక్కతీర్ వార్తాపత్రికతో మాట్లాడుతూ.. 'ఎంఎస్ ఎంఈలు ఎంతోమందికి ఉపాధిని అందిస్తున్నాయి. అయితే బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నోట్ల రద్దు, జీఎస్టీ, కోవిడ్ వల్ల విధించిన లాక్‌డౌన్‌ల ద్వారా చిన్న పరిశ్రమలు సంక్షోభంలోకి నెట్టబడ్డాయి. గత ఎనిమిదేండ్లలో బడా కార్పొరేట్లకు రూ. 8 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారు. కానీ భారతీయ బ్యాంకులు ఎంఎస్ఎంఈలకు ఇచ్చే రుణాలు కేవలం 4 శాతం మాత్రమే.' అని ఆయన అన్నారు.

చైనా ముట్టడికి అమెరికా పన్నాగం

ప్రాంతీయ భద్రత పేరుతో ఘర్షణలను రెచ్చగొట్టాలన్నదే వారి లక్ష్యం

- చైనాను అణగదొక్కాలని చూస్తున్నారు
- అమెరికా వైఖరిపై మండిపడ్డ చైనా

బీజింగ్ : ఇండో-పసిఫిక్ వ్యూహం ద్వారా 'చైనాను ముట్టించడానికి' అమెరికా ప్రయత్నిస్తోందని చైనా విదేశాంగ మంత్రి కిన్ గాంగ్ విమర్శించారు. "ప్రత్యేకమైన బ్లాక్‌లను ఏర్పాటు చేసి, ఘర్షణలను రెచ్చగొట్టి, ప్రాంతీయ సమగ్రతకు విఘాతం కలిగించాలన్నదే అమెరికా అనుసరించే ఇండో-పసిఫిక్ వ్యూహం లక్ష్యం." అని అన్నారు. బీజింగ్‌లో నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (ఎన్‌పీసీ) లేదా పార్లమెంట్ సమావేశం సందర్భంగా విదేశాంగ మంత్రిత్వ శాఖ నిర్వహించే వార్షిక పత్రికా సమావేశంలో కిన్ గాంగ్ మాట్లాడారు. "ప్రాంతీయ భద్రతను పరిరక్షించేందుకే ఇండో-పసిఫిక్ వ్యూహం అని చెబుతున్నారు, కానీ, వాస్తవానికి, ఆ వ్యూహం ఘర్షణలను రెచ్చగొడుతోంది. నాటోకు ఆసియా-పసిఫిక్ వర్షన్‌ను సృష్టించాలని భావిస్తోంది." అని అన్నారు. క్వాడ్,ఆకస్ (ఆస్ట్రేలియా, బ్రిటన్, అమెరికా) గ్రూపులను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఎన్‌పిసి సమావేశాల సందర్భంగా ప్రతినిధి బృందాన్ని ఉద్దేశించి సోమవారం అధ్యక్షుడు జిన్‌పింగ్ మాట్లాడుతూ, అమెరికాను ప్రత్యక్షంగా విమర్శిం చారు. ఆ తర్వాతే కిన్ వ్యాఖ్యలు వెలువడ్డాయి. చైనాను అన్ని విధాలుగా అదుపు చేయాలని, అణగదొక్కాలని అమెరికా నేతృత్వంలోని పశ్చిమ దేశాలు ప్రయత్నిస్తున్నాయని జిన్‌పింగ్ విమర్శిం చారు. కీలకమైన పరిశ్రమల్లో స్వావలంబన సాధించాలన్నది ఎన్‌పిసి సమావేశాల ప్రధాన ఉద్దేశ్యంగా వుందని జిన్‌పింగ్ పేర్కొన్నారు. ఈనెల 13వరకు ఈ సమావేశాలు కొనసాగుతాయి. ప్రభుత్వ విభాగాలపై మరింతగా పార్టీ నియంత్రణను తీసుకువచ్చేందుకు, పర్యవేక్షణకు పార్టీ-ప్రభుత్వ యంత్రాంగం ప్రక్షాళనకు పలు చట్టాలను ఈ సమావేశంలో ఆమోదిస్తారని భావిస్తున్నారు. జిన్‌పింగ్ ఆధ్వర్యంలో కేంద్రీకరణ విధానాన్ని కొనసాగించేలా ఈ చర్యలు వుండనున్నాయి. చైనాకు గల 60లక్షల కోట్ల డాలర్ల బ్యాంకింగ్ ఆస్తులను నిర్వహించడానికి అత్యున్నత నియంత్రణా సంస్థ నేషనల్ ఫైనాన్షియల్ రెగ్యులేటరీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.

చైనా-అమెరికా సంబంధాలు మరింతగా దిగజారుతుండడంపైఈ పత్రికా సమావేశంలో కిన్ గాంగ్ సవివరంగా మాట్లాడారు. తైవాన్‌పై చైనా రెడ్‌లైన్‌ను మరోసారి గుర్తు చేశారు. శాంతియుత పునరేకీకరణను అనుసరించడానికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నామని చెప్పారు. దాదాపు రెండు గంటల పాటు ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడారు. అయతే భారత్‌తో సంబంధాలపై కిన్ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. బైడెన్ ప్రభుత్వం అనుసరిస్తున్న చైనా విధానంపై ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. చైనాతో పోటీ పడడం కాదని, చైనాను అన్ని రంగాల్లో అణగదొక్కాలన్నదే వారి లక్ష్యమని విమర్శించారు. తైవాన్ విషయంలో ఆసియా, ఉక్రెయిన్ తరహా సంక్షోభాన్ని చూడరాదని ఆయన వ్యాఖ్యానించారు. ఒకపక్క చైనా సార్వభౌమాధి కారాన్ని, ప్రాదేశిక సమగ్రతను కించపరుస్తూ, మరోపక్క ఉక్రెయిన్ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత గురించి అమెరికా ఎలా మాట్లాడుతుందని ఆయన ప్రశ్నించారు. దీనిపై ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్క జాతీయుడికి వుందన్నారు.

ఆధునీకరణ అంటే పాశ్చాత్యీకరణ కాదు

ఆధునీకరణ అంటే పాశ్చాత్యీకరణ అనే భ్రమను తొలగిస్తామని చెప్పారు. ఈనాడు మానవ వికాస రంగం ఎదుర్కొంటున్న అనేక సవాళ్ళకు చైనా అనుసరించే ఆధునీకరణ విధానం అనేక పరిష్కారాలను చూపుతుందని చెప్పారు. 140కోట్ల మంది జనాభా కలిగిన దేశం ఆధునీకరణ సాధించడమంటే మానవ చరిత్రలోనే అదొక అద్భుతమైన కసరత్తు అని వ్యాఖ్యానించారు. చైనా విదేశాంగ విధానం, విదేశీ సంబంధాల గురించి ఆయన సవివరంగా మాట్లాడారు. చైనా ఆధునీకరణలో ఐదు అంశాలు వుంటాయని,అవి స్వేచ్ఛ, ప్రజలకు ప్రాధాన్యతనివ్వడం, శాంతియుత అభివృద్ధి, పారదర్శకత, అందరినీ కలుపుకుని పోవడం, సమైక్యతతో కష్టించి పనిచేయడమని చెప్పారు.

వలస కార్మికులను కలుసుకున్న స్టాలిన్

చెన్నై : తమిళనాడులోని తిరునెల్వేలి జిల్లాలో వలస కార్మికులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ మంగళవారం కలుసుకున్నారు. కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పని పరిస్థితులు గురించి ఆరా తీశారు. 'మిమ్మల్ని రక్షించడానికే మేం ఇక్కడ ఉన్నాం. మీరు భయపడాల్సిన అవసరం లేదు' అని కార్మికులకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. తమిళనాడులో వలసకార్మికులపై దాడులు జరుగుతున్నాయని ఇటీవల బిజెపి విష ప్రచారం చేస్తున్న నేపథ్యంలో జిల్లాలోని కావల్కినరు వద్ద సర్జికల్ గ్లవ్స్ తయారీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులతో స్టాలిన్ సంభాషించారు. కూలీలకు ఆహారం, వసతి, పని పరిస్థితులు, పని గంటలు, యాజమాన్యాం కల్పిస్తున్న ఇతర సౌకర్యాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. తాము సురక్షితంగా ఉన్నామని కార్మికులు తెలిపారు. ఈ పరిశ్రమలో దాదాపు 450 మంది కార్మికులు పనిచేస్తున్నారని, వీరిలో సుమారు 200 మంది బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ నుంచి వలస కార్మికులని యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. వీరిలో అనేక మంది కార్మికులు కుటుంబాలతో సహా కొన్ని ఏళ్ల నుంచి పనిచేస్తున్నారని చెప్పింది. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ కార్మికులను భయాందోళనలను గురి చేయడానికి కొంత మంది ఉద్దేశ్యపూర్వకంగానే ఇలాంటి పుకార్లను వ్యాప్తి చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి పుకార్లు బిజెపికి వ్యతిరేకంగా ఉన్న కూటమిలో చీలకలు సృష్టించలేవని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట మంత్రులు కె. నెహ్రూ, కె. రామచంద్రన్; టి.తుంగరాజ్, కలెక్టర్ పిఎస్ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

మహిళా దినోత్సవ వేళ, మహిళా వ్యవస్థాపకుల స్ఫూర్తికి వందనం చేస్తున్న ఫ్లిప్‌కార్ట్, షాప్సీ

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశంలో దేశీయంగా అభివృద్ధి చెందిన మార్కెట్ ప్రాంగణం, ఫ్లిప్‌కార్ట్, డిజిటల్ పర్యావరణ వ్యవస్థలో చేరుతున్న మహిళా వ్యాపారవేత్తలకు పునాదిగా నిలిచింది. మహిళల నేతృత్వంలోని ఎస్ఎంఈలు నూతన శిఖరాలను పలు స్ఫూర్తిదాయక ఆవిష్కరణలు, పరిశ్రమలో మొట్టమొదటిసారి అనతగ్గ విధానాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా చేరుకునేందుకు ఫ్లిప్‌కార్ట్ మరియు షాప్సీలు సహాయపడుతున్నాయి. 2021లో ప్రారంభించిన షాప్సీ, ప్రాంతీయ మహిళా విక్రేతలు జాతీయ స్థాయిలో కొనుగోలుదారులను దేశవ్యాప్తంగా టియర్2 ఆ పైన ప్రాంతాలను చేరుకునేందుకు సహాయపడుతుంది. తమ అత్యుత్తమ శ్రేణి సాంకేతికతలు, విస్తృత శ్రేణి సరఫరా చైన్, విస్తృతశ్రేణి వినియోగదారులు, డొమైన్ నైపుణ్యంపై ఆధారపడి, ఫ్లిప్‌కార్ట్ ఇప్పుడు దేశవ్యాప్తంగా మహిళా వ్యవస్థాపకులు విజయవంతమయ్యేందుకు, విస్తరించేందుకు, తమ వ్యాపారంలో శ్రేష్టతను సాధించడానికి తోడ్పడుతుంది. సమ్మిళితను ప్రోత్సహించాలనే తమ నిరంతర ప్రయాణాలలో భాగంగా, ఫ్లిప్‌కార్ట్ మరియు షాప్సీలు మహిళా వ్యవస్థాపకులు ప్రొఫెషనల్‌గా విజయం సాధించడంతో పాటుగా ఆర్థిక స్వేచ్ఛను సైతం సాధించేందుకు సహాయపడుతున్నాయి. మహిళల నేతృత్వంలోని వ్యాపారాల వృద్ధి దిశగా ఈ ప్లాట్‌ఫామ్స్ యొక్క ప్రయత్నాల కారణంగా వారు కార్యకలాపాలు నిర్వహిస్తోన్న పలు ప్రాంతాలలో వేలాది జీవనోపాధి అవకాశాలను సైతం సృష్టించడం వీలయింది. ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థలతో అర్థవంతమైన బంధంతో, ఫ్లిప్‌కార్ట్ ఇప్పుడు భారత్‌లోని మారుమూల ప్రాంతాల్లోని వ్యాపారవేత్తలకు సైతం డిజిటల్ సామర్ధ్యాలను సైతం అందించి ఎంఎస్ఎంఈ పర్యావరణ వ్యవస్థను షాప్సీ ద్వారా బలోపేతం చేస్తోంది.

అమెరికా, దక్షిణ కొరియాలపై చర్యకు సిద్ధం

ఉత్తర కొరియా నేత కిమ్ సోదరి హెచ్చరిక

సియోల్ : అమెరికా, దక్షిణ కొరియాలపై శీఘ్రగతిన చర్య తీసుకోవడానికి తమ దేశం సిద్ధంగా వుందని ఉత్తరకొరియా నేత కిమ్ జోంగ్ ఉన్ సోదరి హెచ్చరించారు. తమ బలాన్ని ప్రదర్శిస్తూ అణు సామర్థ్యం కలిగిన బి-52 బాంబర్‌ని అమెరికా ప్రదర్శించిన మరుసటి రోజే ఈ హెచ్చరిక వెలువడింది. ఇటీవలి మాసాల్లో అమెరికా, దక్షిణ కొరియాల మధ్య వరుసగా జరుగుతున్న విన్యాసాల్లో భాగంగా కొరియాద్వీపకల్పంపై సోమవారం బి-52 బాంబర్లు చక్కర్లు కొట్టాయి. ఈ నెలాఖరులో ఈ రెండు దేశాల మిలటరీలు కూడా అతిపెద్ద విన్యాసాలను పునరుద్ధరించడానికి సమాయత్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కిమ్ సోదరి హెచ్చరిక వెలువడింది. అయితే అమెరికా, దక్షిణకొరియాలపై ఎలాంటి చర్య తీసుకుంటారనేది ఆమె వెల్లడించలేదు. కానీ అమెరికా మిలటరీ డ్రిల్స్‌కు ప్రతిస్పందనగా ఉత్తర కొరియా తరచుగా క్షిపణి పరీక్షలను నిర్వహిస్తూనే వుంది. ఒకవేళ ఉత్తర కొరియాపై దాడి జరిగితే ఇది రిహార్సల్స్ అని భావిస్తోంది. "అమెరికా, దక్షిణ కొరియా సైన్యాలు అవిశ్రాంతంగా చేస్తున్న విన్యాసాలను మేం గమనిస్తూనే వున్నాం. ఏ సమయంలోనైనా వాటిపై శీఘ్రగతిన చర్యలు తీసుకోవడానికి కూడా సిద్ధంగానే వున్నాం" అని ఆమె స్పష్టం చేశారు.

ఇస్రో ఆపరేషన్ సక్సెస్..

మేఘ-ట్రోపికస్-1 ఉపగ్రహం కూల్చివేత..



నెల్లూరు: భారత గగనతల చరిత్రలో ఉత్కంఠ దృశ్యం ఆవిష్కృత మైంది. ఇస్రో ఆపరేషన్ సక్సెస్ అయింది. ఓ ఉపగ్రహాన్ని భారత్ పూర్తి నియంత్రిత విధానంలో సేఫ్ గా మహా సముద్రంపై కూల్చి వేసింది. మేఘ-ట్రోపికస్-1(ఎంటీఐ) ఉపగ్రహాన్ని పసిఫిక్ మహా సముద్రంపై విజయవంతంగా కూల్చివేసినట్టు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మంగళవారం రాత్రి ప్రకటించింది. ఈ ఉపగ్రహం భూ వాతా వరణంలోకి తిరిగి ప్రవేశించిందని.. ఆ తర్వాత పసిఫిక్ మహా సముద్రంలో విచ్ఛిన్నమవుతుందని ఓ ప్రకటనలో తెలిపింది. ఈ ప్రయోగాన్ని విజయం తం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలను అభినందిస్తూ నెటిజన్లు సామాజిక మాధ్యమా ల్లో పోస్టులు పెడుతున్నారు.చైనా ఉపగ్రహాలు తరచూ కక్ష్య నుంచి అదుపుతప్పి భూవాతవరణంలోకి దూసుకొచ్చిన శకలాలు ప్రపంచ దేశాలను వణికించిన ఘటనలు మనకు తెలిసిందే. దీంతో అప్రమత్తమైన భారత్ కాలం చెల్లిన ఉపగ్రహాలను నియంత్రిత విధానంలో కూల్చి వేయడంపై కసరత్తు చేసి విజయం సాధించింది. వాస్తవానికి అంతరిక్షంలోనే ఇలాంటి ఉపగ్రహాలను పేల్చే సత్తా భారత్‌కు ఉన్నప్పటికీ.. అలా చేస్తే వీటి శకలాలు భవిష్యత్తులో సమస్యాత్మకంగా మారే ప్రమాదం ఉన్నందున నియంత్రిత విధానంలో వాటిని నిర్వీర్యం చేయడంపై కసరత్తు చేసింది. ఇందుకు గాను తక్కువ భూకక్ష్యలో పరిభ్రమించే 'మేఘ-ట్రోపికస్-1(ఎంటీఐ) ఉపగ్రహాన్ని ఎంచుకున్న ఇస్రో.. ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. మేఘ-ట్రోపికస్-1ను 2011 అక్టోబర్ 12న ఫ్రాన్స్ స్పేస్ ఏజెన్సీ సీఎన్ఈసీతో కలిసి సంయుక్తంగా ప్రయోగించింది. ఉష్ణమండల వాతా వరణ, పర్యావరణంపై అధ్యయనానికి దీన్ని ఉపయోగించాయి. వాస్తవానికి మూడేళ్ళ మాత్రమే ఈ ఉపగ్రహం పనిచేస్తుందని తొలుత అంచనా వేశారు. కానీ, ఇది 2021 వరకు నిరంతరాయంగా సేవలు అందించింది.

బీజేపీ భ్రమలు తొలగుతాయి: రాహుల్ గాంధీ



లండన్: శాశ్వతంగా అధికారం లో ఉంటామనే భ్రమలో బీజేపీ ఉందని, అయితే అలా జరగదని కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. భారత్‌లో ప్రజాస్వా మ్యానికి జరిగిన నష్టాన్ని చక్కదిద్ద టానికి ప్రతిపక్షాలు కలిసికట్టుగా ఉన్నాయని రాహుల్ చెప్పారు. ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ లండన్‌లోని చతం హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిం చారు. 'బీజేపీ పదేండ్లు అధికారంలో ఉండక ముందు మేం పదేండ్లు అధికారంలో ఉన్నాం. అయితే తాము దేశంలో అధికారంలోకి వచ్చామని, ఇక శాశ్వతంగా అధికారంలో ఉంటామని బీజేపీ భ్రమ పడుతుంది. కానీ అలా జరగదు' అని రాహుల్ చెప్పారు. భారత్‌లో ప్రజాస్వామ్యం కుప్పకూలితే అది ప్రపంచంలో ప్రజాస్వామ్య వ్యవస్థకే పెద్ద ముప్పుగా వర్ణించారు. కాబట్టి భారత్‌లో ప్రజాస్వామ్యాన్ని రక్షించడం అందరి బాధ్యతగా తెలిపారు.

అంబేద్కర్ విగ్రహం, అమర జ్యోతి, సచివాలయంపై కవితలకు ఆహ్వానం

- తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మెన్ జూలూరు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అద్భుత చారిత్రక కట్టడాలుగా ఆవిష్కరింపబడనున్న అంబేద్కర్ విగ్రహం, అమర జ్యోతి, సచివాలయం నిర్మాణాలపై కవితలను ఆహ్వానిస్తున్నామని తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మెన్ జూలూరు గౌరీ శంకర్ తెలిపారు. మూడు అంశాలపైనా విడివిడిగా కవితలను పంపాలని సూచించారు. మంగళవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశా రు. చారిత్రక కట్టడాల వైభవాన్ని అక్షరాల్లో ప్రపంచానికి దాటి చెప్పడానికి సృజన కారులంతా కలాలు కదిలించాలని పిలుపునిచ్చారు. అద్భుత కట్టడాల నిర్మాణాలు చూసినప్పుడు ఒళ్ళు పులకరించడం, భావావేశం తన్నుకు రావడం ఖాయమని పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహం, రాష్ట్ర సచివాలయం, అమర జ్యోతిపై కవులు, విద్యార్థులు, భావుకత ఉన్న రచయితలు 25 లైన్లకు మించ కుండా కవితలు రాసి పంపాలని కోరారు. సంగ్రహించిన కవితలతో సంకల నం తేవాలని సాహిత్య అకాడమి సంకల్పించిందని తెలిపారు. మార్చి 31లో గా రాసిన కవితలను tsakademi. 2017@ gmail. comకుగానీ ,9440233261 నెంబర్‌కు వాట్సాప్ ద్వారాగానీ పంపాలని సూచించారు.

కేసీఆర్ రాజీనామా చేయాలి : బండి

బర్త్ సర్టిఫికెట్ల జారీ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ సీఎం కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నిబంధనలకు విరుద్ధంగా, ఆధారాల్లేకుండా 27వేల బర్త్ సర్టిఫికెట్లు, 4వేల డెత్ సర్టిఫికెట్లు జారీ చేయడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. దొంగ బర్త్ సర్టిఫికెట్లతో పాస్‌పోర్టులు పొంది పాతబస్తీలో ఉగ్రవాదులు పాగా వేస్తున్నారని ఆరోపించారు. దేశంలో ఎక్కడ అల్లర్లు జరిగినా మూలాలు హైదరాబాద్‌లోనే బయటపడుతున్నాయని పేర్కొన్నారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే బర్త్ సర్టిఫికెట్ల జారీపై సీబీఐ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. పాతబస్తీలో జారీ చేసిన బర్త్, డెత్ సర్టిఫికెట్లతో పాటు రేషన్, ఓటర్ కార్డులపైనా సమగ్ర దర్యాప్తు చేయించాలని కోరారు. తూతూ మంత్రంగా విచారణ జరిపి కిందిస్థాయి ఉద్యోగులను సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీతో ఒప్పో ఇండియా పరస్పర ఒప్పందం

నవతెలంగాణ-హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్లో డీప్ టెక్ స్టార్టప్లకు మద్దతుగా ప్రముఖ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఒప్పో ఇండియా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఎకోసిస్టమ్ వృద్ధిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర నోడల్ ఏజెన్సీగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ (ఏపీఐఎస్) తో ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడి, వాణిజ్యం, సమాచార సాంకేతికత, చేనేత, టెక్స్టైల్స్ శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ సమక్షంలో ఒప్పో ఇండియా భారత ఆర్ అండ్ డి అధిపతి, ఉపాధ్యక్షుడు తస్లీమ్ ఆరిఫ్, ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనిల్ కుమార్ టెంటు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈసందర్భంగా తస్లీమ్ ఆరిఫ్ మాట్లాడుతూ..... డీప్ టెక్ స్టార్టప్లకు మార్గదర్శకత్వం వహించేందుకు, దేశంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీతో కలిసి పనిచేయడం తమకు చాలా ఆనందంగా ఉందన్నారు. మానవజాతి కోసం సాంకేతికత, ప్రపంచం పట్ల కరుణ, ఒప్పో సాంకేతికత ద్వారా ప్రపంచాన్ని మార్చగల డిజైన్, కల్పన, అర్థవంతమైన పరిష్కారాలను ప్రోత్సహించడాన్ని విశ్వసిస్తుందన్నారు. ఎంటర్ ప్రెన్యూర్‌షిప్, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థల వృద్ధిపై దృష్టి సారించడం ద్వారా ఆవిష్కరణ సంస్కృతిని పెంపొందించేందుకు ఒప్పో, ఏపీఐఎస్ ఉమ్మడి డీఎన్ఏను పంచుకుంటాయన్నారు.

ప్యూర్ ఇవి ఎకోడ్రిఫ్ట్ డెలివరీలు ప్రారంభం

హైదరాబాద్ : ప్యూర్ ఇవి ఆవిష్కరించిన చౌక విద్యుత్ మోటర్‌సైకిల్ ఎకోడ్రిఫ్ట్ డెలివరీలను ప్రారంభించినట్లు ప్రకటించింది. తొలి విడత డెలివరీ లను హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని తమ డీలర్‌షిప్ ఔట్‌లెట్ల వద్ద అందజేస్తున్నట్లు తెలిపింది. దేశ వ్యాప్తంగా ఉగాది, గుడిపడ్వా రోజు మార్చి 22 నుంచి డెలివరీలను ప్రారంభించనున్నామని పేర్కొంది. ఈ బైకు ప్రారంభ ధరను రూ.99,000గా నిర్ణయించింది. గరిష్ట వేగం గంటకు 75 కిలో మీటర్లతో ప్రయాణిస్తే మూడు డ్రైవింగ్ మోడ్స్‌లో 130 కిలోమీటర్లు ప్రయా ణించడానికి ఈ వాహనం మద్దతు చేస్తుందని తెలిపింది. దేశంలో తమకు ప్రస్తుతం 130కి పైగా ఎక్స్‌క్లూజివ్ అవుట్‌లెట్లు ఉన్నాయని.. 2023 ముగిం పు నాటికి 300 నగరాలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది.

టిఐజిసి ప్రచారకర్తగా సూర్య కుమార్ యాదవ్



బెంగళూరు : ఫ్యాషన్ మెన్స్‌వేర్ బ్రాండ్ టిఐజిసి తన బ్రాండ్ అంబా సీడర్‌గా క్రికెటర్ సూర్య కుమార్ యాదవ్‌ను నియమించుకున్నట్లు ప్రక టించింది. సూర్య కుమార్ ప్రజాదరణ తమ పూర్తి సరికొత్త శ్రేణి క్యాజువల్ అప్పెరల్ శ్రేణికి ప్రచారం చేయను న్నారని పేర్కొంది. దేశంలో డిజిటల్ ఫస్ట్ ఫ్యాషన్ మార్కెట్‌ను చేజిక్కుంచు కునేందుకు ఇది మా తొలి అడుగు అని టిఐజిసి ఫౌండర్, సిఇఒ అనంత్ టాంటెడ్ తెలిపారు. సూర్య కుమార్‌తో బలమైన బంధం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నామన్నారు.

స్వీట్ లస్సీని ఆవిష్కరించిన సిడ్స్ ఫార్మ్

హైదరాబాద్ : తెలంగాణా కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రీమియం డి2సి డెయిరీ బ్రాండ్ సిడ్స్ ఫార్మ్ కొత్తగా తమ నూతన ఉత్పత్తి, స్వీట్ లస్సీని విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈ స్వీట్ లస్సీను 200 మిల్లీ లీటర్ల ప్యాకేజ్డ్ డిస్పోజబల్ కప్‌ల్లో అందిస్తోన్నట్లు తెలిపింది. దీని ధరను రూ.30గా నిర్ణయించినట్లు పేర్కొంది. త్వరలోనే బెంగళూరులో దీన్ని అందుబాటులోకి తేనున్నట్లు వెల్లడించింది.

త్రిపురలో జర్నలిస్టులపై బీజేపీ దాడులకు సంఘాల ఖండన

నవతెలంగాణ-హైదరాబాద్

త్రిపురలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు జర్నలిస్టులపై దాడిచేయడాన్ని ఐఎఫ్‌డబ్ల్యూజే, టీడబ్ల్యూజేఎఫ్, ఎన్ఏజే, ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టు సంఘాలు ఖండించాయి. ఎన్నికల అనంతరం అకారణంగా స్థానిక జర్నలిస్టులు, ప్రజలపై దాడిచేయడం దారుణమని వ్యాఖ్యానించాయి. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందనే అహంకారంతోనే జర్నలిస్టులపై దాడులు చేయడం అన్యాయమనీ, మూక దాడులపై విచారణ చేయాలని డిమాండ్ చేశాయి. త్రిపుర రాజధాని అగర్తలలోని శ్రీపల్లిలో ప్రముఖ జర్నలిస్ట్ సమీర్‌ధర్‌పై బీజేపీ మూక భౌతికదాడి చేసి భయపెట్టాలని చూడడటం నీతి మాలిన చర్యగా అభివర్ణించాయి. అలాగే 'ప్రాతిబడి కోలోం' అనే స్థానిక దినప త్రికలో పనిచేస్తున్న మరో జర్నలిస్టు ఇంటిపైనా దాడిచేయడం అమానుషమని విమర్శించాయి. బీజేపీ నాయకులు, కార్యకర్తలు గుండాల్లా వ్యవహరిస్తూ మూక దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈమేరకు ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పి.ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.సోమయ్య, ప్రధానకార్యదర్శి బి.బసవపున్నయ్య ఎన్ఏజే నేషనల్ సెక్రెటరీ జనరల్ ఎన్.కొండయ్య, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు మంగళవారం వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు.